


ఆంధ్రసచిత్రవార
పత్రిక
25 నయా
6-12-



సుజాత చిత్రవారి ప్రథమచిత్రంలో రాజసులోచన


సాధనా వారి
తోబుట్టువులు
డైరెక్షన్
C.V.రంగనాథ్‌దాస్ B.A.,
మ్యూజిక్.
C.మోహన్‌దాస్
ఆంధ్ర:
మహాలక్ష్మి
సీడెడ్:
వెంకటేశ్వర
నైజాం-మైసూర్.
రాజశ్రీ.
REVATHI



పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగామేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము: మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY.

తగ్గింపు ధరలకు అమ్మకం



ఆకర్షణీయమైన రంగులలో మిక్కిలి అందమైన చేనేత చీరలు. ఒక్కొక్కటి ధర రు. 7/50. 2 చీరలు రు. 14. 3 చీరలు రు. 20. పోస్టేజి, ప్యాకింగు ఉచితం.

ఉత్తమ రకం చీరలు 1కి రు. 14, 2 చీరలు రు. 25/- 3 చీరలు రు. 37/- పోస్టేజి, ప్యాకింగ్ ఉచితం.

బహుమతులు:- 2 చీరల కొనువారికి ఒక జత ఇయర్ టాప్స్. 3 చీరలు కొనువారికి ఒక బ్లౌజ్, ఒక జత ఇయర్‌టాప్స్, కొద్ది స్టాకుగలదు. మీ ఆర్డరును వెంటనే పంపండి. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి. చీరలు నచ్చని యెడల సరియైన పరిస్థితిలో తిరిగి పంపిన ఖరీదు వాపసు చేయబడును.

THE ROYAL STORES (APM6)
Post Box No. 1774. Delhi 6.

ఉత్తమశ్రేణికాఫీ విత్తనముల సేకరణ, నైపుణ్యంతో మేలువిత్తనాల మేళవింపు
ఉత్పత్తికాలంలో నిరంతరం ప్రతిఘట్టంలో జాగరూకత, పౌడరుచేయు పద్ధతిలో
శాస్త్రీయతవలన శ్రేష్ఠతలో ఆంధ్రా కాఫీది అగ్రస్థానం.



అనుదినజీవితంలో అసంఖ్యాకులకు
ఆనందప్రదాయిని
ఆంధ్రా కాఫీ
ఎల్లప్పుడు కోనండి.

G.V.RAO

ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ,
హెడ్డాఫీసు:-బ్రాడీపేట గుంటూరు.
బ్రాంచిలు:- బ్రాడీపేట, పట్నంబజారు (గుంటూరు) బాపట్ల, నర్సరావుపేట, సత్తెనపల్లి, హైదరాబాదు.



ఐటెక్స్ (కాటుక)

శాస్త్రీయంగా తయారైనది
చిన్నపిల్లలకు కూడా వాడవచ్చును.

ఐటెక్స్ బింది
అనేక రంగులలో లభించును

అరవింద్ లేబరేటరీస్
పి. బి. 1415, మద్రాసు-17.

తెలంగాణా జిల్లాలకు, హైదరాబాద్ మినహా ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు
ప్రగతి ఏజెన్సీస్,
పులిపాటివారి వీధి, విజయవాడ-1.

కథలు

శర్వాణి కలంనుండి వెలువడిన 'వంచిత' అను కథ నన్ను మిక్కిలి ఆకర్షించినది. క్షణిక సౌఖ్యాలకు అర్రులు చాచే యువతీ యువకులకు ఒక గుణపాఠం అనక తప్పదు. ఈ కథ చాలా బాగుంది. రచయిత్రి శర్వాణికి, మీకు నా అభివందనలు తెల్పుతున్నాను.

వై. రాంబాబు (గుంటూరు)

* * *

"దీపావళి" సంచికలో "చిచ్చుబుడ్డి" కథ మా కందరకూ ఆనందము కలిగించినది రంజన్ గారికి నా "కంగ్రాచ్యులేషన్స్."

వాడ్రేవు రామకృష్ణారావు (హైదరాబాద్)

* * *

'దీపావళి' పత్రిక సర్వాంగసుందరంగా వస్తే కన్నుల పండువ చేసింది. ముఖ్యంగా గంగాధర చిత్రాల పత్రికకు మణిభూషలు.

....కానీ, కథల పోటీలలో మీ నిర్ణయం చూస్తే కథంటే ఏమిటో తెలియని పసిపిల్లల నిర్ణయంగా తోచి బాధిస్తున్నదని తెలియజేయటానికి ఎంతో విచారిస్తున్నాను.

ఇకముందు రాబోయే, ప్రచురణకు స్వీకరించిన కథానికలే కొంత బాగుంటాయని ఆశిస్తున్నాను.

ధర్మప్రసాద్ బందరు)

సరాగమాల పోటీ

సరాగమాల పోటీలో 6 వ ప్రశ్నలోని సంగీత దర్శకుల పేర్లలో 'విశ్వనాథరామమూర్తి' అని ఒకే వ్యక్తి పేరుగా ప్రచురించారు. కాని, వారు విశ్వనాథన్, రామమూర్తి అనే ఇరువురు సంగీత దర్శకులని గమనించ మనవి.

అట్లూరి శరత్‌బాబు (విజయవాడ)

సమాధానం

15—11—63 పత్రికలో 'ఆనకట్ట' విషయమై వచ్చిన విమర్శకు సమాధానం :

'ఆనకట్ట' అన్న తెలుగు పదానికి మూలం 'అణై క్కట్టు' అన్న తమిళ పదం. ప్రవహించే నీటిని నిలుపడానికి నదికి అడ్డుగా కట్టే కట్టడానికి యీ మాటను ఉపయోగిస్తారు. దీనిని ఆంగ్లంలో 'డామ్' అంటారు. మెట్టూరు ఆనకట్ట, భాక్రా ఆనకట్ట అన్నవి పాఠకుడు విన లేదు కాబోలు !

డి. వి. రావు (పూనా)

అధికమాసం

15—11—63 సంచికలో తెలుగు సంవత్సరంలో (అధిక) కార్తీకం అని వేశారు, అది తప్పు. ఈ మాసం (అధిక) ఆశ్వియుజము. సంపాదకులు ఈ పొరపాటు గ్రహిస్తారని అనుకుంటాను.

ఎం. పి. హరిరావు (ఏలూరు)

ముఖచిత్రం

దీపావళినాడు పొందే ఆనందాన్ని "దీపావళి సంచిక" (ముఖచిత్రము) చూడగానే పొందగలిగాను కాని బావమరది చేస్తున్న తమాషాకి బావగారి చేతిలో "ఔటు" పేలితే వారి "దీపావళి" "దుఃఖావళి" గా పరిణమిస్తుందేమోనని నా భయం.

ఆకుల రామకృష్ణారావు (లంకలకోడేరు)

ఉత్తరాలు

ఈ వారం (22—11—63) తేదీ సంచిక ముఖచిత్రం తార వైజయంతీమాల చాల బాగున్నది. మా అభిమాన నటి చిత్రం ప్రచురించినందుకు మీకు థాంక్స్ చెప్పాల్సి ఉంది. స్వీకరించెదరా ?

పి. నారాయణ (వంగిపుళ్ళవారిపల్లె)

కీలర్ కథ

రవి అస్తమించని బ్రిటిషు సామ్రాజ్యమునే తన ప్రళయకలాపములతో కదలించివేసిన క్రిస్టిన్ కీలర్ గూర్చి ప్రచురించిన వ్యాసం నన్నెంతో ఆకర్షించినది.

గూడెపు శ్రీనివాసరావు (గుంటూరు)



మీరు ఎంతో అందంగా కన్పిస్తారు

బిన్‌టెక్స్

చేనేత చీరలలో

బిన్నీవారి సమక్షమున తయారీ మరియు అమ్మకము

బిన్‌టెక్స్ చేనేత చీరలలో ఒయ్యారంగా అధునాతనంగా ఉండండి. అవి చాలా నమ్మకమైనవి ఎందుకంటే బిన్నీవారు విశిష్టమైన నూలును ఉపయోగించి రంగు దిగకుండా మన్నేటట్లు కావలసిన కొలతలకు నేయబడేటట్టు చూస్తారు.

WE STOCK

BINNY'S FABRICS

THE BUCKINGHAM & CARNATIC Co. Ltd. MADRAS

THE BANGALORE WOOLLEN COTTON & SILK MILLS Co. Ltd. BANGALORE


BINNY & CO. (MADRAS) LTD

అనుమతిపొంది ఈ సైను బోర్డును ప్రదర్శించే బిన్నీ వ్యాపారస్తులవద్ద బిన్‌టెక్స్ చేనేతబట్టలు కొనండి.

బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్, మద్రాసు

వింతైన వార్త... సరిక్రొత్త రేడియో

నేషనల్ ఎక్కో ట్రాన్సిస్టర్!



ఇదిగో, నేషనల్-ఎక్కో వారి
టేబిల్‌మీద పెట్టుటకైన మొట్టమొదటి
పూర్తిగా ట్రాన్సిస్టర్లతో తయారైన
రేడియో! దానికి మెయిన్స్ కరెంటుమీద
పనిచేసే రేడియోయొక్క విశేష
ప్రత్యేకతలన్నీ ఉన్నాయి. దానితో
మీరు దూరపు స్టేషనులనుకూడ
ఎంతో స్పష్టముగా వినగలరు.

మీ దగ్గరలోనున్న నేషనల్-ఎక్కో
డీలరును దానిని ఉచితముగా పెట్టమని
నేడే వినండి!

మోడలు బిటి-757:

టేబిల్ మోడలు. 7 ట్రాన్సిస్టర్లు. మరియు
2 డయోడ్లు. 4 బ్యాండులు. సొగసైన
క్యాబినెట్. పియానో-కీ బ్యాండ్ సెలెక్షన్.
ప్రింటెడ్ సర్క్యూట్. 9 ఓల్టుల బ్యాటరీ.
బ్యాటరీ తక్కువ ఖర్చగును. గ్రామఫోన్
పికప్ మరియు పైనున్న ఏరియల్
పెట్టుకొనుటకు ఏర్పాటు.

రు. 415.00

ఎక్సైజ్ డ్యూటీతో సహా;
పన్నులు అదనము

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్

బొంబాయి . కలకత్తా . మద్రాసు . ఢిల్లీ . బెంగుళూరు
సికిందరాబాదు . పాట్నా

JWT-GRA-1591

నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్టమైనవి... అవి మాన్‌సూనైజ్ చేయబడినవి

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

*

శుక్రవారం : 6—12—63
శోభకృన్నామ సం॥ నిజకార్తిక మార్గశిర్ష బ॥ షష్ఠి
సంపుటము 56 సంచిక : 14

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా : రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద (Sea Mail) రు. 20.00. (విమానం ద్వార (Air Mail). బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా 135.00.)

*

విడిప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13.0.0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1



వర్ధమాన తార గిరిజ.

మనలోమాట

వారం సంచిక తయారవుతూ ఉండగానే ఘోరమయిన మరణ వార్తలు చాలా వచ్చాయి. మరణించిన వారందరూ ప్రముఖులే. ఒక్కొక్కరి మరణమూ ప్రపంచానికి తీరని లోటు.

* * *

ప్రఖ్యాత రచయిత, మేధావి ఆల్డస్ హక్స్లీ (వయస్సు 69) నవంబర్ 22 వ తేదినాడే, హాలీవుడ్‌లో మరణించారు. 'బ్రేవ్ న్యూ వర్ల్డ్' మున్నగు పుస్తకాలను రచించిన హక్స్లీ ప్రభావం భారత్ మేధావుల మీద విపరీత మనదగినంతగా వుందని చెప్పవచ్చు.

* * *

వాలెంతినా తెరిష్కోవా ప్రప్రధమ రోదసీ మహిళ. అందుచేత ఆమెని గురించిన వ్యాసం వనితాలోకం శీర్షికలో వెయ్యటం సమంజసంగా ఉందనుకుంటున్నాము. అంతరిక్ష మిథునాన్ని చూడటానికి ఎందరో పత్రికలవాళ్లు రావటంవల్ల ప్రశ్నలవర్షమే కురిసి, కావలసినన్ని ప్రశ్నలను అడిగే అవకాశం లేక పోయిందంటున్నారు శ్రీ పీరాజీ. వీలయినంత త్వరలో 'అంతరిక్షా'నికి సంబంధించిన వ్యాసం ఒకటి ప్రచురిస్తాము.

* * *

కీ. శే. జాన్ ఫిట్జ్‌జరాల్డ్ కెన్నెడీ హత్యని అబ్రహాం లింకన్ హత్యతో పోలుస్తున్నారు. హత్య వివరాలు ఇప్పటికి ఇంకా పూర్తిగా తెలియకపోయినా జాతి విచక్షణ సమస్యకీ కెన్నెడీ మృతికీ దగ్గర సంబంధం ఉందని అందరూ అనుకుంటున్నారు.

అందుచేత వచ్చేవారమే అమెరికాలో జాతి విచక్షణ గురించి ఒక వ్యాసం వెయ్యాలని నిశ్చయించాము...

* * *

పోయినవారం న్యూఢిల్లీ లేఖ మూడవ పేరాలో 'బీఫ్ ఈటర్'కి బదులు 'చీఫ్ ఈటర్' అని పడింది! ఇది కేవలం అచ్చు పొరపాటే గాని పెద్ద బీఫ్ ఈటర్‌లు చీఫ్ ఈటర్‌లు కూడా అవుతారేమో...


* * *

ఈవారం పెద్ద కథ ఒకటి పడింది. 'సిరజ పెళ్లి'. అది కాక మరణవార్తలు; విశేషాలు చాలా వేశాము. అందు మూలంగా ఉమెన్ కార్టూన్, వనితా వాణి వదిలివెయ్యవలసి వచ్చింది.

* * *

ఇక క్రిస్టిన్ కీలర్ విషయం: పాఠకులు చూపిన ఆసక్తిని బట్టి మరొక క్రిస్టిన్ కీలర్ శీర్షిక ప్రచురణ హక్కులు సంపాదించాము. (ఇంతకు ముందు వేసినవి కూడా కాపీరైట్ వ్యాసాలు.) ఈ కొత్త శీర్షిక వీలయినంత త్వరలో ప్రారంభిస్తాము ★

విషయానుక్రమణిక



నవంబర్ 22 వ తేదీ రాత్రి 12-30 గంటలకి, తెల్లవారితే శనివారం అనగా (భారత కాలమానం ప్రకారం), అమెరికా అధ్యక్షుండు జాన్ ఎఫ్. కెన్నెడీ హంతకుని తుపాకీ దెబ్బకి గురి అయి మరణించారు.

శ్రద్ధాంజలి

అయ్యయ్యో ఆదర్శాన్ని అజ్ఞానం హత్య కావించిందా?
వివేకాన్ని విద్రోహం వీథిలో చంపిందా ?
తూర్పు పడమర్లను ఓర్పుతో కలిపే హృదయాన్ని
తుపాకీ గుళ్ళు తుత్తునియలు చేశాయా?
తెలుపు నలుపుల విభేదాలను తుడిచే హస్తాన్ని
తెలివితక్కువ పందలు తెంచివేశారా
పావురాన్ని డేగ భక్షించిందా
పతాకాన్ని పిడుగు పడగొట్టిందా
ఎంత సంతాపకరమైన దీ రోజు
ఎంత చీకట్లుమయమైన దీ రోజు
ఇక్కడ అయిదుగురు భారత పుత్రుల దుర్మరణం
అక్కడ అనుపమాన భారత మిత్రుడి దుర్వ్యానం
సమరంలో అచంచల ధీరుడు
సహనంలో అత్యుత్తమ వీరుడు
ఆగమించే శాంతి కావ్యానికి మున్నుడి
అమెరికా అధ్యక్షుడు జాన్ కెనెడి
అతణ్ణి చంపిన దురహంకారం పారిపోయే తోకచుక్క
అతని సదాశయం దిన దినం వెలిగే వేగుచుక్క

—ఆరుద్ర.

శ్రీ కృష్ణ

ఢిల్లీ వ్యవహారాల దురవస్థ!

ఢిల్లీ రాష్ట్రం 'పికెట్‌బాగ్' స్థాపించా లనే ఉద్యమాన్ని కదిపారు లాలా గుల్జారిలాల్ నందా కావాలనో, లేకనో ఢిల్లీ స్థిరంగా ఉండ టానికి మన కాంగ్రెస్ అధిపతులు ఇష్టపడ టంలేదు ఢిల్లీకి 'శాసనసభా ప్రభుత్వం' అనవసరం అని సర్దార్ పటేల్ స్పష్టంగా చెప్పేశారు ఆయన చనిపోయిన తర్వాత 'పార్ట్‌సి, గవర్న మెంట్ బిల్' అమలులోకి వచ్చింది ఇద్దరు మగవారు, ఒక స్త్రీ ఉన్న మంత్రివర్గం సృష్టిం చారు పదవీ స్వీకారం ఒక 'షామియానా' కింద జరిగింది అప్పటి దేశీయాంగ మంత్రి డా. కైలాస్‌నాథ్ కట్జూ ఎ. బి. సి తరగతి రాష్ట్రాల మధ్య తారతమ్యం ఉండదని చెప్పారు. ఈ ఉపన్యాసం చరిత్ర సృష్టించిందేమో కాని భారత శాసన సభలనబడేవి నిర్మించిన చట్టాలని రద్దు చెయ్య లేదు

ఇదంతా అయిన త్వరలోనే మంత్రి వర్గం సరిగ్గా నడవలేదు ఈ మంత్రి వర్గాన్ని సరిపెట్ట టానికని ప్రధాన మంత్రి రోజుకి గంటసేపు వ్యవ హారాలని పరిశీలించవలసి వచ్చింది అయినా సమస్య పరిష్కారం కాలేదు దీని పరిణామం అతి విచిత్ర మైనది ఆరోగ్యశాఖ మంత్రి డా సుశీలానయ్యర్ స్పీకర్ అయ్యారు, స్పీకర్‌గా ఉన్న గురుముఖ్ నిహాల్‌సింగ్ ముఖ్య మంత్రి అయ్యారు, అంత దాకా ముఖ్య మంత్రిగా ఉన్న. బ్రహ్మప్రకాష్‌కి మంత్రి వర్గంలో ద్వితీయ స్థానం లభించింది. అంటే ముఖ్య మంత్రి మీద ఆయన సహచరులు తిరగబడ్డారన్నమాట ఆయన మాత్రం బాధ పడకుండా ప్రథమ స్థానం నుంచి ద్వితీయ స్థానా నికి దిగారు ఢిల్లీలో శాసన సభల ప్రజా స్వామ్యా నికి పట్టిన గతి ఇది

రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం సి— తరగతి రాష్ట్రాలని రద్దు చెయ్యాలని సూచించింది ఇవి కాస్తా కేంద్ర పరిపాలన కింద వచ్చే ప్రాంతా లయ్యాయి ఈ బిల్లు అమలులోకి వచ్చినప్పుడు — రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం సిఫారసు మీద ఏర్పరచిన బిల్లు— ఢిల్లీలో శాసన సభ పద్ధతి మీద నడిచే ప్రభుత్వం రద్దు అయింది. డా. పర్మార్ హిమాచల ప్రదేశ్ పంజాబ్‌లో లీనం

భారత దేశానికి తీరని నష్టం



ఎయిర్ వైస్ మార్షల్ పింటో

నవంబర్ 22వ తేదీన, మధ్యాహ్నం 12గంటలకు, కాశ్మీర్ ప్రాంతంలోని పూంచ్‌లో గుల్‌పూర్ వద్ద అయిదుగురు భారత సైనిక, వైమానిక, బలాల అధిపతులు విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పో యారు. వీరు ప్రయాణం చేస్తున్న హెలికాప్టర్ విమానం పైలట్ సోంధీ కూడా చనిపోయారు. ఈ అత్యవసర పరిస్థితిలో ఈఘోర ప్రమాదం మనకి పెద్ద నష్టం. మరణించినవారి కుటుం బాలకు మా సానుభూతి.



లె. జనరల్ దవులత్ సింగ్



లె. జనరల్ విక్రం సింగ్



మే. జనరల్ నానావతి



బ్రిగేడియర్ ఓబెరాయ్.

కాకుండా ఎలా కాపాడుకున్నారో అనేది వేరే కథ. ప్రభుత్వం నిర్ణయం మీద ఒక కొత్త రకమయిన పురపాలక సంఘం నిర్మించారు, ఇందులో రెండు రకాల ప్రాంతాలు — నగరం వంటివి, గ్రామం వంటివి— ఉన్నాయన్నారు. ప్రాంతీయ స్వపరిపాలన పద్ధతుల వల్లనే ప్రజాస్వామ్య సిద్ధాంతాలు బలపడతాయన్నారు. ఈ మునిసిపల్ కార్పొరేషన్ (పు. సం.) ఎలా పనిచేస్తుందో చూడటం అవసరం.

తక్కిన రాష్ట్రాలలో లాగ కాక ఢిల్లీ తరఫున ఎనిమిది సభ్యులు కేంద్ర శాసన సభలో సభ్యులు— లోకసభలో అయిదుగురు, రాజ్య సభలో ముగ్గురు. ప్రస్తుతం పార్లమెంటులో ఇద్దరు ప్రతినిధులూ ఢిల్లీ మంత్రులే. ఒక ప్రాంతీయ వార్తా పత్రికలో ఢిల్లీ ప్రజల ఆశయాలను గురించి వ్రాస్తున్నారు. ఈ ప్రజ లెవరో ఎవరికీ తెలీదుకాని వారి తరఫున మాట్లాడుతున్నామనే వారిలో శ్రీమతి రాజన్ నెహ్రూ (ఒక అధికారి భార్య), చవ్‌దరీ బ్రహ్మప్రకాష్ ఉన్నారు. వారి ఆశయాలేమిటో తెలుస్తూనే ఉన్నాయి. మంత్రివర్గంలో ఎనిమిది సీట్లు ఉన్నాయంటే అంటి ఆశయాల కయినా మంచిదే.

అయితే, ఈ ఎనిమిది మందీ ఢిల్లీ తరఫున చేసే సేవ ఏమిటి? శ్రీ నవల్ప్రభాకర్ మాత్రం అప్పుడప్పుడు మేలుకుని ఒకటి రెండు ప్రశ్నలు వేస్తూ ఉంటారు. మిగిలిన వారందరూ ఏదో ఒక పర్యటన ఏర్పాటు చేసుకోనటంలో మునిగి ఉంటారు. ఈ కింది మూడు విషయాలని పరిశీలిస్తే ఢిల్లీకి శాసన సభ అనవసరం అని తెలుస్తుంది:

1. పురపాలక సంఘాలు సరిగ్గా పని చెయ్యటంలేదు

2 ఢిల్లీ ప్రతినిధులు తమ కర్తవ్యాన్ని— అంటే ఢిల్లీ పట్ల— నెరవేర్చటమే లేదు.

3. ఢిల్లీలో శాసన సభ పద్ధతి మీద నడిచే ప్రభుత్వం వెగ్గుకు రాలేదు.

ఈ సందర్భంలో ఒక అతి ముఖ్య మయిన సంగతి గమనించాలి. 25—8—1911 నాడు

న్యూఢిల్లీ లేఖ

భారత ప్రభుత్వం అప్పటి సెక్రటెరీ ఆఫ్ స్టేట్‌కి వ్రాసిన ఉత్తరంలో "ఒక రాష్ట్ర ప్రభుత్వం ఉన్న ఊరిలోనే కేంద్ర ప్రభుత్వం కూడా ఉండటం న్యాయ విరుద్ధంగా ఉంది' అని వ్రాసింది. అంతకి ముందే ఏర్పడిన పరిణామాల వల్ల (రాజకీయ, రాజ్యాంగ పరిమాణాలు రెండూ) మార్పు అవసరం., అంది ప్రభుత్వం.

1911లో లార్డ్ హార్డింజ్ ప్రభుత్వం ఇలా అంది : భారతదేశంలో అత్యవసర సందర్భాలలోతప్ప పూర్తి స్వతంత్రం కల పరిపాలకులు ఉండటం అవసరం. కలకత్తా నుంచి రాజధానిని మార్చాలి. ప్రాంతీయ స్వపరిపాలనకి ఇది నాంది. ఒక పెద్ద దేశపు కేంద్ర ప్రభుత్వం వేరుగా ఉండాలి. ఈ సిద్ధాంతం అవలంభించిన దేశాలు అమెరికా, కెనెడా, ఆస్ట్రేలియాలు.

రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం కూడా మాట చెప్పింది.

అమెరికా ఉదాహరణ బాగానే ఉండింది కాని అప్పటి బ్రిటీషు ప్రభుత్వం ఒక పొరపాటు చేసింది. నగరం చుట్టూ కొన్ని గ్రామాలని కూడా కలిపింది. అమెరికా రాజధాని వాషింగ్టన్ వంటి రాజధాని సృష్టించనేలేదు.

అయినప్పటికీ కొత్త ఢిల్లీ అనే ఊరు పుట్టింది. ఇదే భారతదేశానికి నిజయమయిన రాజధాని. కొత్తఢిల్లీ వ్యవహారాలు చెడిపోకుండా రక్షించడమే మన కర్తవ్యం.

ఈ కర్తవ్యం నెరవేర్చి, శ్రీమతి రాజన్ నెహ్రూ వగైరాలతో ఢిల్లీ రాష్ట్రం రద్దు చేసి కొత్త ఢిల్లీ తప్ప తక్కినవన్నీ పంజాబ్, ఉత్తరప్రదేశ్ మొదలయిన రాష్ట్రాలలో కలిపి వేస్తున్నామని చెప్పాలి భారత కేంద్ర ప్రభుత్వం. ఆ తర్వాత మేడం రాజన్ నెహ్రూ, మేడం కృపలానీ, సర్దార్ కైరాన్, చవ్‌దరీ బ్రహ్మప్రకాష్‌లతో మంతనాలు జరుపుకోవచ్చు. అప్పుడు శాసనసభ పద్ధతి ప్రభుత్వాలు సృష్టి పొందటానికి [illegible] అవకాశం ఉంటుంది.

మరొకమాట : పన్నులు కట్టే భారత పౌరుల డబ్బుతో భారత రాజధాని పెరిగి పోతోంది. వీరి ధనం వెచ్చించి ఢిల్లీలో జీవన సదుపాయాలు పెంపొందిస్తున్నారు. రాజధానికి వలస వెళ్ళిన, అక్కడ ఉన్న ధనవంతులు మరింత ధనవంతులయ్యారు. పేదలు తమ ఐశ్వర్యాన్ని అధికం చేసుకున్నారు. ఈ రాష్ట్ర సమృద్ధి కోసం చెల్లించుకునే ముడుపు ఇటువంటిది.

* * *

21—11—1962 నాడు అప్పటి దేశీయాంగ మంత్రి అన్నారు : పెద్ద విందులు, పార్టీలు, పర్వత ప్రదేశాలలో వేసవి సమావేశాలు మానుకోనటమేకాక రవాణా సౌకర్యాల వాడుక, స్టేషనరీ వాడుకలు కూడా తగ్గించుకోనాలి, అని. నిగ్రహం అన్నిటిలోనూ అవసరం అన్నారు.



మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నమ్‌వార్ నవంబర్ 24 నాడు మృతి చెందారు. వారి వయస్సు 63.

ఇక ఫిబ్రవరిలో అప్పటి ఆర్థిక మంత్రి పన్నులు వేసి దేశాన్ని పిప్పిచేశారు. టిబెట్‌లో పరిస్థితిని బట్టి ఇది అవసరం అన్నారు ప్రధాన మంత్రి.

ఇప్పుడు న్యూఢిల్లీలో ఒక 'యూత్ ఫెస్టివల్', సంగీతోత్సవాలు జరుపుతున్నారు ఉక్కుశాఖ మంత్రిగారు అసలు వూళ్ళోనే ఉండరు, ఎప్పుడు చూసినా టూర్‌మీదే ఉంటారు, సమావేశాలకని వెడతారు లేదా వాటిని ప్రారంభిస్తారు. ప్రధానమంత్రి పంజాబ్‌లో ఒక 'మెషిన్ టూల్ ఫాక్టరీ' ఆవిష్కరించారు, రాంచీలో 'హెవీ మెషిన్ మేకింగ్ ఫాక్టరీ' ప్రారంభోత్సవం చేశారు, దుర్గాపూర్‌లో 'కోల్‌మైనింగ్ మెషినరీ ఫాక్టరీ' తెరిపించారు దేశానికి విదేశ ప్రభృతు లెందరో రానున్నారు.

మామూలు ప్రజలకి మాత్రం దీపావళికి కావల్సిన బెల్లం కూడా దొరకలేదు శ్రీ నందా సయితం ధరలని అదుపు పెట్టాలనటంలేదు

ఇదీ నిగ్రహం. మామూలు ప్రజల డబ్బు ఇలా కర్చవుతోంది. ★

త్వరలో ప్రారంభం!

మరొక

క్రిస్టిన్ కీలర్

శీర్షిక!

ఎదురు చూడండి!

మనమూ - మన దేహస్థితి

జీర్ణకోశంపై స్వచ్ఛందనరాశయ ప్రభావము

డా॥ గాలి బాలసుందరరావు

(గత సంచిక తరువాయి)

ఉద్రేకములు : శరీరాంగముల మీద వాటి ప్రభావము.

ఉద్రేకములు, నెత్తురుపోటును అధికం చేస్తవి. అవి జాగరూకతను కూడా అధికం చేస్తవి. ఈ రెండు కార్యములు సింపథెటిక్ నరాగ్రముల ద్వారానే జరుగుతవి. సింపతిన్ తరంగ చలనమును తగ్గిస్తుంది. స్ఫింక్టర్లను సంకోచింప జేస్తుంది. జీర్ణకోశంలో జరిగే తరంగ చలనము తగ్గి, అక్కడ ఉండే స్ఫింక్టర్లు బిగుసుకుపోయినప్పుడు ప్రేగులు ఉబ్బిపోతవి. అప్పుడు ఆంత్ర నరజాలానికి వత్తిడి తగిలి బాధ ఏర్పడుతుంది. ఇందువల్ల మల విసర్జన ఆగిపోతుంది. చర్మంలో రక్తనాళములు సంకోచించి వేడిరక్తం పోక ఒళ్ళు చల్లబడుతుంది.

సాధారణంగా పేరా సింపతెటిక్ నరములు సింపతెటిక్ నరములు ప్రభావాన్ని తగ్గిస్తవి. పేరా సింపతెటిక్ నరములు ఉద్రిక్తములైనప్పుడు జీర్ణకోశంలో చాలా మార్పులు జరుగుతవి. తరంగ చలనం వేగమునూ తీవ్రతనూ యివి అధికం చేస్తవి. స్ఫింక్టర్లను వ్యాకోపింపజేస్తవి. ఇందువల్ల విరేచనములు అవుతవి. ప్రేగులు కొన్నిచోట్ల బిగుసుకుపోతవి. చిన్న పిల్లల్లోనూ, కొందరు పెద్దవారిలోనూ తెలియకుండానూ ఆపుకున్నా ఆగకుండానూ మలమూత్ర విసర్జన జరుగుతుంది. పేరా సింపతెటిక్ ప్రభావాన్ని ఎదుర్కొనడానికై సింపతిన్ స్యందనం అధికమౌతుంది. అందువల్ల ఎడ్రినల్ స్యందనం అధికమౌతుంది. ఉద్రేకం నశించి, శరీరంలో అంతకుముందు ఉండే చలాకీ నశించి, బద్ధకం ఏపనీ చేయడానికీ ఉత్సాహం లేకుండా పోతుంది.

జీర్ణకోశానికి సంబంధించినంతవరకు పేరా సింపతెటిక్ నరం 10 వ శిరోనరమైన వేగస్ నరము. ఈ నరము శాఖ పేంక్రియస్ గ్రంధికి పోతుంది. దీని ప్రభావంవల్ల ఇన్సులిన్ (Insulin) ఉత్పత్తి తాత్కాలికంగా అధికమై రక్తంలో ఉండే గ్లూకోజు పరిమాణం అధికమౌతుంది. ఇందువల్ల శరీరంలో ఉండే జీవకణముల కార్యక్రమం తారుమారౌతుంది. కండరముల 'టోన్' (Tone) అధికమై శరీరం బిగుసుకుపోయిన ట్లుంటుంది.

ఉద్రేకములు అనేక రకములు. ఉద్రేకానుభూతులన్నీ ముఖ్యంగా ఫాలభాగంలో ఉండే మెదడు భాగానికి వెనక భాగంలో—దరిదాపు కణతల వెనుక ఉండే మెదడు భాగాన్ని ఆవరించి ఉంటవి. మనస్సు మెదడును ఆవరించి ఉంటుంది. పువ్వు ననుసరించి వాసన ఉన్నట్లే మెదడు ననుసరించి మనస్సు ఉంటుంది. ప్రాణం పోగానే ఆ మనస్సూ అంతరిస్తున్నది. సంస్కృతపదమైన మనస్సు, పాశ్చాత్యులు భావించిన 'సైకె' ఒకటే నేమో తెలియదు. శరీరమునకూ, మనస్సుకూ మధ్య భేదం స్థూల, సూక్ష్మరేణువుల మధ్య ఉండే భేదమే నని ప్రాచీన ఋషుల అభిప్రాయము. ఏ వస్తువులతో శరీరం నిర్మించబడిందో ఆ వస్తువుల సూక్ష్మాతి సూక్ష్మ స్థితియే మనస్సు—బుద్ధి అని వారి భావన. జ్యోతిశ్శాస్త్రంలో మనః కారకుడు చంద్రుడు. శ్రీ చక్ర పరిభాషలో శిరోచక్రములు చంద్రమండలంగా భావింపబడ్డవి. ఉదర మధ్యభాగము సూర్య మండలం. దాని క్రిందది అగ్నిమండలం. కాని, కాండమును వారు 6 భాగములు చేశారు. అందులో మనః ప్రభావము నాభికి పైనా క్రిందా ఉండే ప్రదేశములలో అధికంగా ఉంటుం దన్నారు. మనోవ్యథలవల్ల హిస్టీరియా వ్యాధి వస్తున్నది. జఠరాశయంలోను, డువోడినంలోనూ వ్రణములు ఏర్పడుతున్నవి. అజీర్ణం ఏర్పడుతున్నది. ఇందుకు కారణం పాశ్చాత్య వైద్యులు వివరించలేక పోతున్నారు.

ఉద్రేకములు కొన్ని ఆహ్లాదాన్ని కలిగించేవి, కొన్ని బాధ కలిగించేవి. శరీర భాగములమీద వాటి ప్రభావం వేరువేరుగా ఉంటుంది. క్రమంగా వాటి ఫలితాలను వివరిస్తాను.

ఆనందం. ఇది సింపతెటిక్ ప్రభావాన్ని తగ్గించి పేరా సింపతెటిక్ ప్రభావాన్ని అధికం చేస్తుంది. జీర్ణకోశంలో కార్యకలాపం చురుకుగా సాగుతుంది. బాగా తినడం, మస్తుగా నిద్రపోవడం జరుగుతుంది. ఆ ఆనందంతోపాటు, ఇతర ఉద్రేకములు ఉంటే, ఆ మేరకు యీ ఫలితం మారుతూ ఉంటుంది. ఇందుకే మనవారు "సంతోషం సగం బలం" అన్నారు.

కోపం. ఇది సింపతెటిక్ ప్రభావమును అధికం చేస్తుంది. జీర్ణకోశం మందగించి, మెళకువ అధికమై, నెత్తురుపోటు పెరిగి చికాకు అధికమౌతుంది జీర్ణరస స్యందనములు తగ్గుతవి.

కోపోన్మాదం. కోపం మరీ అధికమైతే మనస్సులోనే అణిగిపోదు, ఏదో కార్యరూపం పొందుతుంది. అప్పుడు పేరా సింపతెటిక్ ప్రభావాన్ని పూర్తిగా అణచివేసేటంతగా సింపతెటిక్ ప్రభావం పెరుగుతుంది. శరీరంలో కండరముల 'టోను' అత్యధికమై ఒళ్ళు బిగుసుకుపోతుంది. జీర్ణనాళము సళ్ళువిడిచి అజీర్ణమూ, కడుపులో బాధా ఏర్పడుతవి. కోపోన్మాదం మరీ అధికమైతే కండరములు బిగుసుకుపోవడమే గాక వాటిలో దుస్సంకోచం (Spasm) ఏర్పడుతుంది. అంతరంగములలో నుండి శరీర బహిర్భాగములలోకి రక్తం వస్తుంది. మృగజాతిలో కోపోన్మాదం లేకపోతే ఆత్మరక్షణకు కావలసిన కార్యక్రమం నడవదు. మానవుల్లో అది అనేక శారీరక మానసిక వ్యాధులకు కారణమౌతుంది.

ఆవేశం : సినీమాలో మంచివాడైన కథానాయకుడు దుష్టుడైన విరోధిని తన్ని వోడిస్తూంటే ప్రతివారిలోనూ ఒక ఆవేశం కలుగుతుంది. ఇందులో పేరా సింపతెటిక్, సింపతెటిక్ ప్రభావములు రెండూ పనిచేస్తవి. కాని, అదే భీభత్సరస ప్రకోపంవల్ల జరిగితే పేరా సింపతెటిక్ ప్రభావం నశించి సింపతెటిక్ ప్రభావం పెరిగిపోతుంది. డిటెక్టివ్ నవలలు చదివి చదివి ఉద్రిక్తుడైన 16 సంవత్సరముల కుర్రాడిలో తాత్కాలికమైన అంధత్వం ఏర్పడింది!

భయం : ఇందులో సింపతెటిక్ పేరా సింపతెటిక్ ప్రభావములు రెండూ ప్రకోపిస్తవి. భయంతో స్తబ్దులై నిర్జీవ ప్రతిమలా బిగుసుకుపోతారు కొందరు. ఇది పేరా సింపతెటిక్ ప్రభావము. వారు ఏడవరు, అరవరు, పారిపోరు, ఎగబడరు. ఇట్టివారిలో నెత్తురుపోటు తగ్గుతుంది. చెమటపోసి మూర్ఛ వస్తుంది. సింపతెటిక్ ప్రభావం అధికమైతే ఇందుకు వ్యతిరేకంగా జరుగు

వచ్చే వారమే!

ఇండోనేషియా యాత్ర!

సచిత్ర వ్యాసం!



మనమూ-మన దేహస్థితి

తుంది. మెదడులో భయానికి ఒక కేంద్రం ఉన్నది. దానిని శస్త్రంతో తీసివేసిన కోతులు నిర్భయంగా సింహాలను కూడా ఎదుర్కొన్నవి. కాని, మానవుల్లో వీరోత్సాహములు కలగవచ్చు. మాంద్యమూ ఏర్పడవచ్చును.

ఆందోళన : ఇది ఎక్కువగా పేరా సింపతెటిక్ ప్రభావాన్ని అధికం చేస్తుంది. నిద్ర పట్టదు. ఒళ్లు బిగుసుకుపోతుంది. క్రమంగా సింపతెటిక్ ప్రభావం పెరిగి నెత్తురుపోటు, అజీర్ణమూ ఏర్పడుతవి.

బాధతో కూడుకొన్న కోపము, ద్వేషమూ : ఇవి ఆందోళన కలిగించే దుష్ఫలితాలనే కలిగిస్తవి.

నిరుత్సాహము, పరాజయ భావము : ఈ భావాలు గలవారు, తగాదాలకు దిగరు. అన్నీ పరిత్యజించి లొంగిపోయే మనస్థితిలో ఉంటారు. ఇది ఎక్కువగా పేరా సింపతెటిక్ ప్రభావము. నాడీ వేగం, నెత్తురుపోటు తగ్గుతవి. కండరములు సళ్లి విచ్చి, కాళ్లు చేతులు, ఒణుకుతవి. నోటివెంట మాట రాదు. ఎవరితోనూ మాట్లాడ బుద్ధికాదు. జీవితంమీదే విరక్తి పుడుతుంది.

జుగుప్స : శరీర కార్యముల మీద మనస్సు యొక్క ప్రభావము ఎంత బలవత్తరమైనదో నిరూపించే మానసికానుభూతి 'జుగుప్స' పరమ అసహ్యం కలిగించే దృశ్యం చూడగానే మనకు వాంతి కావడమో అవుతుందనే భావన కలగడమో జరుగుతుంది. ఆ జుగుప్సాహేతువైన దృశ్యమును భరించడానికి మనస్సు తర్ఫీదు పొందాలి. 'పోస్టు మార్టెం' గదిలో కుళ్లిపోయిన శవఖండనం అందరూ చేయలేరు. ఇంతేకాదు. ఈ అనుభూతి కొందరిలో శాశ్వతమైన ఫలితాన్ని కలిగిస్తుంది. వాంతి కలిగించినదీ, బాధ కలిగించినదీ అయిన అనుభూతి జ్ఞప్తికి వచ్చినప్పుడల్లా మనస్సు వికలమై వాంతి వస్తూనే ఉంటుంది. ఒకణ్ని హత్య చేసినవాడు తప్పించుకున్నా ఆ స్మృతిని మనో వీధిలో నుంచి తరిమివేయడానికే ప్రయత్నిస్తూ ఉంటాడు. అతనికది మానసికమైన చిత్రవధను కలిగిస్తూ ఉంటుంది. తప్పు చేశాననే భావన స్మృతిపథంలో నుంచి పోయినా ఉపస్మృతిలో నిద్రాణమై ఉండి శరీర వ్యాధిని కలిగిస్తుంది. శరీర భాగము లన్నింటిలోకీ ఉదర భాగములు ముఖ్యంగా జీర్ణాశయ భాగములు ఉద్రేకాలకు లొంగి రోగగ్రస్తములౌతవి. హంతకుడు సైనికుడూ తోటి మానవులను సంహరిస్తారు. కాని, సైనికుడికా స్థితి ఆనందహేతువు. హంతకుడికా సంగతి ఎవరయినా జ్ఞప్తికి తెస్తే అకారణంగా విరుచుకుపడి గుండెల్లో దడ పుట్టి వాంతి చేసుకుంటాడు. వేగస్ నరం పేరా సింపతెటిక్ నరము. ఇది హృదయవేగాన్ని తగ్గిస్తుంది. జీర్ణాశయంలో కండరములను సంకోచింప జేస్తుంది వేగస్ నరం ఉద్రిక్తమైనప్పుడు శ్వాసనాళములలో ఉండే కండరములు సంకోచించి ఉచ్ఛ్వాస నిశ్వాసములు కష్టమౌతవి. ఈ స్థితి మరీ అధికంగా ఏర్పడితే శ్వాసనాళములే మూసుకుపోయి పిల్లి కూతలతో ఉచ్ఛ్వాస నిశ్వాసములు జరుగుతవి. ఆ స్థితిని ఉబ్బసం (Asthma) అంటారు. ★

రాజధాని కబుర్లు

రెడ్ క్రాస్ సంస్థ శతవార్షికోత్సవాలు

రెడ్‌క్రాస్ సంస్థ శతవార్షికోత్సవాలు మన రాజధాని నగరంలో కూడా జరిగాయి. సికిందరాబాద్ పెరేడ్ మైదానంలోనే వీటిని జరపటం మరింత శోభాయమానంగా ఉంది. ప్రారంభోత్సవం చేసిన ముఖ్యమంత్రిగారు, ఈ సంస్థ యొక్క అవసరం ఈనాడు చాలా యెక్కువగా ఉందన్నారు. క్షతగాత్రులైన మన సైనికులకు సహాయపడటానికి ఇలాంటి సంస్థ యెంతైనా అవసరమే! ప్రజానీకం, దైవీకంగా సంభవించిన ఉపద్రవాలకు లోనై, బాధపడుతున్నప్పుడు ఈ సంస్థ ఆదుకుని యథోచితంగా సేవచేయటం అందరికీ తెలిసిందే. మాతా, శిశు సంరక్షణ కూడా, ఆ కార్యక్రమాల్లో ఒకటి. సేవా భావాన్ని పెనవేసుకు పోయిన ఈ సంస్థ యొక్క పేరు ప్రఖ్యాతులు ప్రపంచమంతా మారు మోగుతున్నాయి. ఈ విశిష్టత, శతవార్షికోత్సవాలు జరుపుకోవటంలోనే వెల్లడవుతోంది.

ఈ ఏడు దీపావళి 'ధూం ధాం'గానే జరిగిపోయింది. జన కంటకుడు నరకాసురుడు వధింపబడ్డాడనే ఉత్సాహమే కనిపించింది. కిందటి దీపావళి నాడు టపాకాయల మోత తక్కువైనా 'సుర' బొమ్మ దహనం యెక్కువ. ఈ ఏడు చైనాసురుడు ఎక్కడున్నాడో ఏమో, తలుచుకున్నవారే లేరు ! బహుశా అవసరంలేదని అనుకుని ఉండవచ్చు గత సంవత్సరం దెబ్బతిన్న 'వ్యాపారస్థులు' ఈ ఏడు టపాకాయల వ్యాపారంలో బాగానే పుంజుకున్నారు. మరి డబ్బు లేదని అంటూనే ఉంటారు, ఈ తగలెయ్యటానికి డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో అందరికీ ఆశ్చర్యంగానే ఉంది ! ఏడాదికి ఒక్కసారేగా, కానీండి ఏం చేస్తాం మరి తప్పుతుందా, ఇదేముక్క అందరినోటామూ !

ఏటేటా జరిగే కలెక్టర్ల సమావేశంలో, ముఖ్యమంత్రిగారు గంభీరంగా ఉపన్యాసం చేశారు. లంచగొండితనాన్ని రూపు మాపటానికి, కలెక్టర్లు, తీవ్రమైన చర్యలు తీసుకొనటానికి వెనకాడ కూడదని ఉద్బోధించారు. లంచగొండితనం ఒక లలితకళగా మారిందని కనక యెవరైనా అంటే, పత్రికల్లో ఈ ముక్క పతాక శీర్షికల్లో కనిపిస్తుంది. కాని ముఖ్యమంత్రి దీని విషయమై ప్రస్తావించినప్పుడు మాత్రం, లోపల పేజీల్లోయే మామూలుగా కాస్త వేసి ఊరుకుంటారు. అనుభూతిలోనూ, ఆ 'మాట'వలన బాధ తప్పిన నాడు, కావాలంటే, మొదటి పేజీలోనే, పెద్ద శీర్షికలతోనే ప్రకటించటానికి ఎవ్వరికీ అభ్యంతరం ఉండదనుకుంటాను. ఏ ప్రభుత్వోద్యోగినైనా, ఇంకెవరినైనా, 'అవినీతి' నేరారోపణ క్రింద అరెస్టు చేసినప్పుడో, ఇంకా ఇతర చర్య తీసుకున్నప్పుడో పత్రికల్లో 'ఫుట్‌బాల్ సైజు' అక్షరాల్లోనే ప్రకటనలు వస్తూనే ఉన్నాయే ! అయితే లంచగొండితనాన్ని నిర్మూలించటానికి తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించినప్పుడు మాత్రం, ఆ సైజు అక్షరాలు ఉండకపోవచ్చు. ఇదే మరి తేడా మాటలకు చేతలకూను.

రాజకీయాలిట్లా ఉంటే, సాహిత్య గొడవలు కూడా చిత్రంగానే ఉన్నాయి. ఏ మాటొచ్చినా సరే అంతా 'పాలిటిక్స్‌సార్' మనం ఏమీ అనేటట్లు లేదు అంటారు. ఈ పాలిటిక్స్‌కు అర్థమేమిటో తెలీటంలా ! స్వరాష్ట్రంలో అకాడమీలు ఆవిర్భవించినాయి. సంగీతానికి సాహిత్యానికి, లలితకళలకు అపారమైన సేవ చేద్దామని ప్రభుత్వం వారు పూనుకున్నారు. అట్లాగే చేస్తున్నారు ! ఏదైనా సంస్థ ఒకటి ఉందంటే, తేనెటీగెల్లాగ పట్టేస్తారు మొదట్లోనే, ఇంకా విడుపుండదు. వాళ్ళే జుయ్‌మని మూగుతూ ఉండాలి. కొత్త వాళ్ళు అడుగు పెట్టటానికి ఆస్కారం ఉండదు. ఎవరైనా గళమెత్తి కాస్త అరుస్తే, వీడొట్టి అసూయపరుడు ఇతరులు పదవుల్లో ఉంటే చూసి ఓర్వలేడోయ్ అని పైగా ఎదురు విమర్శ, ఇదొక పెద్ద నాలుగు స్తంభాలాట. అటూ ఇటూ మారుతూ ఉండటమే ! వ్యక్తుల మీద అనేక మందికి అనేక కారణాలవలన ద్వేషం, అసహనం ఉండచ్చు, ఆ భాగం వదిలేస్తే, ఆ వ్యక్తులు గుప్పెట్లో పెట్టుకున్న సంస్థలు ప్రజారంజకంగా ఉంటున్నాయా సంస్థల ఆశయాన్ని తు. చ తప్పకుండా అమలు పరుస్తున్నారా అని ప్రశ్నించుకున్నప్పుడు రకరకాల సమాధానాలు వస్తాయి. ఒక్కొక్కప్పుడు ఏది సబబో, యేది కాదో నిర్ణయించటం కూడా కష్టంగానే పరిణమిస్తుంది. ఏమైనప్పటికి గుసగుసలు మాత్రం జోరుగానే వినిపిస్తున్నాయి, దేన్ని గురించి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ గురించి, మొట్టమొదటి, ఆధునిక సాహిత్యానికి సంబంధించినంత వరకు, ఈ ఎకాడమీ వారు ఇంతవరకు చేసిన సేవ జీరో ! రెండోది ప్రభుత్వంవారు ఇచ్చిన డబ్బు క్రమంగా 'కైంకర్యం' అవుతోందా ! ఈ వాక్యాన్ని కొంచెం సాగదీసి విపులీకరించాలి ! ఏదో ప్రెస్‌కు పుస్తకాల అచ్చు నిమిత్తమై వేలల్లో (రూపాయలు) అడ్వాన్సు చేయటం, అకాడమీ వారి సిద్ధాంతాలకు అనుగుణంగా ఉందా ! మూడోది ఈ తడవ ప్రకటించిన కోటాలోకూడా కొత్త పేర్లు ఆట్టే లేవు. అంటే ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీని పునర్వ్యవస్థీకరించటం జరిగిన విషయం సాహితీపరులందరికీ తెలిసిన విషయమే! ఈ సందర్భంలో ఒక ముక్క నిష్పేచిగా చెప్పాలి. అకాడమీ సభ్యుల వ్యక్తిత్వాన్ని గురించి గాని, వారి సాహితీ సేవను గురించిగాని, శంకించటం, పై వాక్యాల ఉద్దేశంకాదు. వారు అన్ని విధాల గణనీయులు, దేశీయ సాహిత్యంలో అత్యున్నతమైన స్థానాన్ని సంపాదించుకున్నవారు. ఇకపోతే నాలుగోది, ఇది కేవలం వ్యక్తికి సంబంధించిన విషయంగా కనబడుతోంది. ముఖ్యమైన కార్యకర్త, జీతం రూపంగానో, గౌరవ భత్యంగానో నాలుగు డబ్బులు తీసుకుంటే ఆక్షేపణేమిటో అర్థం కావటంలేదు. కాని ఇతర అకాడమీల కార్యదర్శులకు జీతాలంటూ యేమీలేవే అనేది వాళ్ల



నవంబర్ 30: గురజాడ జయంతి.

ప్రశ్న, ఏమైనా, మొదటే అన్నాగా, ఇది వ్యక్తికి సంబంధించిందని, అందుకని వదిలేస్తున్నా.

* * *

ఆడవాళ్లకు నగలంటే మహా ఇదంటారు. ఆ మక్కువను తగ్గించటానికి మొరార్జీ భాయి తారసిల్లాడు. నగలన్నీ వెలవెల బోయినాయి. దేశం కోసం బంగారం ఇవ్వాలన్నారు. సహజమైన సౌందర్యం ఉండాలి గాని, నగలు పెట్టుకుంటే అందం వచ్చి పడుతుందేమిటీ అని ఓ ప్రశ్నను లేవదీశారు. ఇక అది తప్పుతే, స్త్రీలకు చీరెల మీద మోజు మాట వాళ్లకంటె పురుషులకే ఎక్కువ తెలుసు. పదవులు యెలాంటివి అలంకరించినా, స్త్రీలకు చీరెల మీద మనసుపోవటం అసహజమేమీ కాదేమొ ! అలాంటప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వ మంత్రిణి ఏదో పది చీరెలు, కాస్త ఖరీదువయితే మాత్రమే, తీసుకుంటే తప్పేమిటో అర్థం కావటంలేదు. ఇది కూడా బాహటంగా దేవాలయాల్లో జరిగిన విషయం. చాటుగా జరిగింది కాదు కాబట్టి, లంచగొండితనం, అవినీతి అనటానికి ఏ విధమైన ఆస్కారం లేదు. పైగా భగవంతుడు (ఉన్నట్టా లేనట్టా!) ఏమైనా కోపగించుకుంటాడేమొ, ఈ చీరెలు తీసుకోకపోతేనని, వారు చిరునవ్వుతో స్వీకరించారు. దేవాలయ మంత్రిణికి ఈ మాత్రం దైవభక్తి ఉండటంలో తప్పేమీలేదు ! కాని, సాంప్రదాయ సిద్ధంగా, గొప్పవాళ్లెవరైనా అంటే, భారత రిపబ్లిక్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన మంత్రి వగైరాలు, దేవాలయాలను సందర్శించినప్పుడు, ధర్మకర్తలు, వారికి గౌరవ సూచకంగా పట్టుబట్టలు ఇవ్వటం (వాళ్లు మగవాళ్లు కాబట్టి) ఆచారం. అలాంటి సత్సాంప్రదాయ సిద్ధాంతి

65 వ పేజీ చూడండి

పెళ్ళిపందిరి స్త్రీ పురుషుల కలకలలతో, పిల్లల నవ్వులతో మంత్రోచ్ఛారణలతో — రకరకాల ధ్వనులతో సందడిస్తోంది.

ఒక నూతనోత్తేజాన్ని కలిగిస్తోంది. కల్యాణ వైభవాన్ని చాటుతోంది. నీరజ— పెళ్ళి కుమార్తెగా అలంకృత అయి గౌరీపూజ చేస్తోంది.

పెళ్ళి పందిరి క్రింద అనుకుంటున్నారు.

"పెళ్ళికూతురి తల్లికి సుస్తీగా ఉందిట. మేడమీద గదిలో పడుకుంది."

"ఆ సుస్తీ ఏమీలేదు. ఆవిడకి మతిలేదు. ఆవిడకి అసలు ఈ పెళ్ళి ఇష్టం లేదు."

మధ్య మధ్య శంకరరావుగారు ఆందోళిత మనస్కులయి మేడమీదికి వెళ్ళి వస్తున్నారు. మూసిన గది తలుపు దగ్గర ఆయన నుంచుంటే లోపలి నుంచి ఆవిడ మాటలు వినిపిస్తున్నాయి.

"నాకు పిచ్చి! ఈ జీవితంతో పాతిక ఏళ్ళ నుంచి పోరాటం సాగించాను. ఏమైంది! నా కూతురు నన్ను అజ్ఞానురాలివమ్మా అంది. ఈ విషయంలో నీ మాటను అంగీకరించలేనురమా, అన్నారు ఆయన. అవును ఆయన అన్నీఅంగీకరించారు. అందరూ అన్నారు భార్యమాటకాదనడని. కానీ ఎవరికైనా తెలుసానా బాధ, ఏమేమి సహించానో! ఏనాటికైనా నాకేకాదు ఈ స్త్రీ జాతి బానిసత్వానికి విముక్తి ఉందా? నేను ఎదురు ఈదానా? ఏ ఆశయం సాధించాలని నీరజను పెంచానో ఆ న్నేళ్ల దీక్ష వ్యర్థమేనా."


"పురుషుడు ఆకర్షణ నుంచి స్త్రీకి విముక్తిలేదా? స్వతంత్రాన్ని వద్దని పురుషుడి సహచర్యంలోనే తృప్తి పడతానంటుంది. నా జీవితమంతా గాథగా ఏ కరువు పెట్టినా అర్థం చేసుకోలేదా రాధ అన్ని సంసార బాధలూ పడుతూ "నీకుపిచ్చా ఏమిటి అమ్మా" అంది "నీకు మతిపోయిందమ్మా" అన్నాడు పెద్దకొడుకు రామం. అమ్మఅంటే అభిమానం ప్రాణం ఇచ్చే మురళి కూడా "అది చేసుకుంటానంటే నీకేం చేసుకోనీ అనుభవిస్తుంది" అన్నాడు.

నేనే ఊరుకోలేను.

"నేను జీవితాన్ని అర్థం చేసుకోలేదు అనుభవించలేదు. భర్తని ఎప్పుడూ ఒక అపరాధి లాగమనసులో పెట్టుకుని మసలుతూ గడిపానని నీరజ నన్ను అందని నేను విచారించను. తెలిసి, నీరజను ఈ వలలోపడకుండా రక్షించలేక పోతున్నానని నా బాధ. ఎంత చెప్పినా నీరజ అర్థం చేసుకోలేదని నా కోపం. చేసుకోనీ పెళ్ళి. ఆ పెళ్ళి నేను చూడను. అసలు నేను బ్రతికిఉంటే కదా! నీరజ పెళ్ళి— పిన్ని బాబాయ్ పీటలమీద—నాకు పిచ్చి."

గదిలోనుంచి నవ్వు వినిపించింది.

శంకరరావ్‌గారు తలుపుకు తలను ఆనించిగుండెను చేతితో రాసుకుంటూ "అబ్బా, రామా." అనుకున్నారు. అంతలో రామం అక్కడకు వచ్చి



"ఆ మూడు ముళ్ళూ పడేదాకా నిన్ను ఇటు రావద్దనలేదూ నాన్నా" అన్నాడు. కన్నీళ్ళు తుడుచుకుని "పదరా" అన్నాడు ఆయన.

నీరజ గౌరీ పూజ చేస్తోంది. తండ్రిని చూసి.

"అదేమిటి నాన్నా. అమ్మకి ఎట్లా ఉంది ?" అని ప్రశ్నించింది.

"తల్లిగా తన బాధ్యత నెరవేర్చలేక పోయింది. తల్లిదండ్రులం ఉండి కూడా నిన్ను కన్యాదానం చెయ్యలేక పోయాము" అన్నారాయన.

"నాన్నా" అంది నీరజ బాధగా, శంకరరావ్ గారు అంతలో సంబాళించుకుని

"కొంచెంసేపు అమ్మని మరిచిపో నీరజా." అన్నారు.

పూజ చేస్తోంది నీరజ. గడచిన సంగతులన్నీ ఆమెలో మనన మవుతున్నాయి. తనను, పరిసరాలనూ మరచి కొన్ని నిముషాలు ఆలా జరిగిన గాథలో లీనమైపోయింది.

ప్రకాశరావ్ వెళ్ళినవైపే చూస్తూ గేట్‌లో నిలబడింది నీరజ. తను తన ఉనికిని, మనిషిని మరిచిపోయి రెండు నిముషాల నుంచి అట్లాగే నిలబడి ఉందని గుర్తు రాగానే నవ్వుకుంది.

"దుష్యంతుడి కోసం శకుంతలలాగ" అనుకుంది తనలోనే.

ఆకాశంవైపు చూసి సంధ్యారాగం ఎంత అందంగా ఉంది! అనుకుంది. పిల్లగాలులు పూలసౌరభాలను మోసుకుని వస్తున్నాయి. వెనక్కి తిరిగే టప్పటికి, లైటు వెలిగించి వరండాలో నిలబడి తదేకంగా నీరజనే చూస్తున్నది రమాదేవి— నీరజతల్లి.

మెల్లగా నడుచుకుంటూ వెళ్ళింది నీరజ. ఆ దీపపు వెలుగులో తన కర్థంకాని భావమేదో తల్లి వదనంలో ఉన్నట్లనిపించింది నీరజకి. హాలులోకి వెళ్ళి తండ్రి దగ్గర కూర్చుంది. వెనకాలే రమాదేవి వచ్చి

"అప్లికేషన్ పంపించావా, నీరజా!" అంది.

ఒక నిముషం ఊరుకుని "ఇంక నేను చదవను!" అంది నీరజ. రమాదేవి ఆశ్చర్యపడుతూ.

"నిన్ను యూనివర్సిటీకి పంపిస్తాము. నువ్వు ఎమ్మే పూర్తి చెయ్యాలి నీరజా" అంది.

"పూర్తి చేశాక ?" అంది నీరజ.

"ఉద్యోగం." అంది రమాదేవి నిశ్చయంగా.

"ఎందుకమ్మా ఉద్యోగం !!" అంది నీరజ..

"దానికి ఇష్టం లేకపోతే ఎందుకు రమా. ప్రకాశరావ్ కూడా నాకు నచ్చాడు. నీరజకి కూడా ఇష్టమయితే...." అంటూ నవ్వారు శంకరరావ్‌గారు.

నీరజ ఒకసారి హాయిగా నిట్టూర్చుకుని దరహాసంతో తలదించుకుంది.

"వీల్లేదు. ఏం మించిపోయిందని. పెళ్ళి అవగానే ఏడాది అవకుండా పిల్లలు తయారు. ఇరవై ఏళ్ళయినా లేవు. నీరజ ఏమ్మే చదువుతుంది" అంది రమాదేవి. ఆవిడ మాటలలోని కాఠిన్యానికి తెల్లబోయింది నీరజ. శంకరరావ్ గారి పెదవులమీద నవ్వు మాయమయింది.

"అవునులే. తొందర ఏముంది ! తర్వాత ఆలోచిద్దాం" అని అవతలకు వెళ్ళిపోయారాయన.

నీరజ తప్పుచేసిన దానిలాగ సిగ్గుపడింది. కళ్ళలో నీరు తిరిగాయి. తన గదిలోకి వెళ్ళిపోయింది. మంచంమీద పడుకుంది. దిండులో తలదూర్చి, ప్రకాశరావ్‌తో నాన్నకి ఎక్కడో చుట్టరికం ఉంది. ఉద్యోగరీత్యా ఈ ఊరు వచ్చి బంధుత్వం మూలంగా శంకరరావ్ గారికి చేరువ అయ్యాడు. అతని చూపులు నీరజలో తొలివలపు బాణాలు అయ్యాయి. పద్దెనిమిది వసంతాలు నిండిన నీరజలో ప్రకాశరావ్ పరిచయంతో తీయని భావాలు మొలకెత్త నారంభించాయి. అతడి కళ్ళలోకి చూస్తూ కూర్చోవాలనిపించేది. అతడు వస్తానన్న వేళకి రాకపోతే తోచేది కాదు. ఈ ఆకర్షణని బలపరచినవి అతడి పరిజ్ఞానం, విమర్శనా దృష్టి, ఆత్మ పరిశీలన మొదలయిన వాటితో కూడిన అతడి వ్యక్తిత్వం. తల్లి సమాధానం నీరజని అవ్యక్తమైన వేదనకి గురి చేసింది.

రమాదేవి వచ్చి మంచం మీద కూర్చుని నీరజ తలమీద చేయివేసి

"పిచ్చిదానా, అమ్మ నిన్ను కష్ట పెట్టిందని భావిస్తున్నావా ! ఏ తల్లి అయినా తన స్వంత పిల్లలకి చెరుపు చేస్తుందా నీరజా. ఇది నీ మంచికే. ఆడపిల్లలకి పెళ్ళి ఒక తీయని కల. అంతే. ఆ తరువాత ఉండే దేహావస్థలు, ఆర్థిక బాధలూ అనుభవించిన వాళ్ళకే అర్థం అవుతాయి. ఇప్పటి నుంచే నిన్ను ఈ చెరలో పెట్టడం నా కిష్టం లేదు. ప్రేమ అనేది కేవలం పుస్తకాలలోనూ, సినిమాలలోనూ ఉండే కల్పన. నిజంగా జీవితంలో మనం దానిని అనుభవించ గలిగేది చాలా కొద్ది కాలం మాత్రమే. కనక దానికంత ప్రాముఖ్యం ఇవ్వకూడదు. దానికోసం భవిష్యత్తును పాడు చేసుకోకూడదు." అంది.

ఈ అమ్మని తను నొప్పించలేదు.

"సరేనమ్మా" అంది నీరజ.

నీరజ యూనివర్సిటీలో చదవటానికి వెడుతుంటే

"బాగా చదువుకోవాలి నీరజా. నా ఆశలన్నీ నువ్వు తీర్చాలమ్మా" అంది రమాదేవి రైలు తనను దూరంగా తీసుకు పోతుంటే.

"నేను బాగా చదవటమే అమ్మ ఆశయం" అనుకుని నవ్వుకుంది నీరజ.

రెండేళ్ళవరకూ నీరజ పెళ్ళి ప్రసక్తి రాలేదు. నీరజ పరీక్షలు రాసి ఇంటికి వచ్చింది. ఆ ఊరి కాలేజీలో నీరజ ఉద్యోగం చెయ్యాలని రమాదేవి పట్టుపట్టింది. తల్లి పట్టుదల, ప్రయత్నం చూసి నీరజ ఆశ్చర్యపడింది.

"రాధకి చదువు చెప్పించుదామంటే మొదట నుంచీ దానికి, తెలివీ శ్రద్ధా రెండూ లేవు. సరే పెళ్ళి చేశాం. అది ఏం సుఖపడుతోంది ! పిల్లలు, అనారోగ్యాలు, చాకిరీలు, ఆర్థిక ఇబ్బందులు, నిర్లక్ష్యం చేసే మొగుడు. ఇదేనా ఆడదాని బ్రతుకు ! చేతకాని వాళ్ళు ఎట్లాగో సంసారాలు ఈదుతారు. తెలివీ, సమర్థతా ఉన్న వాళ్ళు కూడా అదే బ్రతుకులో పడాలా. ఆడదానికి ఆర్థిక స్వాతంత్రం ఉండాలి ముందర" అంది ఆవిడ. నీరజ మాట్లాడకుండా వింది. మళ్ళీ ప్రకాశరావ్ విషయం కదిపారు శంకరరావ్‌గారు.

"మన బాధ్యత రమా." అన్నారు.

"మీ బాధ్యతా, పురుషులంతా ఒకటి కాదూ" అనుకుంది కసిగా రమాదేవి.

"ఆకర్షణా, ఆరాధనా పెళ్ళి అయేటంత వరకే. తరవాత మగవాళ్ళు మారిపోతారు నీరజా" అంది ఆవిడ.

ఈ రెండేళ్ళూ ప్రకాశరావ్‌ని మరచిపోలేదు నీరజ. ఒకసారి

"మీరింకా పెళ్ళి చేసుకోలేదా" అంది హాస్యంగా.

"మీనాన్న నాకు ఒకసారి ఆశపెట్టారు నీరజా. నాకు నచ్చిన అమ్మాయి లభ్యమయ్యే పక్షంలో ఇంకా కొన్నాళ్ళు ఆగుతాను." అన్నాడు అతడు.

ఏమి చెప్పాలో తెలియక తల ఒంచుకుంది నీరజ. ప్రకాశరావ్ వచ్చినప్పుడు ఆమె హృదయం శృతి చేసిన వీణగా మారి మధుర గానాన్ని ఆలాపిస్తుంది. అతడు వెళ్ళగానే ఆమెలో తుఫాను గాలులు రేగుతాయి.

"అమ్మ ఉద్దేశం ఏమిటి ! ప్రకాష్ అంటే ఇష్టం లేదా ? అసలు పెళ్ళి అంటేనే ఇష్టం లేనట్లు మాట్లాడుతుంది. వివాహాన్ని కాదంటే ఏ రకం జీవితం గడపాలి !"

నీరజ చేతిలో "సాధన రహస్యం" చూశాడు తండ్రి.

"నీరజ వేదాంత గ్రంథాలు చదువుతోంది" అన్నారు శంకరరావ్‌గారు రమాదేవితో. కొంచెసేపు ఊరుకుని, "మంచిదే. వైరాగ్యమంటే కాషాయి గుడ్డలు కట్టుకోవటంకాదు. మనసుకి నిగ్రహం' నిర్ణయించుకున్న మార్గంలో అచంచలంగా పయనించటమే నేర్పుతుంది. కనుక —ప్రతి జీవికీ వైరాగ్యం అవసరమే" అంది ఆవిడ.

ఆయన నవ్వి "నీకు అన్నీ తెలుసు. మరి జీవిత మార్గంలో వివాహం కూడా అవసరమే కదా." అన్నారు.

ఆవిడ మండిపడుతూ "మీరు ఊరికే పెళ్ళి పెళ్ళి అని ఎందుకు ఆరాట పడతారో నా కర్థం కాదు. నీరజ చదువు లేనిదా, సమర్థత లేనిదా. స్వతంత్రంగా బ్రతక కలదు నీరజ పెళ్ళి చేసుకోదు" అంది ఆవిడ ఖచ్చితంగా.

ఆయన కొంతసేపు మాట్లాడలేదు. "అది నీరజ అభిప్రాయం కూడానా !" అన్నారు. రమాదేవి మాట్లాడలేదు.

"సాధన రహస్యం" టేబుల్ మీద పడేసి గదిలో లైటు ఆర్పింది నీరజ. కిటికీ దగ్గర నిలబడింది. ఆకాశంలో తారకలు మెరుస్తున్నాయి ఈ విశ్వమంతా స్వప్నంలా ఒక భ్రాంతి !— కానీ అనుభవం మాత్రం నిజం సన్యాసి అయినా, సంసారి అయినా సాధువర్తన ముఖ్యం.

దేహధారణ గలిగిన మనిషి బ్రతుకుకి ఏది సహజం ? ఏది ప్రకృతి నిర్దిష్టం ? పురుషుడి సహచర్యంలోనూ, మాతృత్వంలోనూ పరిపూర్ణతనూ, ప్రేమతత్వాన్నీ తెలుసుకుని జీవిత పరమార్థం సంతరించుకుని, ఈ ఆత్మని విశ్వ ప్రభునిలో లీనం చెయ్యటమే తన మార్గం కాగలదు. తను ఏనాటికీ సన్యాసిని కాలేదు" నవ్వుకుంది నీరజ.

రమాదేవి ఆ గదిలోకి రావటం చూసి దీపం వెలిగించ బోయింది.

"వద్దు. లైటు వెయ్యకు నీరజా. వాళ్ళ అనుభవాన్ని పురస్కరించుకుని మన వేదాన్ని అభిలషించే వారు మనకి ఎన్నో చెప్పారు. అది అర్థం చేసుకుంటే మనం చేతులు కాలకుండా తప్పించు

కుంటాము. ఇది చదువు. విషయాలు నీకే తెలుస్తాయి. ఒకటి మాత్రం అర్థంచేసుకో— ఇప్పుడు నీ ఊహలు ఆదర్శాలు మాత్రమే. ఇందులో వ్రాసిన నా ఊహలన్నీ, అనుభవంలో నుంచి, ఆవేదనలో నుంచి పుట్టినవి." అని ఒక నోట్ బుక్ అందించి వెళ్ళిపోయింది. అది ఆమె డైరీ.

నీరజ పుస్తకం తెరిచింది. వేగంగా పేజీలు తిరిగిపోతున్నాయి.

పెళ్ళి స్త్రీ జీవితంలో—కేంద్రం వంటిది.

గడచిన బాల్యంలోని ఊహాగానాలకు, భవిష్యత్తులో ఎదురు చూస్తున్న వాస్తవమైన అనుభవాలకు అది వంతెన. ఆ వంతెన మీద నిలబడినప్పుడు ఎంత జలదరింపు— ఎంత సంభ్రమము, ఎంత సంశయాలతో ఊగిపోవాలి — మనసు. కానీ నాకు ఒకటే తెలుసు. హృదయంలో ఆనందంతో సమంగా ప్రేమ, అనురాగం పొంగి పొర్లుతున్నాయి.

ఈ ప్రేమలో ఈర్ష్యకి, అసూయకి, అనుమానాలకి తావులేదు. ఆయన ఎటువంటి వాడైనా ప్రేమించగలను — ప్రతిఫలాన్ని ఆపేక్షించకుండానే ప్రేమించగలను.

*　　　*　　　*

నీరజ పెళ్ళి

ఆదర్శాలు కలిగి ఉండటానికి— అనుభవాల వరం వరలో ప్రతిఘటనలు ఎదుర్కొని వాస్తవిక జీవితంలో ఆదర్శాలను నిలుపుకోగలగటానికి మధ్య— ఒక జీవిత గమనం— ఒక నవల— ఒక జీవిత పరిసమాప్తి—

ఈ జీవితం ప్రారంభమయిందా ! ఏదో అసంతృప్తి ప్రవేశించింది నాలో.

అతడిని తృప్తి పరచలేననిపిస్తుంది.

ఈ జీవితాన్ని అతడికి దత్తం చేసి అతడిని తృప్తి పరచటంలో ఎంత హాయి ఉంది. అనుకున్నాను. అతడికి తృప్తి కలిగించలేక పోవటం బాధ కలిగిస్తోంది.

"స్కూల్ ఫైనలయినా చదివి ఉంటే బాగుండేది" అన్నాడతడు ఒకరోజు. చదవాలని అప్పుడే నిర్ణయించుకున్నా.

"ఇప్పుడెందుకు ఈ చదువు !" అతడు వినుక్కుంటే ఆశ్చర్యం కలిగింది.

నేను చదవటంలో అతడికి కుతూహలంలేదు అని తెలిసింది.

చదవకూడదు, క్వాలిఫికేషన్ ఉండాలి. "ఇంతకంటె విషం తాగటం తేలిక" చెప్పలేని నిరుత్సాహం కలిగింది. కనువిప్పు కూడా అయినట్లుంది. పెళ్ళి అయిన క్షణం నుంచీ కలలూ, ఊహాలోకాలూ మంచుతెరలా విడిపోయి, వాస్తవమైన ప్రపంచం, జీవితంలోని నిజం— వాటి నిజస్వరూపాలతో నిలబడతాయి. నిజమైన జీవిత సమస్యలు పెద్ద ఆకారాలు ధరించి ఎదురవుతాయి— కళ్ళ ఎదుట.

ఏమైనా అతడిని సంతృప్తి పరచటమే నా జీవిత లక్ష్యం. ఏ ఆడదాని లక్ష్యమైనా అదే. అట్లాగంటే అతడు నవ్వుతాడు.

"నన్ను తృప్తి పరచటం నీ ఆనందం ఎట్లా అవుతుంది !" అని. ఏమని సమాధానం చెప్పాలి ! వచ్చే జన్మలో స్త్రీ ఐ పుట్టండి" అనుకున్నా.

అవును. జీవితంలో అనేక మార్పులు వస్తాయి. అతడికి తృప్తి కనిగితే ఆ మార్పుకి నా అభ్యంతరం లేదు.

"ఆకర్షణీయంగా ఉండేట్లు అలంకరించుకోవాలి. గ్రాడ్యుయేట్ అయితే మంచిది. ఈ కాలానికి తగిన ఉద్దేశాలు, అలవాట్లూ ఉండాలి. ప్రతి దానికీ తల ఊపటం కాక స్వతంత్రంగా ఆలోచించాలి. నన్ను ఎక్కువగా భావించనక్కరలేదు. ఎవరూ స్వార్థ రాహిత్యంతో ఉండలేరు. స్వార్థమే మానవుడికి ఉన్నతిని కలిగిస్తుంది.

ఇవీ అతడి అభిప్రాయాలు— నిజమే ఎంత అజ్ఞానంలో ఉన్నాను.

ఎప్పుడూ ఆధార రహితమైన ఊహాగానం చెయ్యటం తప్ప జీవితాన్ని అర్థం చేసుకోటానికి ప్రయత్నించలేదు.

"ఇతడు చెప్పినవి నేను సాధించలేనా ! ఎందుకు సాధించలేను ! తప్పకుండా సాధిస్తాను.

*　　　*　　　*

"మీరు చాలా మంచివారు. భార్యని చదివించాలని, తనతో సమానంగా భావించే ఆదర్శ భావాలు కలవాళ్ళు ఎక్కడ ఉంటారు !" అంటే

"అటువంటి పెద్ద మాటలు అనకు. నేను సామాన్యుడిని. కాలాన్నిబట్టి మన ఆచార వ్యవహారాలు మారాలి, వేషభాషలు ఉండాలి అంటాను. అంతే" అన్నాడు.

మనసులో ఏదో అసంతృప్తి ఉన్నా, నన్ను అదృష్టవంతురాలిగానే భావించుకుంటున్నాను. నాలో కొత్త ఆశలు నూతనోద్దేశాలు ఒక మార్పు త్వరితగతిలో తీసుకొని వస్తోంది. ఈ మార్పు నాకు ఆహ్లాదకరంగానే ఉంది.

*　　　*　　　*

ఒక ఏడాది ! ఏడాదిలో ఎంత మార్పు.


అతడు సినిమాకి వెళ్ళాడు. కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి.

తను లేకుండా అతడు వెళ్ళటం ఇది మొదటి సారి. అతడు అక్కడ ఒక సరదా పొందటం. నేను ఇక్కడ ఒంటరితనంలో—

అతను అక్కడ— నేను ఇంటిలో, ఒక్క ఏడాదికే తమ మార్గాలు విడిపోయాయా. ఇది సహించలేను. ఇది నా బాధ.

అతని వెంటనే ఉండాలని, అతడి సరదాలే నా సరదాలని భావించిన నా కోర్కెలు ఏమయ్యాయి! నెరవేరని ఆశయాలై వెక్కిరిస్తున్నాయి.

ఒక్క యేడాదిలో ఎంత మార్పు. ఇంతలో



తను మాతృ మూర్తి కాబోతున్నది. ఏ ముంది స్త్రీ బ్రతుకు !

వంట బాధ్యత, మాతృత్వం విధి, అతని వెంట వెంటే ఉండటం తన ఆశయం, అతడే తన జీవిత సమస్య. ఇదీ గృహిణీ ప్రపంచం. నా జీవిత వలయం. అతడేమి మారాడు !

నా అభిప్రాయాలు మార్చుకున్నాను. మనసు మార్చుకున్నాను.

నాలుగు గోడల మధ్య బందీ అయి— మాతృత్వానికి తలవంచి—

నా సర్వం కోల్పోయాను— నా ఆనందం, తృప్తి అన్నీ కోల్పోయాను.

మాతృత్వం సంతోషాన్ని ప్రసాదించటానికి బదులు విచార కారణ మయింది. అతడేం మారాడు.

ఒక్క ఏడాది — తన స్వప్నాలను ఈషణ్మాత్రంగా నిజం చేసుకోగలిగిన క్షణాలు ఉంటే ఆ ఏడాదిలోనే, స్వల్పమైన ఈ కాలం కోసం జీవితమంతా బలిచేసుకుంటుంది స్త్రీ. మాతృత్వం వరం కాదు. స్త్రీకి అది ఒక శాపం. ప్రతిఘటించలేని శాపం.

* * *

ఆ రోజు రాత్రి — సృష్టి చైతన్యంలోకి వచ్చిన నాటి నుండి జరిగిపోతున్న లెక్కలేనన్ని

38 వ పేజీ చూడండి

సావిత్రి సౌందర్య రహస్యం

'లక్స్ నా చర్మసౌందర్యానికి దివ్యమైనది' అన్నది ఆమె



అది సౌందర్య కాంతి - అపూర్వమైన లక్స్ నురగ !
నా చర్మమును మృదువుగాను, సొగసుగాను వుంచు చున్నది...
పరిమళమైన లక్స్ వుండగా మరియొకటి నా కెందుకు ? మీకు కూడాను !


లక్స్ టాయిలెట్ సబ్బు

సినీమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, సౌమ్యమగు సబ్బు

4 వాసవెల్లి రంగులలోను, తెలుపులోను వున్నది.

LTS. 148-140 TL.

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి



జ రి గి న క థ

జానకిరామయ్య రిటైరైన బడిపంతులు. ఆయనకు నిరంజనం, శంకరం, సుశీల అని ముగ్గురు సంతానం. శంకరం ఉద్యోగ ప్రయత్నంలో వుంటాడు. జానకిరామయ్య సుశీల పెళ్ళిగురించి ఆలోచిస్తూ వుంటాడు. ఉద్యోగం కోసం మిత్రుడు రంగారావు ఇంటికి వెళ్ళిన శంకరం ఆ దంపతులు ప్రవర్తన నచ్చక ఇంటికి వచ్చేస్తాడు. మామగారు తనపై అధికారం చెలాయిస్తున్నాడని నిరంజనం బాధపడ్తాడు. తండ్రికి సాయంగా శంకరం నిరంజనం ఇంటికి వస్తాడు. అక్కడ శారదతో పరిచయమౌతుంది. విజయవాడలో శంకరానికి ఉద్యోగం వచ్చింది. సినిమాహాల్లో శారద కన్పించి ఇంటికి రమ్మని ఆహ్వానిస్తుంది.

7

వాసు ఉలిక్కిపడి లేచాడు. మిత్రుల్ని చూశాడు. అయిదు రూపాయల కాగితం జేబులోకి తోసేశాడు. కళ్ళు తుడుచుకున్నాడు. నవ్వు తెచ్చుకున్నాడు.

"ఎంత సేపయిందీ మీరొచ్చి"

"ఏమిటీ గొప్ప ఆలోచనలో ఉన్నావ్" అనడిగేడు ప్రసాదం.

"ఏంలేదు.." అని చెప్పి గబగబా రూంలోకి నడిచేడు వాసు.

"మనందరం మిత్రులం. మనలో దాపరికం వద్దు. నువ్వు దేనిగురించి మధన పడుతున్నావో చెపితే, అందువల్ల కొంత భారం నీకు తగ్గినట్టవుతుంది వాసూ" అన్నాడు పతి.

వాసు పేలవంగా. హోల్డాలుపైన చతికిల పడుతూ—

"క్షమించు పతీ ! ఒక్కోసారి నేను పిచ్చి పనులు చేయడం కద్దు. ఏమీ అనుకోవద్దు" అన్నాడు.

"ఏమిటో గొప్ప మిస్టరీగా ఉందయ్యా నీ వ్యవహారం"_ అన్నాడు ప్రసాదం సిగరెట్టు ముట్టించుకుంటూ.

"మిస్టరీ...." గొణిగాడు వాసు.

"ఏం జరిగిందో చెప్పరాదూ ?" పతి అడిగేడు.

".... మా నాన్న గుర్తుకొచ్చేరు. పోయిన మనిషి నా కోసం బ్రతికి రావడం అసంభవం కదూ! కానీ....థియేటర్ దగ్గరికి ఆయనొచ్చినట్టూ నన్ను ప్రేమతో పిలిచి నట్టూ అనిపించింది. అక్కడ ఒక్కక్షణం గూడా నిలువలేక పోయాను. నాన్నకి నేనంటే అమితమైన ప్రేమ. పెంచినన్నాళ్ళు నన్నాయన ఒక్క క్షణం గూడా విడిచి ఉండలేదు. ఇప్పుడాయన లేరు. కానీ — ఆయన స్మృతి మాత్రం నన్ను కలవర పెడ్తుంది." అన్నాడు. వాసు గాద్గదికంగా.

ఎవరూ ఏమీ మాట్లాడలేదు. మళ్ళా అతనే అన్నాడు.

"మా నాన్న పోవడం మిస్టరీలా జరిగింది. ఆ రోజు ఆయనకి పెన్షనొచ్చింది ఆయన చేతికి డబ్బొచ్చినప్పుడల్లా నేను ఖర్చుపెట్టుకునేందికి అయిదూ పదీ ఇస్తూండేవారు. ఆ క్రితం రోజు హైద్రాబాద్ ఇంటర్వ్యూ కెళ్ళివచ్చాను. నాన్న ఒక అయిదు రూపాయల నోటునా చేతికిస్తూ 'ఇంకా ఎన్నాళ్ళని ఇలా ఇచ్చేదిరా వాసూ !' అన్నారు బాధగా. అంతే — ఆ నోటు ఆయన చివరి సారిగా ఇచ్చినదై పోయింది. ఆ మరుసటి రోజు నాన్నలేరు. ఆయనిచ్చిన నోటు మాత్రం ఇప్పటివరకూ భద్రంగా ఉంది. నేనుద్యోగిని. నాలుగు డబ్బులు సంపాయిస్తూన్న వాడిని. పువ్వుల్లో పెట్టి పూజించాలిసిన మా నాన్న నాకిప్పుడు లేరు." అన్నాడు వాసు కళ్ళనిండా నీళ్ళు నింపుకుని.

శంకరం వాసు భుజాన్ని తట్టాడు.

వాసు శంకరం కళ్ళలోకి చూస్తూ

"నేను అన్నివిధాల అభాగ్యుడిని శంకరం" అన్నాడు బాధగా.

"ఇది జీవితం వాసూ !" శంకరం వాసు చేతిని తన చేతుల్లోకి తీసుకుంటూ అన్నాడు.

ఆ రాత్రి ఎవరూ భోజనం చేయలేదు !

* * *

రోజు రోజుకీ మరీ అధ్వాన్నంగా తయారవుతుంది. ఆరోగ్యం జానకిరామయ్యగార్కి.

ఎన్నో టానిక్కులూ, మందులూ వాడుతూనే ఉన్నారు. అయినా లాభం లేక పోతుంది. ఈ వృద్ధాప్యంలో, అనారోగ్యానికి తగ్గట్టు సుశీల పెళ్ళొకటి సమస్యగా తయారైంది.

ఆమెకి తగిన వరుడు దొరకాలంటే నాలుగు ఊళ్ళు తిరగాలి, నలుగుర్నీ సంప్రదించాలి. అలా చేసేందుకు తనకి ఓపికలేదు మరి. పోతే— కొడుకులైనా ఈ బరువుని నెత్తిమీద వేసుకుంటే బావుండనిపించింది. ఆ మధ్య కామాక్షమ్మ భర్త శోభనాద్రిగారు ఉత్తరం రాశారు, శారద పెళ్ళి ఈ సంవత్సరంలో జరపటానికి తమ అంగీకారం తెలియ జేయవలసినదిగా వ్రాశారు.

మగ పిల్లవాడికి పెళ్ళి కాదనే దిగులు తనకేనాడూ లేదు. సుశీల తన గుండెల మీద కుంపటిలా కూర్చునుంది. ముందు ఆ పిల్ల పెళ్ళికావాలి. ఈ విషయమై తన పిల్లకి, వాళ్ళకు తెలిసిన వాళ్ళలో ఎక్కడైనా మంచి సంబంధాన్ని చూడవలసిందిగా వ్రాశారు. ఆ కామాక్షమ్మ గార్కి వాళ్ల పిల్ల పెళ్లి విషయమే కావలసి వచ్చింది గాని ఇవతల తమ పరిస్థితి నర్థం చేసుకోడం లేదు.

మొన్నటి వరకూ ఏ జబ్బూ లేని రాయిలాటి మనిషి దీక్షితులు, హఠాత్తుగా పోయారు. కాబట్టే మృత్యువు నెవరూ ఊహించలేరు. ఏ క్షణం ఎలాటిదో ఎవరు చెప్పగలరు ? రేపు తనూ—

.... ఏమిటీ పాడు ఆలోచనలు ! సుశీల పెళ్ళి తను చూడక మునుపే ఈ దారుణం జరుగుతుందా ? అసంభవం. వృద్ధాప్యంలో ఇలాటి రోగాలు రావడం రివాజే గాని ప్రాణహాని చెయ్యవని తన గట్టినమ్మకం.

మరి అలాగైతే దీక్షితులు ?

అది వాడి ఖర్మ. రోజు మూడింది. పోయాడు.

మనిషికి పనీ పాటా లేకపోతే ఇలాటి పిచ్చి ఆలోచనలు రావడం కద్దు. పోనీ— నిరంజనం దగ్గరుండైనా వైద్యం చేయించుకుందామా అంటే— ఆ ఇంట్లో భార్యా భర్తల మధ్య రగుల్తున్న జగడం చూస్తూ కూర్చోడం తనకిష్టం లేదు.

మరెట్లా ? కళ్ళు గట్టిగా మూసుకుని నొసటను చేతుల్తో రుద్దుకున్నారు జానకిరామయ్య.

"కోటయ్య పంతులు గారబ్బాయి పిలుస్తున్నాడు నాన్నా" అన్నది సుశీల. జానకిరామయ్యగారు కళ్ళు విప్పి.

"లోపలికి రమ్మని చెప్పక పోయావూ" అన్నారు.

అతనే లోపలికొచ్చాడు. జానకిరామయ్యగారి ముందున్న కుర్చీలో కూర్చుంటూ.

"మిమ్మల్ని మా నాన్న ఒకసారి రమ్మని చెప్పారండీ"

"ఏమిటో విశేషం."

"తెలీదండి."

"నన్ను ఈ చివర్నుంచి ఆ చివరికి నడిపించక పోతే వాడే ఇక్కడికి రాకూడదటోయ్ ?"

"ఆయనకి పది రోజుల్నుంచి వంటో బాగోడం లేదండీ ! విపరీతమైన దగ్గూ, ఆయాసమూను."

"అరరే...."

"ఒక్కరే ఎంతసేపని చెప్పి ఆ నాలుగు గోడల మధ్యా కూర్చుంటారు ? దానికితోడు ఈ జబ్బొకటి ఇంట్లో కాలు బయట పెట్ట నివ్వడంలేదు. దాంతో పిచ్చెత్తుతున్న దాయనకి "

జానకిరామయ్యగారు పేలవంగా నవ్వారు.

"వయస్సు వాయనా ! ఎంత వాడినైనా లొంగదీస్తుంది. మాలాటి పెద్దవాళ్లకి ఈ వయస్సులో కావలసింది మనశ్శాంతి. అదే మనిషిని చేస్తుంది మరి. కాబట్టి — ఇవన్నీ గమనించి

మీకు ముఖాన్నివ్వడం, కనిపెట్టుకు మండటం మీ విధి. ఏ మంటావ్ ?''

అతను వెంటనే సమాధానం చెప్పలేకపోయాడు. పోయాడు. కాసేపు ఆగి అన్నాడు.

''నా క్కావలసింది మా నాన్న సుఖమే. ఆయన నన్నెలా పెంచి పెద్ద జేశారో ఇప్పటికీ జ్ఞాపకం ఉంది. నేను కృతఘ్నుడిని కాను మాష్టారూ ! నా మనసు తెలుసుకోకుండా ఆయనే బాధపడి పోతున్నారు.

అతను చెప్పినదంతా విని—

''నీ మీద మండిపోతూన్నాడని, నిన్ను అల క్ష్యం చేస్తూన్నాడనీ బెంగపడకు. ఈ వయ స్సుకి తొందరపాటు ఉంటుంది. ప్రతిదానికీ చిరాకు పడటం సహజం. ఇక్కడే నీలాటి వాళ్ళు సహనం చూపించాలి. పెద్దవాళ్లంతా అదొకరక మైన ఛాదస్తమని చెప్పి సర్దుకు పోవాలి. సాధ్య మైనంతవరకూ వాళ్ల మనసు నొప్పించకుండా మీరు బాధపడకుండా తప్పించుక తిరగాలి. ఏ మంటావ్ ? నేనంటూన్న దాన్లో తప్పేమైనా ఉందా ?''

''లేదు. వాస్తవమే చెప్తూన్నారు.''

''సరే.... పనిమీద వెడుతున్నాన్ కాబోలు ఈ సాయంత్రమే వాడిని కలుసుకుంటాను. సరేనా.''

అతను జానకిరామయ్యగారి దగ్గర సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు. అతను వెళ్లిన తర్వాత జానకిరామయ్యగారు అనుకున్నారు. పాపం, పిల్లలు గూడా ఎన్నో అవస్థలు అనుభవిస్తూ కన్నవారి ఋణం తీర్చుకోవాలనే అనుకుంటారు. అలాం టప్పుడు వయసూ, అనుభవమూ రెండిలోనూ 'పెద్దవాళ్లం' అనబడే తమలాటి వాళ్ళు పరిస్థితు లను అర్థం చేసుకుని తగిన విధంగా నడుచు కోడం కావాలి.

ఆ సాయంత్రం రిక్షా చేయించుకుని కోటయ్య పంతులింటికి వెళ్లారు జానకిరామయ్య.

రిక్షాదిగి ఇంట్లో కాలుపెట్టిన జానకి రామయ్య గారికి ఆ ఇల్లు కొత్తగా కనిపించింది. గజిబిజి గందరగోళంగా ఉంది. తన అడుగుల సవ్వడి అవతల గదిలో ఉన్న కోటయ్య పంతులు విన్నాడు కాబోలు.

''ఇలారా. నేని గదిలో ఉన్నాను'' అన్నారు.

జానకిరామయ్యగారు వెళ్లారు. మంచంపైన, మంచాన్ని అంటి పెట్టుకున్నట్టు పడి ఉన్నారు కోటయ్య పంతులు. జానకిరామయ్య గార్ని చూస్తూ—

''ఇవ్వేళైనా దయ తలచి వచ్చినందుకు సంతోషిస్తున్నా'' అన్నారు.

''ఇప్పుడైనా వచ్చేవాడినికాదు. మీ వాడు కబురు చెప్పకపోతే''

''ఎందుకనిట. నేనింత పనికిమాలిన వెధవలా కనిపిస్తూన్నానా ఖర్మం.''

''అది కాదోయ్. ఈ మధ్య వాకూ ఒంట్లో బాగోండంలేదు. వీధి మొహం చూచి చాలా కాల మైయ్యింది. ఖబురంపావు కాబట్టి తప్పదన్నట్టు వచ్చాను గాని లేకపోతే ఆ ఇంట్లోనే పిచ్చెత్తే వరకూ ఆలోచిస్తూ కూర్చునుండేవాడిని.''

కోటయ్య పంతులి కళ్లలో నీళ్ళు తిరిగాయి. ఆయన కన్నీటిని చూడగానే ఉలిక్కిపడ్డారు జానకిరామయ్య. కుర్చీని ఆయన మంచానికి దగ్గరగా లాక్కుని.

''ఏందుకొకన్నీరు ?'' అడిగారు.

''చాతగాక'' కోటయ్యపంతులు దీనంగా అన్నారు.

''చాలా పొరపాటు''


''మరేం చెయ్యమంటావ్ జానీ ! చిన్న తన మంతా నవ్వుల్తో గడిపాం. ఒకళ్లని విడిచి మం కళ్లు ఒక్క క్షణమైనా ఉండేవాళ్లం కాదు. ఇప్పుడు చూడు మన మధ్య ఉన్న కొద్ది దూరం వచ్చేస్తుంది. నా దగ్గరరికి వచ్చి రెండు ముక్కలు మాటాడడానికి నీకు వోపికలేదు. నేనే నీ దగ్గర కొద్దామంటే ఈ దిక్కుమాలిన మంచం నన్ను దిలి పెట్టడంలేదు.''

''పిచ్చి పంతులూ గతాన్ని గుర్తు చేసుకు నేందుకు బాధపడతావోయ్ ? నీకూ నాకూ బాధ్య తలు పెరిగాయి. మనం 'మన'కోసం బ్రతకడం లేదు. అసలా రోజులెప్పుడో గతించాయి. మన సరదాలూ మన స్నేహాలు ఎప్పుడో చచ్చిపోయాయి పంతులూ !''

''ఇప్పుడు గనక హాయిగా దీక్షితుల్లో కన్ను మూసేస్తే— హు.. అంత అదృష్టం గూడానా జానీ ! బ్రతికి నన్నాళ్ళూ హంసలా బ్రతికి చచ్చే టప్పుడు నిద్రపోయినట్టు పోయాడు.''

జానకిరామయ్యగారేమీ మాటాడలేదు.

''నావల్ల నా కుటుంబానికి ఒరిగేదేమీ లేక పోగా కలహాలు పుట్టుకొస్తున్నాయి జానీ ! అవి నా మనసుని మరింత పాడు చేస్తున్నాయి.''



"జీవితాన్ని ఊహించుకుని మురిసిపోవటం మనకు సహజం పంతులూ !"

"ఊహాగానం కాదోయ్ ! పచ్చి నిజం ! నా రోగానికి 'క్షయ' అని ఇరుగూ పొరుగూ అమ్మలక్కలు పేరెట్టారు. కోడలు హడలిపోయింది. పాపం— చిన్న పిల్లాయె నిలువెల్లా వణికి పోయింది. క్షయ

మనిషి - మిథ్య

రోగికి సేవ చేయడం ప్రమాదమనీ, నన్ను శానిటోరియంకి పంపించమనీ వాడితో చెప్పింది. వాడు వినలేదు. 'నా బొందిలో ప్రాణ ముండగా మా నాన్నని ఎక్కడికీ పంపను. ఆయన నా దగ్గరే ఉంటారు నీకిది ఇష్టం లేకపోతే నిశ్చింతగా మీ ఇంటికి వెళ్లిపోవచ్చుని ఆ పిల్లని కసురుకున్నాడు. ఆ పిల్ల వెళ్లిపోయింది. వీడేమో సెలవు పెట్టి నా దగ్గర కూర్చుంటున్నాడు. జానీ.... ఇలా జరుగుతుందని నేనెప్పుడూ అనుకోలేదోయ్. నా కారణంగా ఇంత రగడా ? నేనంటే వాడికి పంచ ప్రాణాలు. వాడికి నేను తండ్రిని కానీ ఆ పిల్లకి నేనెవర్ని ? ఎవరో ముసలాయునికి సేవలు చేసి చావు తప్పించాలనే కోరిక ఆ పిల్ల కెందుకుండాలి? అవును మరి, ఆ అమ్మాయి కోరుకున్న జీవితం మరొకటి. ఇది మాత్రం కాదు. ఆమెకు సౌఖ్యం కావాలి, ఆదరణా అనురాగమూ కావాలి, జీవితంలో తీపి దనమూ కావాలి. అందరి ఆడపిల్లల్లా ఆ పిల్లకీ ఇలాటి కోరికలు ఉంటాయి మరి. ఇవేం మా వాడు పట్టించుకోడు. వాడికి కావలసింది నేను. ఇదంతా చూస్తూంటే— నాకు శిక్షలా కనిపిస్తుంది జానీ. ఇదేమీ లేకుండా ఈ పాడు ప్రాణం పోతే ఎంత బావుండును ?" అన్నారు కోటయ్య పంతులు భారంగా.

"ఈ కలలు శాశ్వతంకావు పంతులూ !"

"నేనూ ఆ ఆశతోనే బ్రతుకుతున్నాను. కానీ, ఒక్కోసారి ఇదంతా కేవలం భ్రమేనేమో, నన్ను నేను సమాధాన పరచుకునేందుకు నాకై నేను తయారు చేసుకున్న గాలి మూటేమో అని భయమేస్తుంది.... కాస్త... ఆ మందు అందుకో జానీ !" అన్నారు కోటయ్యపంతులు ఆయాసపడుతూ.

జానకిరామయ్యగారు మందు కలిపి కోటయ్య పంతులికిచ్చారు. ఆయన తాగారు. తర్వాత అన్నారు.

"అధికంగా మాటాడితే ఆయాసం, దడాను. ఏమీ మాటాడకుండా కూర్చుంటే తోచి చావదు. మన ఉద్యోగాలు మనల్ని అలా తయారు చేశాయి మరి,"

ఆ మాటకి జానకిరామయ్యగారు నవ్వేరు.

"అబ్బాయి నా మందుల కోసం చాలా ఖర్చు చేస్తున్నాడు. ఆ ఖర్చుని చూస్తూంటే నాకు జాలి కలుగుతోంది. మూడు రోజుల నా ముచ్చట కోసమే కదా ఈ ఖర్చంతా. నేనూ నా రోగమంటూ వాడి తలమీద ఎక్కి కూర్చోకపోతే ఈ డబ్బు కాస్త వెనకేసుకునే వాడుగదా ! ఛీ. వెధవ జన్మ. నిజం జానీ, ఒకడి మీద ఆధారపడి, వాడి నెత్తురు తాగుతూ బ్రతికే దానికంటే ఆత్మహత్య చేసుకోవటం చాలా మంచిది"

"పంతులూ !" ఆత్మహత్య పేరు వినగానే జానకిరామయ్యగారు ఉలిక్కి పడ్డారు.

"ఆ దరిద్రపు పేరెత్తకు, ఆ పని చేసేది పిరికి వెధవలూ, ఏమీ చాతకాని దద్దమ్మలూను" అన్నారు జానకిరామయ్య ఉద్రేకంగా.

"మరి నే నెవ్వడి ననుకుంటున్నావ్ ?"

"నిన్నునువ్వు తక్కువ చేసుకుని మాటాడొద్దు. నువ్వు మీ వాణ్ని కన్నావ్, పెంచావ్, పెద్దచేశావ్. వీటి వెనక నువ్వెన్నో త్యాగాలు చేశావ్. వీటికి ప్రతిఫలంగా వాడు నిన్ను కంటికి రెప్పలా ప్రాణప్రదంగా చూచుకోవాలి. కొడుకై పుట్టిన తర్వాత నీ ఋణం తీర్చుకోవాలి. ఇది ధర్మం. కాబట్టి ఈ విషయాలు అట్టే పట్టించుకో వద్దు"

కాల్గేట్‌తో నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి


రోజంతా దంతక్షయం కాకుండాకూడా కాపాడుకోండి!



ఎందుకంటె: ఒక్కసారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85% వరకు తొలగించును. కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే అపుచుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని దంత శాస్త్ర చరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియ చేయనంతలా శాస్త్ర పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది. ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమంతప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని సచేతనమైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లి పోతున్న ఆహారపు తునకలను తీసువేస్తుంది. పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోముకొనుటకు యిష్టపడతారు ఎందుకంటె చాల సేపు ఉండే దాని పిప్పర్‌మెంట్ వంటి రుచి అంటే వారికి ప్రీతి.

మీకు పొడరు కావాలంటే, ఈ లాభములన్నిటినీ మీరు కాల్గేట్ టూత్ పౌడరు ద్వారా పొందగలరు...ఒక డబ్బా వెలకు వస్తుంది.

కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటే
- నోటి దుర్వాసనను పోగొట్టును
- దంతక్షయమును నిరోధించును
- పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును



నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ ఇతర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు

కోటయ్య పంతులు పేలవంగా నవ్వేరు.

"ఈ ఇంటిది చేసుకున్నపాటి పుణ్యం నేను చేసుకోలేక పోయాను. పుణ్యవతి, ఏ బాదర బందీ లేకుండా నాకన్నా ముందే వెళ్ళిపోయింది. వంటరిగా, ఈ ప్రాయంలో నరక యాతన అనుభవిస్తున్నాను. ఇది ఏనాటి పాపమో మరి?" అన్నారు కోటయ్య పంతులు.

"ఈ స్థితిలో నేనేకాదు ఎవరైనా నీకు చెప్పేది చెప్పగలిగేది ఒక్కటే, మనసుని అదుపులో పెట్టుకో— సమస్యని భూతద్దంతో చూచి భయపడొద్దు. నీకు నేను చెప్తున్నట్టే రేపు నాకు మరొకాయన చెప్పక తప్పదు. జీవితంలో జరుగుతూన్న సర్వ సాధారణమైన విషయమిది పంతులూ! ఈ బ్రతుకూ, ఈ యాతనా, ఈ సంసారం, సకలమూ 'మాయ' అని వేదాంత పద్ధతిని సరిపెట్టుకుంటే చాలు. అదే మన శ్శాంతి" అన్నారు జానకిరామయ్య ఉద్వేగంగా.

కోటయ్యపంతులు జానకిరామయ్యగారి వైపు ఆశ్చర్యంగా చూశారు. ఆయన చెప్పిన దాంట్లో చాలా 'నిజం' ఉన్నదాయిరి.

* * *

శంకరం రాసిన 'చెదిరిన మనసులు' అనే నవలని వచ్చే సంచిక నుంచి ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు ఒక పత్రిక వాళ్ళు. ఈ ప్రకటనని నాలుగు సార్లు చదువుకుంది సుశీల.

అన్నయ్య కథలు బావుంటాయని ఇటు పత్రికల వాళ్ళూ అటు పాఠకులూ మెచ్చుకోడం తనకి తెలుసు. అన్నయ్యకి మంచి పేరున్నది.

అన్నయ్య రాసే కథల్లో వైవిధ్యం, ప్రాణం, వాస్తవికతా తప్పకుండా ఉంటాయి.

ప్రతి కథా మచ్చుతునకలా ఉంటుంది. వాడికింత చాకచక్యము, నేర్పూ ఎక్కడ్నుంచి వచ్చాయో మరి.

నిత్య జీవితంలో జరిగే సంఘటనలు చాలా మందికి తెలుసు. తెలిసిన దాన్ని పదిమందిలో చెప్పడం అందులో అందరికీ తెలియదు. అలా చెప్పడం తెలిసిన 'బహు కొద్ది' మంది చెప్పే విధానంలో కృత కృత్యు లవడం అంత తేలికైన పనీ కాదు.

కథలు రాయడమనే వ్యాపకాన్ని ఇలా భాగించి, ప్రతి అంశాన్నీ పరిశీలించి చూస్తే చిన్నన్నయ్య ఒక పద్ధతి కొచ్చినట్టు స్పష్టమవుతుంది. వాడు మంచి కథకుడు.

జీవితాన్ని అంటి పెట్టుకుని కథ నడుస్తుంది. అలాంటప్పుడు ఒక జీవితాన్ని కాయితంలో పెట్టి పది మందిచేత సభాష్ అనిపించుకోవడంలో అందరికీ చాత కొచ్చేదికాదు. అందుకే మనుషులందరూ కథకులనిపించుకోవడంలేదు. ఇది సుశీల ఉద్దేశ్యం! ఆ పిల్లకి అన్నయ్యలాటి కథకులపైన గౌరవభావం హెచ్చు.

బయట తలుపు చప్పుడవటం విని పుస్తకాన్ని మూసి తలుపు తీసింది. తనెదుట సుబ్బలక్ష్మి నవ్వుతూ నిలబడి ఉంది. అలాగే కన్నార్పకుండా చూస్తువుండి పోయింది సుశీల.

"ఏం పిల్లా! గుర్తు పట్టావా?" అడిగింది సుబ్బలక్ష్మి

"చాలా మారి పోయావోయ్ సుబ్బులూ!"

"మా ఇంటో వాళ్ళందరూ ఈ రోజు [illegible] ని ఏక గ్రీవంగా ఒప్పేసుకున్నారు."

"నీ మాటా మారింది. ఇంగ్లీషు ముక్కల్ని వాడుతున్నావ్. అవున్లే ఆఫీసరుగారి భార్యవాయె."

"చాల్లే వూరుకో.. అవును గానీ నీ యింటికి వచ్చినదాన్ని నన్నిలా వీధిలో నిలబెట్టి మాటాడటం ఏమైనా బావుందా?"

"సరి పోయింది. దెప్పి పొడవటం గూడా ప్రారంభించావూ" అన్నది సుశీల నవ్వుతూ.

ఇద్దరూ ఇంటోకొచ్చి కూర్చున్నారు.

"అవునూ.. ఎప్పుడే రావడం?" అడిగింది సుశీల.

"ఉదయం"

"ఏమిటో విశేషం. పుట్టింటి మీద బెంగ పోయిందేమిటి?"

"అదీ ఒక కారణమే అనుకో. శ్రీ వారు పక్కఊళ్ళో క్యేంప్ వెళ్లడం వల్ల, ఈ వారం రోజులూ నా ఒక్కర్తికీ ఏం తోచదని చెప్పి పుట్టింటికి వెళ్లడానికి పెర్మిషన్ ఇచ్చారు. మనం వచ్చాం. మళ్ళా వారం రోజుల్లో వెళ్లిపోతాం. ఆ.. ఇంట్లో మాస్టారు లేనట్టుందే."

"ఇప్పుడే అలా బయటికి వెళ్లారు."

"మాస్టారు కులాసానా?"

"ఈ మధ్య మాత్రం కాస్త సుస్తీ చేసింది."

"అన్నట్టు నువ్వెప్పుడోయ్ మాకు పప్పు అన్నం పెట్టేది?"

సుశీల సిగ్గుపడిపోయి తల వంచేసుకుంది.

"ఈ సిగ్గంతకాలంలే .... ఆ మూడుముళ్ళూ పడిన తర్వాత—"

"అబ్బ.... వూరుకోవే నీకో నమస్కారం పెడతాను."

"కాదు. నేను చాలా సీరియస్‌గా అడుగుతున్నాను. ఏమైనా సంబంధాలు చూస్తున్నారా?"

". . . . . . ."

"నిన్నడుగుతే నువ్వేం చెప్తావ్. సూటిగా మాస్టార్నే అడిగేస్తాను. నా తోటిపిల్ల, ఇంకా ఎన్నాళ్లని—"

"ఆ కబుర్లకేం గాని మీ ఊరి విషయాలు చెపుతూ?"

"చెప్పమంటావా? గోదావరి జిల్లాలో ఏలూరుంది. ఏలూరులో దోమలకీ, నల్లులకీ"

"చాలా మాటలు నేర్చావు సుబ్బులూ." అన్నది సుశీల ఆశ్చర్యపోతూ.

"అయ్యో ఖర్మ. ఇంత మాత్రానికే ఇంత పెద్ద కామెంటా"

"అది కాదే.. నీకు పెళ్లికాక మునుపు పట్టి బుద్ధావతారంలా అసలు నోరు విప్పేదానివి కావు."

"ఇప్పుడు వడావడా వాగడం నేర్చుకున్నా!"

"అవును."

"చాల్లే ఎవరైనా వింటే నవ్వగలరు. ఇది ఈ మధ్యలో అబ్బిన గుణం కాదు. మొదట్నుంచీ నా పద్ధతి అంతే. నువ్వు గమనించ లేకపోతె వాదా తప్పు?"

"ఎలా ఉంది మీ సంసారం?"

"బ్రహ్మాండంగా ఉంది. అమ్మా నాన్నని విడిచి అంత దూరంలో ఉన్నాననే గాని, అన్ని విధాలా హాయిగా ఉంది చాలా."

". . . . ."

"ఇక్కడే మరొక విషయం సుశీలా! ఆడపుట్టుక అధ్వాన్నమని జవాబేమిటంటే— ఆడ పుట్టుకా మగపుట్టుకా అని ఖేదం చేసి చెప్పక మందులట, ఏ పుట్టుకైనా, అనుభవించాలంటే అదృష్టముండాలి అని. గత జన్మలో మనం చేసుకున్న పుణ్యం కొద్దీ ఈ జన్మలో సుఖదుఃఖాలూ వెలుగునీడలూ ఉంటాయనీ అంటాను."

"వేదాంతమా ఇది?"

"ఏ పేరుపెట్టి పిలిచినా నాకు అభ్యంతరం లేదు. కాని నా నమ్మకం నాది."

"నిజం, నువ్వు చాలా మారి పోయావు."

"ఇందులో మా శ్రీవారి ప్రభావమేమీ లేదని మరొకసారి హెచ్చరిస్తున్నాను." అన్నది సుబ్బలక్ష్మి నవ్వుతో.

"మనం కలిసి చదువుకున్నాం. మొన్న మొన్నటి వరకూ గచ్చంగాయలూ, గవ్వలూ, వైకుంఠపాళీ ఆడుకున్నాం. అప్పట్లో నువ్వింత మాటకారివి కానే కావు సుబ్బులూ!"

"ఇదేమిటే బాబూ! మరి ఈ మార్పుకి కారణం ఏమిటో పోనీ నువ్వే చెప్పరాదూ?"


"అదే నాకు బోధపడటంలేదు."

"ఓసి పిచ్చిపిల్లా! మనం ఎదుగుతూన్న మాట మరిచిపోతున్నావ్ లాగుంది. అప్పట్లో బొమ్మలాటలే మనకి జీవితం. ఇప్పుడు జీవితం సెంట్ పర్సెంట్ లైఫ్. కాబట్టి, ఇంకా బొమ్మలాట జీవితం తాలూకు అభిప్రాయాలూ అవీ అన్నీ వదిలి పెట్టేయాలి మరి. అలాంటప్పుడు, మనమూ, మన మాటతీరూ తప్పని సరిగా మారి తీరుతాయి గదా.

సుశీల కళ్ళింతవి చేసుకుని సుబ్బలక్ష్మి వైపు చూస్తుండి పోయింది. సుబ్బలక్ష్మిలో ఇంతటి ఆలోచనలున్నాయని తెలియగానే సుశీల ఆశ్చర్యపోక తప్పిందికాదు.

"లోపలికి రావచ్చా అని అడుగుతేనే గాని ఇంట్లో కాలు పెట్టనిచ్చావ్‌గాదు. ఇప్పుడు కాఫీ కావాలని అడుగుతేనే గాని ఇవ్వవన్న మాట. ఏం

45 వ పేజీ చూడండి



'ఇంతకీ మీ అమ్మాయి పాడుతుందా? వాయిస్తుందా?'

'సలక్షణంగా రేడియో వేస్తుంది! ఏ స్టేషన్ పెట్టమన్నా క్షణంలో పెడుతుంది! అది పాడయితే బాగుచేస్తుంది!'

స్పర్ధ

చంద్రమౌళి

"ఆఁ—వత్తు" అన్నాడు చక్రవర్తి. కళ్లద్దాలు సరిచేసుకుంటూ—సరిచేసుకుని కేష్‌బాక్సులో నుంచి పైసలు తీసి లెక్కపెడుతూ ఆగమయ్య వంక చూచాడు. అప్పటి కప్పుడే ఆగమయ్య తన ఎడం చేతి బొటనవ్రేలు స్టాంప్‌పాడ్ మీద వత్తి ఎబ్బెట్టెయ్యడానికి బదులు నిక్కరు జేబులోంచి అర్థరూపాయ కలం తీసి పది పైసల చిళ్లమీద అది చిరిగిపోయేలాగ సంతకలు పెట్టడం పూర్తయిపోయి చక్రవర్తి చేతివంక చూస్తూ నిలబడ్డాడు. చక్రవర్తి నాలుగు కళ్లు ఆశ్చర్యంతో ఇంతకింతయి పోయినై "ఏమిటీ ? ఇదెప్పటినుంచి?" అని తన ఆశ్చర్యాన్ని ప్రకటించుకుని ఆగమయ్య గొణిగిన ఏదో సమాధానాన్ని వినీ వినిపించుకోకుండా మళ్లీ పైసలు లెక్కబెట్టి 'ఊ—ఎంచుకో' అన్నాడు. ఆగమయ్య పైసలు తీసుకుని ఎప్పుడు మాదిరిగా ఆరా అడగకుండా వెళ్లిపోతుంటే చక్రవర్తి తన కళ్లనే నమ్మలేకపోయాడు. అవును మరి—ఆగమయ్యను చక్రవర్తి ఇది క్రొత్తగా తెలుసుకోవటమా ?—అప్పటికే అయిదేళ్లయింది—కాని ......

ఐదేళ్ళ క్రితం ఈడ కార్ఖానా 'షురూ' చేసినప్పుడు మొట్టమొదటగా చేరిన కూలీ పోచయ్య. వయసు మీద పడినా కులవృత్తి మానుకొని కూలిపనికే దిగినాడు—అతను రాబోయే రోజులను గురించి ఎంతగానో అనుకున్నాడు. అప్పటికి చక్రవర్తి ఇంకా చేరలేదు. పెద్ద దొర వచ్చి కార్ఖానా 'షురూ' చేయించినాక చేతికొచ్చిన పోరడు తిరుగుతుండడని—పోచయ్య—ఆగమయ్యసేత పెద్ద దొరకాల్మొక్కించి ఈడ కొలువు కుంచినడు. బొడ్డూడని పోరడు ఏం చేస్తడని దొర అడుగనూ లేదు, తాన చెప్పనూ లేదు రోజులు గడుస్తున్నకొద్దీ కార్ఖానాలో పని పెరిగి యింతకిందరుమంది చేరే రోజుకు తన మనిసని చక్రవర్తిని తీసుకొచ్చి రోజువారీ పనులు అప్పజెప్పాడు. పెద్ద దొర పైసలు మాత్రం తను చూసుకుంటూ వచ్చాడు. చిల్లరపనులన్నీ చక్రవర్తే చేసుకుపోతుండేవాడు. అదేమనిగాని, ఇదేమనిగాని చక్రవర్తిని పెద్ద దొర అడిగిందీ లేదు. పోచయ్య మొదలు ఆగమయ్య వరకు ఏదొచ్చినా ఏది రాకపోయినా తీర్పుకూ, ఓర్పుకూ చిన్న దొరకాడికి రావాల్సిందే. అదివరకు మడిసి సంచారం లేని నేల మీనకు సొరగమె దిగివచ్చినట్టనిపించింది. కులవృత్తిలో పూట గడవని రోజులు పోచయ్య ఎప్పుడో మరచిపోయాడు. ఆ వృత్తి ఆగమయ్య పాలిట పడనందుకు సంతోషించని దినం మటుకు లేదు. పనిసేచే కూలీల వయస్సుతో బాటు కార్ఖానా కూడా పెద్దదైంది. ఒకరోజు పెద్ద దొర అజమాయిషీలో పెద్ద పెద్ద మరలు దిగినై. ఆరోజు రోజంతా కూలీలంతా వింతగా ఎగబడి చూసినరు ఆటిని, ఆ మరలు ఎందుకో, ఏ పనికో ఒకరికి అంతుబట్టలేదు. ఆటికి యేనకుయే లయినయ్యనీ యితాయిత్ నుంచి ఒడ దిగి సీథా వచ్చినయ్యనీ—ఆడినోట యీడుగా యున్నారు అంతా. ఆగమయ్యకు ఆరోజు పనిసెయ్య మనసుకాలేదు. ఆ మరలవంక వీలు దొరికినప్పుడల్లా చూత్తూ ఏదో ఆలోచనలతో సతమత మయ్యాడు.

కొద్ది రోజుల తరువాత ఎవరో కొత్తమంది వచ్చి చేరినారు పనిలో. ఆళ్ళు కొత్త మరలు బిగించటం 'షురూ' చేసినరు. పాతోళ్ళు యింత యింతగా సూడబోతే గదిమినట్టు సూసినరు. అంత దూరాన పాతోళ్లను సూసి యిక—యికలు పకపకలు పోతే—పాతోళ్లకు కారం రాసినట్టయింది. ఆగమయ్య మనసులో ఉత్సాహం తగ్గలేదు. ఆళ్ల లెక్కేంది తనకి, బిగించినాక ఆళ్లు పోతారు.

ఒకనాడు ఆగమయ్య ఆళ్లకాడ నిల్చుని ఏదో మాటలాడబోతే చూచి—చూచి "పోరా" అన్నారు కొత్తోళ్లు. ఆగమయ్యకు రోసం పొంగుకొచ్చింది. ఆడెవరు తనని "పోరా" అనేందుకు "నీ పని నువ్వు సూసుకోరాదురా" — అన్నాడు. గంతే — ఆళ్లలో ఓడొచ్చి గట్టిగా నూకినడు. ఆగమయ్య తుళ్లిపడబోయి— తప్పుకు నేలమీద తుపుక్కు మన్నాడు. ఆళ్లు కొరకొర సూసినరు. ఆగమయ్య మనసు కొత్త మరలు సూడాలనీ ఆటి పని తెలుసుకోవాలనీ రెపరెప లాడింది. ఆళ్లేనా మొగసిరి గలోళ్లు—అనే రోషమూ లెగిసింది. తన ఎనకాల జేరినోళ్లు ఆళ్లు ఆళ్ల రుబాబు లేంటి. పెద్ద దొరతో సెప్పాలి. తనకు పని యిమ్మని—యీ పని తను చేత్తాడని.

రానురానూ కొత్తోళ్లమీద—పాత కూలీల మనసు విరిగిపోయింది. ఆళ్లొచ్చినప్పుడు పాతోళ్లు ఎంత కలుపుగోలుగా ఉండా లనుకున్నారో—అదంతా వృధా అయిపోయింది. పాతోళ్లను దగ్గరకు రానీలేదు. కొత్తోళ్లు. మరలు బిగించిపోతా రనుకున్నవాళ్లు—యీడే స్థిరపడిపోయినారు. ఉంటే ఉన్నారు. ఈ రీవేంది ? 'యీరుబాబులు' ఈడ సాగిసిస్తమా? ఉంటే మనలో ఒకళ్లుగా ఉండాలి. గంతే—మన కన్న ఆళ్ల గొప్పేంది ? ముందునుంచి ఉన్నోళ్లం మనం మన ఎనకే ఆళ్లు అని రోషం పెనేసుకుంది.

ఆగమయ్య అగ్గి రేపితే పోచయ్యలాంటి పెద్దలు—ఊకోండసె, పోరగాళ్లు మీకేం తెలుసు ? పెద్ద దొర ఉండె, చిన్న దొర ఉండె, మనకేంది ?—అని ఊరడించేవాళ్లు. కాని నెల తిరిగి—మరలు చేతికొచ్చి—పాతోళ్లకు బరువు పనే మిగిలిపోయినప్పుడు కొత్తోళ్లకు 'మాత్' అందించే పని 'బేఇమాన్' గా తోచింది పాతోళ్లకు— మానని గాయం మళ్లా లేచింది. తనఖా—కాడ, పైసలు ఎంచుకునే అప్పుడు—కొత్తోళ్ల లెక్క చూచి—పాతోళ్ల మనసు 'సెనం' లెక్క అయింది. తమని చూసి యికిలిస్తూ బయటికి నడుస్తున్న కొత్తోళ్లని చూసి అటో—యిటో తేలాలి—అని నలుగురూ కూడబలుక్కుని ముందడు గేయబోయి—"ఇదుగో పోచయ్య మామ ! నువ్వు పెద్దమడిసివి. ఇప్పటిదనక నీ పెద్దతనం ఉంచినావ్. పోయి పెద్ద దొరని కలిసి అయిసా — పైసా చేయి.... యీ బేయిమానీ—యిగ సాగనీకు" అన్నారు. జరిగే పద్ధతి పోచయ్యకు నచ్చలేదు. ఇన్నేళ్ల కొలువులో ఒక్కనాడు పెద్ద దొర ఎదుట నిలబడి తలెత్తి మాట్లాడింది లేదు. ఇగ యీ పొద్దు మరి—అందరూ ఆశతో తనవంకే చూస్తున్నారు—"ఏంది పెద్దమడిసీ—ఏంది—ఆలోసిస్తుండవ్" అన్నాడు భూమయ్య. ఆగమయ్య కళ్లు యింతలింతలు సేసుకు సూసినడు— పోచయ్య మాట్లాడలేదు. పెద్ద దొర కారు హారను మ్రోగి—బుర్రుమని బయటకి వెళ్లిపోయింది.

రెండు రోజులు ఆలోచించివాక "తను పెద్దదొర కాడికి పోనన్నడు" ఖండితంగా పోచయ్య. ఆడితో నలుగు రైదుగురు దిగజారిపోయినరు. ఆగమయ్య ఆగలేదు. ఉడుకు రగతం ఉరకలేయించింది. "ఇంత దాని కిన్ని దివాలు ఆలోసించినవు గదయ్యా—" అన్నాడు. ఉక్రోషంగా "పోనీ నేనే—పోయి అడుగుత తప్పేముడుగత — ఆయన బువ్వ తింటున్నం. ఆయన బిడ్డలాటోళ్లం కావా ? కట్టసుకాలు ఆయనకి కాక ఎవళ్లకి సెప్పుకుంటాం. అచ్చే—నాతోని రండి" అన్నాడు ఆగమయ్య.

కాళ్ల ఎనిక కాళ్లు సాగినై. పెద్ద దొర 'కమర'లో 'బిజిలీ' చమక్ మన్నది. గేటుకాడ 'బోయి' రుకాయించినడు. "నీ దేందిరా—పోయి లోన అరుసుకురా" అన్నాడు ఆగమయ్య. 'బోయి' పోయివచ్చి తలుపు తీసినడు. "ఏరా—ఆగమయ్యా" అన్నాడు పెద్ద దొర. పైన పంఖా తిరుగుతున్నది. ఐనా ఆగమయ్య అంగీ చెమటతో తడిసినాది పెయ్యిలోంచి సెగలు సెగలుగా రేగిన ఆవేశం రగతాన్ని కాగబెడుతున్నది. పెయ్యి ఎనిక్కి నడవమంటే మనసు ముందుకు నడవమంటున్నది. ఎదురుగా ఏనుగంత మనిషి పెద్దదొర. ఆగమయ్యకు ఏమి అడగాలో—ఏ మడుగ కూడదో తోచలేదు. "దొరా—నీ బానిసోళ్లం. ఇది అన్నాయం దొరా—ఇది అన్నాయం. ఇన్ని దినాలుగా నీ కాళ్లకాడ బతికినోళ్లం" అన్నాడు. ఆగమయ్య రొప్పుతూ — పెద్ద దొర ఆశ్చర్యంగా చూచి "ఏమిటి నువ్వనేది ?" అన్నాడు. "అదే అదే—ఆ కొత్తోళ్లు" ఆగమయ్యకు మాటసాగలేదు. మనసుకన్న వేగంగా ఉద్వేగం పరుగెడుతున్నది. ఐనా బెరుకు బెరుకుగా చూచాడు. ఆలోచన ఒక్కసారి స్థంభించిపోయినట్టయింది. వెనకాతల తలుపు కివతల కాళ్ల త్రొక్కిడి. ఆగమయ్య నిలవదొక్కుకుని అన్నాడు. "ఆళ్ల గొప్పేంది దొరా ? ఆళ్లకన్న ముందునుండీ నీ కాళ్లకాడున్నాం దొరా—నీ బానిసోళ్లం— మమ్మల్ని 'బేయిమాన్' చెయ్యొద్దు దొరా."

పెద్ద దొర సిగరెట్టుపొగ పంఖా మీది వినురుతూ ఆగమయ్య వంక చూడు.

పెద్ద దొర ఏదో అంటాడని ఆగమయ్య ఒక క్షణం ఆగాడు. పెద్ద దొర ఆగమయ్య వంక చూస్తున్నాడు. అతనేమంటాడోనని. ఆగమయ్యకు వేశం జారిపోబోయింది. దాన్ని కూడ గట్టుకొని "అదికాదు దొరా—ఆళ్లకంత తనఖాలేంటి ? ఆ ఆళ్


ఏంటి ? వాళ్ళన్నీ అల్లా గొప్పేంటి దొరా ?'' అన్నాడు.

ఇప్పుడు పెద్దదొర చూపులు అగమయ్య మీద నిల్చినై. సిగరెట్టు ఒక పీల్పు పీల్చి 'యాష్ ట్రేలో' పడవేస్తూ ''ఇది నీకు పుట్టిన బుద్ధేనా?'' వాళ్ళ కొచ్చిన పనిలో వందోవంతు వచ్చా నీకు ? వాళ్ళు మెషిన్లు నడపగలరు. చెడిపోతే బాగు చేస్తారు. అందుకనే ....'' అగమయ్య ఆవేశం వరదనీరైంది. ''అళ్ళేనా మొనగాళ్ళు. అవని మాకిస్తే మేం చేస్తాం దొరా—నీ కాళ్ళకాడ ఉంటాం. నీతోబాటే మేమూ పెరగాలి—కాని—'' తను చెప్పేది వినకుండా అగమయ్య అడ్డు రావడంతో పెద్ద దొర చిరాకు పడ్డాడు.

''ఏమిటి నువ్వనేది ? నీ ఇష్టమొచ్చినట్లు వాగుతావ్ ? నౌఖరీ యిచ్చినందుకు సంతోషించు— మెషిన్లు నడుపుతారు—మెషిన్లు—యా మొఖమే —వాళ్ళు సీటమీద అదివరకు మంచి పనిచేస్తున్న వాళ్ళు. పని తెలిసినవాళ్ళు. అవి నీ చేతికిస్తే ఏమన్నా ఉందా ? ఇకముందెప్పుడూ ఇలా నా దగ్గ రకు రాకు—తెలిసిందా ?'' అని బెల్ కొట్టాడు దొర. అగమయ్య ముఖం నిండా చెమట తుడుచు కుని బయటకు వచ్చాడు. బయటకు వస్తూనే అవమానంతో తల వేడెక్కిపోయింది. లోపలికి వెళ్ళినప్పుడు ఎంత ఆశతో వెళ్ళాడో ఆ ఆశంతా రోషంగా మారిపోయినట్లయింది. తనలో తప్పేమీ లేకుండా ఈ మాటలు పడటం అతని మనసుకు కష్టం కలిగించింది. వేడి రక్తం పొంగులువారింది. కసి—ఎక్కడలేని కసి—ఎన్నడూ ఎగగని కసి. ముండ్ల పొదలాంటి కసి. అగమయ్య—కళ్ళెత్తి ఎవరివంకా చూడలేదు. వెనకనుంచి తనని పిలుస్తున్న చక్ర వర్తి మాటైనా వినిపించుకోకుండా పిచ్చివాడులా నడిచి బయటకు వెళ్ళిపోయాడు.

ఊరంతా తిరిగి రాత్రి పొద్దుపోయి ఇంటికి వచ్చాడు. అగమయ్య మనసంతా ఏమిటోగా ఉంది. ఏ ఆలోచనా పాలుపోవటంలేదు. ముందు ఏమి చేయాలో తోచటంలేదు. రోజూ యీపాటికి బువ్వకు గునిసే అగమయ్య—ఈపొద్దు లేవలేదు. పోచయ్య ఎన్నెట్లో గుడిసెముందు నులకమంచం మీన కూర్చున్నవాడు కాస్త కొడుకు దగ్గరకు వచ్చి అన్నాడు.

''మనం బానిసోళ్ళం. రోషపడితే ఉపాశ గడు స్తుందా—? లే— లెగిచి— బువ్వ తిను— తిన్నదే దక్కుడు— వూరిమీన అలిగి అలిని తగిలేస్తే నేమాయే—సెప్పింది యినక పెడి పోతివి. ఆ దొరకాళ్ళకాడ బతకాల్సి నోళ్ళం మనం — బువ్వపెట్టే నోడే బగమంతుడు—'' ''అయితే నేమాయే—అయన బిడ్డలాంటోణ్ణి కానా ? ఉన్నవాణ్ణి వదులు కొని పొక్కున్నట్లు— మన్ని కాదని—'' తండ్రిమాటలకు త్రాసుపాములాగా లెగసినడు. పోచయ్యకొడుకును, అడి మానానికి ఆడి వొదిలి— అడివంక చూసూ ఉండిపోయినడు.



స్పర్థ

అగమయ్య ముద్ద తినలేదు. పచ్చడబ్బాన అన్నీ గసురుకున్నాడు. మనసు సెగలు గక్కుతున్నది. ఛీ—ఈ బాడఖోవు పనికిపోరాదు. పోతే మానమేది? ఎక్కడలేని తుస్కారమూ ఆగమయ్యకు కలిగింది. వెన్నెల, చల్లబరచటాని కన్నట్లు మంచు కురుస్తున్నది. ఆ వెన్నెట్లో చీకటిని వెతుక్కోవటానికి ప్రయత్నం చేస్తున్నాడు. అగమయ్య అతని మనసులోని చీకటి రేగుతున్న నిప్పురవ్వలు వొకసారి వెలిగి ఆరిపోతున్నది. ఆ చీకటికి జోడుగా బయట చీకటిని వెతుక్కుంటున్నాడు అతను. ఒక చెంప ఆకలి వేస్తున్నది. ఒకచెంప అభిమానం ములుకులా పొడుస్తున్నది. ఉన్న ఫళాన కొత్తోళ్లని కొరుక్కు తినాలనిపించింది. మెషిన్లు నడిపే కుడిచేతి వేళ్లను నరికి ముక్కలు, ముక్కలు చేయాలనిపించింది. వాళ్లు తన ఎదుట లేక పోవటం చూచి చిరాకనిపించింది. దగ్గరగా ఉన్న పెంపుడుకుక్కని కసిగా కాలితో తన్నాడు. ఇన్నాళ్లు అయ్య ఎదుట సుట్ట తాగని మడిసి ఆడున్నాడన్న గేనమే లేక, సుట్ట సుట్టు, నిప్పేసి, సుట్ట పండు కొనతో కొరికి తుపుక్కున నేలమీద వూశాడు. పోచయ్య కొడుకువంక చూసి తప్పుకుని లోనకు బోయాడు. ఆగమయ్యను ఆలోశనలు ఏటకుక్కల్లా తరుముతూనై వ. కితం క్షణపు ఆవేశం తగ్గిపోయి ఆళ్ల దేమిటో తప్పు—అళ్లని తోలుకొచ్చినాళ్ల ననాలి గాని. అయినా ఆళ్లంత 'రుబాబులు' సేయకూడదులేవయ్యా—మనసులో జగడ వొతూనే ఉంది. ఆగమయ్యకు నిద్ర పట్టనే లేదు.

పొద్దున్నే కొడుకేదో ప్రళయం తెస్తాడను కొన్న పోచయ్య తనకన్నా ముందు లేచి రోజుకన్నా జల్దీ బయలెల్లిన ఆగమయ్యను చూస్తూ ఉండి పోయాడు. ఆగమయ్య సూటిగా కార్ఖానాకు వచ్చాడు. అప్పటికింకా ఎవరూ రాలేదు. చిన్నదొర మటుకు ఏవో లెక్కలు సూసుకుంటూ కూసుం డాడు. ఆగమయ్య మామూలుగానే నవ్వుతూ చక్రవర్తికి దణ్ణంపెట్టాడు. చక్రవర్తి ఏదో అడుగబోయాడు. ఆగమయ్య మాట జారనీలేదు. ఆరోజు ఆగమయ్యలో క్రిందటిరోజు ఉ! రేగం చూడని కూలీలు "పైస లున్నాల్లు—ఎన్నేసాలేసినా సాగుతుంది. ఆగమయ్య రోసానికి బోతే—బొక్కలు బయడ బడతై" అన్నారు. ఆగమయ్య ఏమీ అన లేదు. నవ్వి వూరుకున్నాడు. కొత్తోళ్లతో కూడా కల్పించుకు మాట్లాడాడు. ఆళ్ళ యినుక్కున్నా నవ్వుకుని బయటకు వచ్చాడు.

తీరని కోరికల్లా రోజులు వెనకబడినై. ఉండుండి ఆగమయ్య మనస్సులోని పుండు రేగుతూనే ఉంది. కొత్తోళ్లని చూస్తుంటే తమకి జరిగినది అన్యాయ మనిపించేది. పెద్ద దొర చేసిన అవమానం ఆగ మయ్య మరిచిపోలేకపోయాడు. ఎన్నో తడవలు కొలువు మానేద్దా మనేదాకా వచ్చాడు. కాని, గుండె దడదడ లాడేది. ఎప్పుడూ ఏదో ఆలోసిస్తూండేవాడు. రాత్రిళ్ళు నిద్రపోకుండా మబ్బుల వంక చూస్తూ ఎంతోసేపు మెళుకువగా ఉండేవాడు ఇప్పుడు అదివరకటిలా కార్ఖానా వదలగానే సూటిగా ఇంటికి రావంలేదు. ఎక్కడెక్కడ. తిరుగుతాడో—ఎప్పడో పొద్దుపోయి వచ్చేవాడు రానురాను పైసలు కూడా ఇంటికాడ తక్కువిస్తూ వచ్చేడు. అనేక దఫాలు పోచయ్య కలుగ జేసుకుని పలుకరించబోయేవాడు. ఆగమయ్య జారనిచ్చేవాడు కాదు. పోచయ్య ఏదైనా అడిగినా జవాబు చెప్పేవాడు కాదు. విలదీసి అడుగుతే గసురుకొనేవాడు. సరిగా చెప్పేవాడు కాదు. ఎవల్లతోటే మునుపులా మాట్లాడటంలేదు. ఎప్పడూ ఏదో ఆలోసిస్తూండేవాడు. రాత్రిపూట అందరూ నిద్రపోయినాక దివ్వె వెలిగించిగునుస్తూ గునుస్తూ ఏదో చదవబోయేవాడు.


ఒకరోజు పొద్దున ఆలస్యంగా వచ్చిన పెద్ద "చక్రవర్తి చూడు— ఆగమయ్య దేనికో వచ్చాడు." అంటుంటేచక్రవర్తి కళ్లజోడు సరిచేసుకుని— "మీ కోసమే వచ్చాడు" అన్నాడు. పెద్ద దొర అనుమానంగా ఆగమయ్య వంక చూస్తూ 'కమర' లోనికి పోతే, ఆగమయ్య ఆయన ఎనకనే లోపట్కు పోయాడు.

పెద్దదొర 'కమర' అదివరకటు 'కమర' కాదు. పరుపులున్న కుర్చీలు, ఫాన్‌లు తీసి, ఆటికి బదులు 'ఏర్‌కండిషన్' ఉంది. ఆగమయ్య మారిపోయిన 'కమర' వంక ఎగాదిగా సూసినడు. పెద్దదొర ఆగమయ్య వంక కొరకొర సూసి—"ఏమి కావాలి?" అన్నాడు. ఆగమయ్యకు రెండు సంవత్సరాలక్రితం తను పెద్ద దొర కమర లోకి వచ్చినరోజు గుర్తుకు వచ్చింది. ఇన్నాళ్ళు మనస్సులో రేగుతున్న బాధ పరవళ్ళు తొక్కుతున్నది. ఇన్నాళ్ళకి తన కోరిక తీరింది. ఇప్పుడు తన ఎదుట పెద్ద దొర ఉన్నాడు. "ఏమి కావాలి ?" అంటున్నడు. ఏమీ అక్కర్లేదని ఎంత కఠినంగా చెప్పగలడో అంత కఠినంగా చెప్పాలి. ఇప్పుడు పగ తీర్చుకోవాలి. ఇదే అదను. ఇక దొరకదు. పెద్దదొర ఆగమయ్య వంక చూస్తున్నాడు. మాట్లాడని ఆగమయ్య మనసులోని ఆలోచన లేమిటో గుర్తించలేక చూస్తున్నాడు. ఆగమయ్య ఒక్కసారి నిశ్చయం చేసుకున్నవాడిలా "నే నీ కొలువు మానుకుంటాను దొరా"—అన్నాడు.

పెద్ద దొర ఆశ్చర్యపడి కళ్లు పెద్దవిచేసి—సిగరెట్టు వెలిగించి "ఉ" అన్నాడు. పెద్ద దొర ఏదో అడుగుతాడని అనుకున్న ఆగమయ్య నిరుత్సాహ పడ్డాడు. నిరుత్సాహపడి "నేను—వెల్డరు ట్రయినింగయిన దొర. ఇదుగో సర్టిఫికెట్టు" జేబులోంచి సర్టిఫికెట్టు తీసాడు ఆగమయ్య. పెద్దదొర యాంత్రికంగా ఆ సర్టిఫికెట్టు చేతులోకి తీసుకుని పైనుంచి క్రిందకు చూచాడు. ఏదో వర్కుషాపులో సాయంత్రంపూట పని నేర్చుకున్న సర్టిఫికెట్టది. ఆయన కళ్లు నమ్మలేనట్లుగా చూచాయి. "ఇదంతా ఎప్పుడు నేర్చుకున్నావోయ్' అన్నాడు పెద్ద దొర. ఆగమయ్య ఛాతి రెండంగుళాలు పెరిగింది. తప్పిపోయిన అదృష్టం తిరిగి వచ్చిన ట్లనిపించింది. "అనాడు—మరలు నడపటం నాకు రాదన్నావు గదా—దొరా—ఇప్పుడు చెప్పు—ఆళ్ల గొప్పేంది ? నాకు మరలుచేసే కంపెనీలోన కొలువు దొరికింది. నేను కొలువు మానేస్తాను" అన్నాడు ఆగమయ్య. పెద్ద దొర "అసాధ్యుడివే—ఆ నౌకరీ నేనే యిచ్చేవాడినిగా !" అన్నాడు. ఆగమయ్య తల వంచుకుని "నీ బాణిసోణ్ణి దొరా—కాని—నాకు శలవిప్పించు" అన్నాడు దణ్ణంపెట్టి వెనక్కు తిరుగుతూ.

పెద్ద దొర 'కమర' లోనుంచి బయటకు రాగానే చక్రవర్తి పిలిచాడు ఆగమయ్యను. ఆగమయ్య పైసలు తీసుకుని—పది పైసల స్టాంపు మీద ఇంగ్లీషులో సంతకం పెడుతూంటే మొట్ట మొదటిసారి ఆగమయ్య చేసిన సంతకం గుర్తుకొచ్చింది చక్రవర్తికి. అప్పుడు ఆగమయ్యలో ఇంత పగ—బుసలుకొట్టే పగ ఉన్నదని చక్రవర్తి గుర్తించలేదు. "పెద్ద దొర ఏమన్నాడోయ్—ఆగమయ్య" అన్నాడు చక్రవర్తి.

"అదేమిటి దొరా అట్ట పిలుస్తున్నావ్ క్రొత్తగా ఆయన మీన గాని, నీ మీన గాని నాకేం లేదు దొర" అన్నాడు. పెద్ద దొర 'కమర' వైపు చూస్తూ ఆగమయ్య. "అదేమిటి, పిచ్చివాడా? అన్నా డాయన ఆమాట అనకపోతే ఈనాటికి ఇంతవాడి వయ్యేవాడివా? ఆ రోసమే లేకపోతే ఎక్కడున్నవాడివి—అక్కడే ఉండేవాడివి" అన్నాడు చక్రవర్తి, కళ్లజోడు చొక్కా అంచుతో తుడుచుకుంటూ. ★




ఆమె రూపవతి... ఆమె పాండ్స్‌ను వాడుతుంది
FOUNDATION
POND'S
Vanishing
Cream
మృదువైన, యవ్వనవంతమైన ముఖ చర్మమునకు
పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ వాడండి—
అది జిగురుగా లేకుండా దివ్యముగా ఉంటుంది!
పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మీ ముఖమును మృదువుగా మరియు మనోహరముగా చేస్తుంది ... ముఖముమీద ఉన్న నల్లని కాయలను మరియు చిన్న చిన్న కళంకములను పోగొట్టుకొనుటకు సహాయ పడుతుంది. పౌడరును అద్దుకొనే ముందు రాసుకొనుటకు అది దివ్యముగా ఉంటుంది! నలుగురిలోనూ ఆకర్షణీయముగా కనపడుటకు పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ ఫేస్ పౌడరును వాడండి. అది మీ చర్మపు రంగులో కలిసిపోతుంది. ఏకరీతిగా అంటుకొంటుంది మరియు చిన్న చిన్న లోపములను కప్పుతుంది.
పాండ్స్ కోల్డ్ క్రీమ్
POND'S
ప్రతి రాత్రి. పాండ్స్ కోల్డ్ క్రీమ్‌ను ముఖముమీద, మెడ చుట్టూ రాయండి. రెండు నిమిషముల తరువాత ఎక్కువగా అంటుకొన్న క్రీమ్‌ను తుడిచివేయండి. అది నీటితో తొలగిపోని, ముఖముమీది దుమ్మును మరియు పాత పౌడరు మొదలగు వాటిని తొలగిస్తుంది!
చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

గ్రహస్థితి

మిధునంలో రాహువు, వృశ్చికంలో సూర్యుడు, ధనస్సులో అంగారక బుధ శుక్ర కేతువులు, మకరంలో శని, మీనంలో గురువు, కర్కాటక సింహ కన్య తులలలో చంద్రుడు.



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

6-12-1963 శుక్రవారము మొదలు 12-12-1963 గురువారము వరకు

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రస్తుతం గొప్పదనం బాగుంటుంది. పది మందిలో కలిసి మెలసి గొప్పగా కనుపించే అవకాశం ఏర్పడుతుంది. మీపైన ఉన్నటువంటి బాధ్యతలను తలచుకొన్నప్పుడు మాత్రం కొంచెం ఆదుర్దా కలుగకపోదు. ఉద్యోగ ధర్మాలలో జాగ్రత్తగా ఉండటం అవసరం. శక్తికి మించిన సహాయ కార్యములకు పోవద్దు. నరముల దౌర్బల్యము, ఉష్ణాధిక్యత వల్ల బాధ కనుపిస్తుంది. చేతిలోని ధనం పూర్తి అయితే గాని మీ పనులు పూర్తి కావు. శుభ వార్తలు వింటారు. పాటివారిలో మన్నన, మర్యాద లభిస్తవి. ఇంతకు ముందు మిమ్మలను నిరుత్సాహ పరచిన కార్యక్రమాలు క్రమంగా అనుకూలిస్తవి. ఒక సమయంలో మాత్రం నిష్కర్షగా మాట్లాడలేక బాధపడవలసి వస్తుంది. 11, 12 తేదీలలో గౌరవము, శుభవార్తలు.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీరు శ్రమపడిన పనులకు ఉపయోగపడ గల సమయం. కుటుంబ విషయాలలో మీరు ఓర్పుగా ఉండటం అవసరం. వ్యవహార సందర్భాలలో ప్రస్తుతం చెప్పుకొన దగిన అనుకూలత గాని, ఉత్సాహం గాని కలుగదు. తలవని తలంపుగా ఖర్చుకు కారణాలు ఏర్పడుతవి. ముఖస్తుతి మాటలను నమ్మి పొరపాటు పడతారు. వృత్తి వ్యాపారాలలో మీ పనులు చల్లగాను, నిదానంగాను సాగుతవి. ఆదాయం మామూలుగా ఉంటుంది. బుద్ధి సూక్ష్మతతో యుక్తిగా యోచించి నెరవేర్చవలసిన పనులు ఎక్కువ. పిల్లల ఆరోగ్యం బాగుండదు. మీకు ఈ సమయంలో గణపతి పూజ, స్తోత్ర పారాయణము చాలా మంచిది. మనో ధైర్యము, కార్యసిద్ధి ప్రధము, సుఖలాభము ఉంటవి. శుభ కార్యములు ఫలిస్తవి.

మిధునం :

(మృగశిర 3, 4 పా., ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ప్రస్తుతం అక్కడక్కడ ప్రత్యర్థులు తటస్థపడుతు ఉంటారు. మీరు జోక్యం కలిగించుకొని ప్రయత్నిస్తే గాని ఏ కార్యము ముందుకు సాగదు. గౌరవము, ఆడంబరము బాగుంటవి. ముందుగా ధైర్యంచేసి ధనం వినియోగించవలసి ఉంటుంది. వ్యవహారాలలో మీ మాట అనుకూలిస్తుంది. స్తుంది. శుభ, ధర్మ కార్యాలు జరుగుతవి. కోర్టు

కచేరీలలో కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా కనుపించవు. తలవని తలంపుగా మనస్సులో చిక్కులను ఎదుర్కొన్నట్లుగా భయాందోళనలు ఏర్పడి తొలగిపోతవి. విశ్రాంతిగా ఉందా మనుకొన్నా అందుకు అవకాశం కనుపించదు. పాటివారిలో ప్రోత్సాహము, గౌరవము పెరుగుతవి. గుణ గణాలు తెలుసుకొనకుండా క్రొత్త స్నేహితులకు చనవు, అవకాశము ఈయవద్దు. 9, 10 తేదీలలో ధన లాభము, వృత్తిలో మంచి మార్పు.

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

వృత్తిలోను, కుటుంబంలోను కూడా మీరు తలపెట్టిన పనులు సంపూర్తి అవుతవి. పట్టు విడువకుండా వ్యవహారాలలో అంతమును కాపాడుకొంటారు. వివరం తెలియకుండా ఖర్చులు పెరుగుతవి. వినోద కార్యక్రమాలతో కాలం జరుగుతుంది. సాధారణముగా బంధు మిత్రుల మాటలను పట్టించుకొనకుండా ఉండటం అవసరం. ఈ సమయంలో అప్పులు పెరగకుండా జాగ్రత్తపడండి. విద్యా వినోద విషయాలలో ఉత్సాహం కలుగుతుంది. మీ ఉద్యోగ ధర్మాలలో సౌమ్యంగా పనులు జరుపుకొనటానికి ప్రయత్నించండి. పోటీదార్లు తటస్థ పడినా మీ మాటకే విలువ లభిస్తుంది. విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలలో ఉత్సాహం లోపిస్తుంది. ప్రయాణం చేస్తారు.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

మానసికమైన భారం అధికమవుతుంది విధి విరామము లేని పనులతో విసుగుదల పెరుగుతుంది. పైకి అన్ని హంగులు బాగానే ఉంటవి. వృత్తిలో మీ సహాయం కోరేవారు ఉంటారు. ఒక సమయంలో స్నేహితులే చల్లగా మోసగించటానికి చూస్తారు. ధనాదాయం పెరగక పోవచ్చు. కుటుంబంలో ఆరోగ్యం, ఆనందం బాగుంటవి. శుభవార్తలు తెలుస్తవి వ్యవహార విషయాలలో మిమ్మలను ముందుకు పోకుండా వెనుకకు రాకుండా సందిగ్ధావస్థలో పెట్టేవారుంటారు. స్వంత పనులలో శక్తి కొలది శ్రమపడి ఒకరి వల్ల మాట రాకుండా చేసుకో గలుగుతారు. అధికారుల వలన శ్రమ కలుగుతుంది క్రొత్త ప్రయత్నాలు కొనసాగవు 7, 8 తేదీలలో చిన్నచిన్న పేచీలు, శుభకార్య ప్రయత్నాలు.

ఈ వారము ధరలు

మిర్చి ధర మందీతో ఉంటుంది. పసుపు ధర కొద్దిగా పెరుగుతుంది. నూవుల ధర తేజీ వస్తుంది. పప్పుల ధరలలో తగ్గుదల కనుపిస్తుంది. ధాన్యం, ధర కూడా గతవారం కన్నా తగ్గే అవకాశాలున్నవి. వేరుశనగ పప్పు ధర నిలకడగా ఉంటుంది.

కన్య :

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

ఇంతకు ముందుకన్నా గ్రహబలం బాగున్నది. అవసరంలో తగిన సహాయం లభిస్తుంది. వ్యాపారం కలసివస్తుంది. వ్యవహారాలలో ఉన్న అవరోధాలు తొలగి పోతవి. మీ బుద్ధి బలం పెరుగుతుంది. గొప్పవారి ఆదరణ, కార్యరూపంలో సహాయము లభిస్తవి సాహసం చేసి మీ ధర్మాన్ని కాపాడుకొంటారు. మనస్సుకు నిరుత్సాహము, విచారము కలుగ జేయు సంఘటనలు కలుగవచ్చు. కాని, అందువల్ల ముందు ముందు అనుకూల సూచనలు తెలుస్తవి. పది మందిలో మంచి పేరు లభిస్తుంది. వారం రెండవ భాగంలో బాధ్యతలు పెరగటంవల్ల సుఖం తగ్గిపోతుంది. ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఉపయోగం లేని పనులలో ఖర్చు పెట్టటం జరుగుతుంది. కారణం లేకపోయినా నిష్ఠూరాలు మాట్లాడేవారు ఉంటారు. కుటుంబంలోని వారికి అనారోగ్యం చేస్తుంది.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ఈ వారం జయప్రదమైన సమయం. అన్ని విధాలా స్వతంత్రము, ఆదాయము పెరుగుతవి. ఏ పనికి పూనుకొన్నా వెంటనే అవకాశాలు కలసి వస్తవి. కొన్ని వ్యవహారాలలో మీరే తొందర పడినట్లు కనుపిస్తుంది. స్నేహితులు దూరంగా తొలగిపోయే సంఘటనలు జరుగుతవి. వృత్తిలో కష్టసుఖాలు కనుపిస్తున్నా మొత్తం మీద అసంతృప్తి, లోపము కనుపించవు. ఆదాయం చేతికి రాకముందే ఖర్చులు లెక్కలోకి వస్తు ఉంటవి. కుటుంబంలో సంతోష ప్రదమయిన కాలం. మీ క్రింది వారిని ఆదరించి అనుకూలం పొంద గలుగుతారు. సాధారణ ప్రసంగాలలో ఎక్కువగా ప్రవేశించ తగిన సమయంకాదు. కుటుంబ గౌరవం పెరుగుతుంది. మీ ధనం ఇతరుల చేతిలో చిక్కుతుందేమో జాగ్రత్తగా ఉండండి. 11, 12 తేదీలలో వృత్తిలో అభివృద్ధి, ధ్రువ కార్యాలు

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

అత్యవసర పరిస్థితి ఏర్పడే వరకు మీరు శ్రద్ధ వహించలేకపోతారు మీ మనస్సులోనిది గ్రహించి ఎదటివారు పనులు జరుపుకొని పోతారనే భావం పెట్టుకోవద్దు. శ్రమపడితే పని అవుతుంది. అధికారులవద్ద మీ కార్యం సాధించుకొంటారు. వృత్తిలోను, ధన విషయంలోను మీ శక్తిని మించిన భారం పైన పడుతుంది,


మొత్తం మీద మధ్యలో నిలిచిపోకుండా వ్యవహారాలు పూర్తి అవుతూ ఫలానా అని కారణం లేకుండా మనస్సు ఆందోళనకు గురి అవుతుంది. దైవికంగా ఏ సందర్భంలోను లోపం జరుగదు. ఒక కార్యం నిమిత్తం మరొక కార్యం ప్రక్కన పెట్టినట్లుగా ఉంటుంది. చివరకు సుఖము, గౌరవము లభిస్తవి. 9, 10 తేదీలలో ప్రయాణ సూచనలు, దైవకార్యాలు, గౌరవం.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1 పా.)

గౌరవం ఒక ప్రక్క, భారం ఒక ప్రక్క. వస్తువులు, వాహనములు మొదలయినవి కొంటారు. అయితే మనస్సు మాత్రం కొంచెం వెనుకకు తగ్గుతూ ఉంటుంది. వ్రాతలు, లెక్కలు జాగ్రత్తగా చూచుకొనండి. సుఖ, సంతోషాల నిమిత్తం వ్యయం చేస్తారు. బంధువుల రాకపోకలు ఎక్కువ. **వస్తువులు, ధనం ఇతరుల చేతిల చిక్కుకొనటం** వల్ల శ్రమపడవలసి వస్తుంది. కార్య నిర్ణయం చేయటంలో చాలా నిబ్బరంగా ఉం< గలుగుతారు. స్నేహితులకు వాక్సహాయం చేస్తారు. మీరు అనుకొన్నవన్నీ నెరవేరక పోయినా జరిగినంత వరకు గౌరవము, సంతృప్తి కలుగుతవి. పదిమందినీ ఆకర్షింపగలుగుతారు. స్వప్రయోజనం కన్నా పరుల నిమిత్తం ఆందోళన, ఆలోచనలు ఎక్కువ. వార్తాంతంలో అధికారులతో స్పర్ధలు.

జె & యన్ కోటింగ్సును అమ్మేది నాణ్యతే



రోబియాలాక్ ప్లాస్టిక్ ఎమల్షన్

లోపలి పూతలకు సాటిలేని రంగు



రోబియాలాక్ ప్లాస్టిక్ ఎమల్షన్ కళ్ళు జిగేలుకొలిపే 120 రంగులలో లభించగలదు. మీ ఇంటికి యీ రంగులు వాడితే ఎంతో శోభ చేకూరగలదు. ముఖ్యంగా గోడలకు, కప్పులకు, కొయ్యతో చేసిన ప్రతి వస్తువుకు దీనికి దీటు రాగలది మరొకటి లేదు. పూత పూయడం తేలిక. వెంటనే ఆరిపోతుంది. కుంచెచారలు కనుపించవు. అతి మృదువుగా వుండి, విన్నాణం గొలుపుతూ వుండడమేగాక చాలా రోజులు చెక్కుచెదరదు. ఎన్నిసార్లు గోడలను కడిగినా, తుడిచినా రంగు తగ్గదు. ఇతరులకు మిన్నగా, ప్రత్యేకమైన విశిష్టత కలిగి వుండాలంటే దీనికి మించినది లేదు. ఈసారి మీ యింటికి రంగులు వేసుకొనేటప్పుడు రోబియాలాక్ ప్లాస్టిక్ ఎమల్షన్ మాత్రమే వాడండి.

అనుభవం : బెర్గర్, జెన్సన్ & నికల్సన్ అంతర్జాతీయ సంస్థ సాధించిన సాంకేతిక పరిజ్ఞానంతో ఇండియాలో 40 సంవత్సరాలుగా గడించిన అనుభవం కలిసివున్నవి.

సాధన సంపత్తి : అత్యుత్తమమైన ముడి పదార్థాలతో, అత్యధునాతనమైన యంత్ర పరికరాలపై అనుపమ సాంకేతిక పరిజ్ఞానంతో ఇవి ఉత్పత్తి చేయబడుతున్నవి.

నాణ్యతపై అజ్మాయిషీ : పొలుపొచ్చని అత్యున్నత ప్రమాణాలు, ఎడతెరిపిలేని పరిశోధన, అనుక్షణం పరీక్షలు వున్నందున సాటిలేని అలంకారపు పూతలుగా ఇవి కొనియాడబడుతున్నవి.

సర్వీసు : దేశం నలుమూలలా డీలర్లు జె & యన్ కోటింగ్సులోని అన్ని రకాల రంగులను సర్వదా నిల్వలో వుంచుతారు. దీనికితోడు రంగులను గురించి సాంకేతిక ప్రవీణులు సర్వదా సముచిత సలహాలు ఇవ్వగలరు.

మీ సమీపంలోగల డీలర్‌ను కలుసుకోండి :

జెన్సన్ & నికల్సన్ (ఇండియా) లిమిటెడ్

హెడ్ ఆఫీసు : 2, ఫెయిర్లీ ప్లేస్, కలకత్తా-1

JEN/17 TEL

వారఫలాలు

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఏ పని ముందు, ఏ పని వెనుక అవే విషయం జాగ్రత్తగా యోచించవలసి ఉంటుంది. అవసరాలు ఎక్కువ. ఆదాయం తక్కువ. పైకి అంతా అయినవారుగానే కనిపిస్తారు. అనుభవంలో అందుకు వ్యతిరేకం. అవకాశం ఉన్నంతలో స్వశక్తి మీదనే ఆధారపడటం అవసరం. ఆశపెట్టిన వారు అనుకూలిస్తారని అనుకోవద్దు. కుటుంబంలో కొన్ని కొరతలు కనుపిస్తు ఉంటవి. ఆదరాభిమానాలతో మిమ్ములను ఆదు కొనేవారు లభిస్తారు. వృత్తిలో తలవని తలంపుగా అభివృద్ధి కనిపిస్తుంది. అధికారులతో పేచీలకు అవకాశం ఏర్పడకుండా చూచుకొనండి. మీ క్రిందివారికి స్వతంత్రం ఈయటంవల్ల పశ్చాత్తాప పడవలసి వస్తుంది. దుర్గాస్తోత్ర పారాయణము వల్ల దోషనివర్తి, మనశ్శాంతి, కార్యసిద్ధి.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)


ఏ లోపంలేని సమయం. సంఘంలో గౌరవము, ఘనత లభిస్తవి. వృత్తిలో చక్కని మార్పు కనుపిస్తుంది. భాగస్తులతో కలిసి చేయు పనులు ప్రకాశవంతంగా జరుగుతవి. ఉద్యోగరీత్యా మీ బాధ్యత పెద్దదే అయినా చక్కగా నిర్వహించ గలుగుతారు. గొప్పవారి స్నేహం లభిస్తుంది. బంధువుల వలన మాత్రం మనశ్శాంతి తగ్గుతుంది. రాజకీయాలలో ఉత్సాహం పెరుగ తగిన సమయం. పిల్లల మూలంగా ఆనందం లభిస్తుంది. మీరు ముందు చేయబోవు పనులను గురించి ప్రాథమిక ప్రయత్నాలు జయప్రదంగా జరుగుతవి. ఇతరుల మాటలను విని అత్యాశపడవద్దు. ఆరోగ్యం, ఆనందం, బాగుంటవి. అధికారుల వద్ద మీ మాట చలామణీ అవుతుంది. విలాస వస్తువులు కొంటారు.

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

తరచు పదిమందిని సంతోషపెట్టి మీరు సుఖంగా ఉండతగిన కాలం. ఓర్పుతో శ్రమను భరించ గలుగుతారు. క్రొత్త వారితో వృత్తి సంబంధమైన ఒప్పందాలు జరుగుతవి. భారీ ప్రయత్నాలు చేస్తారు. ప్రయాణాలు చేస్తారు. ఒక సమయంలో పిల్లల ఆరోగ్యం తగ్గినట్లు కనుపిస్తుంది. ఆదాయం బాగుంటుంది. ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనించుకొంటు మంచి అనుభవం సంపాదించుకొన గలుగుతారు. స్నేహితుల కష్టంలో పాల్గొనవలసి వస్తుంది. అప్రయత్నంగానే దుష్టులను తప్పించుకొనటం జరుగుతుంది. స్నేహితులు మిమ్ములను వదలి వెళ్ళటం జరుగుతుంది. క్రమక్రమంగా విశ్రాంతి లేనంత కార్యభారం పెరుగుతుంది. ఇతరులమీద పెత్తనం, పెద్దరికం సంపాదించ గలుగుతారు. 8, 9, 10 తేదీలలో సంతోషవార్తలు, అధికారులమన్నన. ★

చదువ లావు - బి. వి. సత్యమూర్తి



స్త్రీలూ - సమాన హక్కులూ

సి. లక్ష్మి.

'స్త్రీలకు మాతోబాటు సమాన హక్కు లిస్తున్నాము'—అనే పురుషులనుచూస్తేనూ, —'మాకు పురుషులతో బాటు సమాన హక్కు లుండాలి—' అనే స్త్రీలను చూస్తుంటేనూ, నాకు అప్పుడప్పుడు అనుమానం కల్గుతూ ఉంటుంది. అన్ని రంగాల్లోనూ స్త్రీ, పురుషులిద్దరూ కూడ, సమానంగా మెసిలే ఈ రోజుల్లో కూడ, కనీసం వాక్స్వాతంత్ర్యము కూడ లేని స్త్రీలు ఎందరో ఉండటానికి కారణం ఏమిటి ? కొందరు స్త్రీలకు విపరీతమైన స్వేచ్ఛ, మరి కొందరు స్త్రీలు బానిసలుగా ఎందుకు ఉండాల్సి వస్తోంది? స్త్రీల హక్కులన్న తర్వాత స్త్రీలందరకూ సమంగా వర్తించాలికదా— ఈ హక్కులు కొందరి స్త్రీల విషయంలో ఎందుకు వమ్మైపోతున్నాయో తెలుసుకోవాలని ఉంది.

హక్కులంటే అన్ని రంగాల్లోనూ, అందరికీ అక్కరలేదు. కనీసం వాక్స్వాతంత్ర్యము, ఆర్థిక స్వాతంత్ర్యము, అందరికీ ఉన్నా చాలు. అవి కూడ లేని స్త్రీలు ప్రస్తుతం కూడ ఎందరో ఉన్నారు.

నాకు తెలిసిన కుటుంబం ఒకటి ఉంది. ఆ కుటుంబంలో స్త్రీలకు, పురుషుల ఆజ్ఞలేనిదే, కనీసం పేరంటం వెళ్ళడానికి కూడ వీల్లేదు. ఆ పురుషుడు ఇంట్లో లేని సమయంలో ఆ స్త్రీలు వీధి గడపలోకి రావడానికి కూడ భయపడేవారు. అది మరీ దారుణం. అంతమరీ బంధిస్తే, తెంపుకు పోదామన్న బుద్ధి పుడుతుంది. ఆ వాతావరణంలోని పిల్లలు మటుకు ఏం బాగా పెరుగుతారు? మగ పిల్లలందరికీ, ఆ నిరంకుశత్వంమే అలవడుతుంది. ఆడ పిల్లలకు అదోక విధమైన నిర్లక్ష్యము ఏర్పడి, రహస్యంగా ఏ పనేనా చేయాలనిపిస్తుంది. వాళ్ల అమ్మాయి చిన్న తనం వల్ల తెలియక, తన ఊహలన్నీ, నాతో చెపుతుంటే, నాకు ఆశ్చర్యం కల్గేది. ఆ అమ్మాయి, ఎప్పుడు ఈ పంజరంలో నుంచి పారిపోదామా— అన్నట్లుగానే మాట్లాడేది. అంత మరీ బంధిస్తే, కల్గే ఫలితమే అది. ఇది ఒక పట్టణంలో నివసిస్తున్న కుటుంబం సంగతి. ఇపుడు, ఈ మహానగరంలో కూడ, మరీ అంత దారుణంగా కాక పోయినా, పురుషుడి అనుజ్ఞ లేనిదే, ఎక్కడికీ వెళ్ళడానికి గానీ, ఏదేనా ఖర్చు పెట్టడానికి గానీ, ఆఖరికి అవసరం వచ్చినాసరే, పర పురుషుడితో మాట్లాడ డానికి గానీ, అవకాశంలేని స్త్రీలు నాకు కనబడుతూనే ఉన్నారు. అలాటి వారిని చూచాకనే, నాకీ అనుమానం కల్గింది. తిరగడం, ఖర్చు పెట్టడం, అంటే, ఊరంతా షికారు తిరగడమూ, జల్సా చేయడమూ కాదు. నలుగురు స్త్రీలు కూర్చుని, సరదాగా కబుర్లు చెప్పుకుంటున్నప్పుడు, అందులో ఒకరు, ఆ తీరిక సమయంలో— ఏ బజారుకేనా వెడదామనో, లేక మరేదేనా చేద్దామనో, అన్నప్పుడు కనీసం తమ అంగీకారం కూడ తెల్పలేని స్త్రీలను గురించి ఏమనుకోవాలి ? ఆ విషయం పురుషులకు చెప్పి, వారి ఆమోద ముద్ర పడిన తర్వాత, గాని తన అంగీకారం తెల్పడానికి వీల్లేదంటే, ఆ స్త్రీ ఎంత బాధపడుతుంది ? సతిం చేతి పురుషుడయినా, సాధారణంగా స్త్రీ చేతి మీదగానే ఖర్చు జరుగుతుంది. పురుషుల అంగీకారం లేకుండా, చిన్న, చిన్న ఖర్చులు పెట్టుకోవడానికి కూడ వీల్లేకుండా, ఖర్చు చేసిన ప్రతి పైసకి సంజాయిషీ చెప్పుకోవాలన్నా బాధే. 'పూర్తి స్వేచ్ఛ ఇస్తే, దూబరా ఖర్చుచేసి, డబ్బు నాశనం అయ్యేందుకు అవకాశముంది—' అనుకుంటారు కొంతమంది. కాని ఆ మాట నిజం కాదు. బాధ్యత గుర్తెరిగిన ఏ స్త్రీ కూడ అటువంటి పని చేయదు.

ఈ విషయంలో తల్లిదండ్రుల బాధ్యత కూడ కొంత ఉంటుంది. అమ్మాయికి చిన్నప్పట్నించి ఆ స్వాతంత్ర్యము ఇచ్చి, దానిని సద్వినియోగ పరచేటట్టు చూడాలి. ఒకరికి మాట ఇచ్చి నిలబెట్టుకోవడం — గానీ, ధైర్యంగా, స్వతంత్రంగా (చిన్నదేనాసరే) డబ్బు ఖరు పెట్టడం విషయం— గానీ ఆ అమ్మాయికి చిన్నప్పుడే స్వేచ్ఛ నివ్వాలి. ఒకటి, రెండుసార్లు దెబ్బతిన్నా, మూడోసారి తప్పకుండా, అందులోని కష్ట సుఖాలను తెల్సుకొని, తన భావి జీవితంలో సాధ్యమైనంత వరకు, జాగ్రత్తగా ఉండడానికి ప్రయత్నిస్తుంది.

శరీరంలాగే, మనస్సుకు కూడ కొన్ని అవసరాలు ఉంటాయి. ఆ మనస్సును కూడ, సంతృప్తి పరుస్తూ ఉండాలి, లేకుంటే జీవితమంటేనే విరక్తి కలుగుతుంది. పట్టుచీర కట్టుకుని, పెట్టెడు నగలు దిగేసుకోవడం వల్ల, ఎక్కువ మందికి ఆనందము కల్గదనే అనుకుంటాను. ఆనందం మనస్సులోనే ఉంది. మనస్సులోని మాటను ధైర్యంగా చెప్పటం గాని, ఏదేనా ఒకపని (పురుషులకు ఇబ్బంది లేని విధంగానే) స్వతంత్రంగా చేయగల్గడం కాని, లేకుండా, కేవలం యంత్రంగా ఉంటుంటే, జీవితం చాలా సంకుచితమైపోతుంది. అలాటి స్త్రీలకు, స్వేచ్ఛగా ఉన్న స్త్రీలను చూస్తుంటే, కొన్నాళ్లకు అసూయ కూడ కల్గుతుంది. దానివల్లనే లేనిపోని చెడు గుణాలు కల్గి ఆ స్త్రీ నిజంగా పాడైపోతుంది. సాధారణంగా స్త్రీలు అల్ప సంతోషులు. పురుషుడి దగ్గర నుంచి వచ్చే ఏ చిన్న ఆదరణకైనా స్త్రీ మనస్సు ఆనంద పడుతుంది. అలాటి స్త్రీలు చేసే పనులను, పురుషులు హర్షించలేక పోయినా, కనీసం ఆక్షేపణేనా తెల్పకుండాఉంటే బాధఉండదు.


'అధికారాన్ని దుర్వినియోగపరుస్తారు కనుక అంత నిరంకుశంగా ప్రవర్తించవలసి వస్తుంది'— అంటారు కొందరు ఏది నిజం ? కొంతమంది స్త్రీల విషయంలో ఈ విధంగా జరగడానికి కారణం ఏమిటి? దీనికి పరిష్కార మార్గంఏమిటి?

ఈ విషయాలు తెల్పవలసిన బాధ్యత మిగిలిన పాఠకులది. ఈ వ్యాసాన్ని పఠితలందరూ సరిగా,అర్థం చేసుకుని,నాసందేహాలుతీరుస్తారనిఆశిస్తున్నాను.★



భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన డాక్టర్ మేరియా డీ గొప్పర్ట్ మేయర్ (కాలిఫోర్నియా) 1903 లోమదాంక్యూరీ తర్వాత యీ గౌరవం పంచుకున్న శాస్త్రజ్ఞురాలీమెయే.

ప్రప్రథమ రోదసీమహిళ వాలెంతినా తెరెష్కోవా



"అమ్మను బెంగపెట్టుకోవద్దని చెప్పండి..."

—వీ రా జీ


జూన్ 14 వ తారీఖున 'వోస్తోక్-5 రోదసీ నౌకలో 'బికోవిస్కీ' అంతరిక్షంలోకి దూసుకుపోయి భూమి చుట్టూ తిరుగుతున్నాడూ అంటే; ఎవరూ ముక్కున వేలేసుకొని 'ఔరా!' అని వుండిపోలేదు. ఆ మరునాడు అది వరకు లాగే అగస్టు-11-1962 అగస్టు-12-1961 తేదీలలో లాగే మరో పోపోవిచ్ అంతరిక్షంలో తన నేస్తాన్ని కలుసుకుంటే కోవచ్చునని కూడా అనుకున్నవారూ వున్నారు గాని-జూన్ 16'63 నాడు మాత్రం ఈబికోవిస్కీని కలుసుకున్నది కుమారి వాలంతినా తెరెష్కోవా అని తెలిసే సరికి మరో కొత్త చరిత్ర-ఆ చరిత్రకు ఒక స్త్రీ ప్రతినిధి - ప్రపంచ పతాక శీర్షికలలో నిలిచాయి!

ఈసారి ముక్కున వేలేసుకున్నవారూ, "ఔరా! వనితల్ నేర్వగరాని విద్య గలదె ముక్కుపిండి నేర్పించినన్" అని రష్యావాళ్ళ మెచ్చుకున్నవాళ్లూ ఉన్నారు.

అదో రోజు!

వోస్తోక్—6 లో జూన్ 16 వ తేదీ నాడు అంతరిక్షంలోకి దూసుకుపోయిన ట్రాక్టర్ డ్రైవర్ కూతురు 'వల్యా' (వాలెంతినా ముద్దుపేరు) నలభై ఎనిమిది సార్లు అంతరిక్ష కక్ష్యలో తిరిగి—తిరిగి——తిరిగి మన వాతావరణంలో ప్రవేశించి—పారాచూట్‌లో నేలమీదికి దూకేసింది. నేరుగా ఒక (కజగిస్తాన్ రష్యాలోని) పల్లెటూళ్లో పడి (దిగి)న వాలెంతినా "ముక్కు కాస్త గీసుకుపోయింది" కాని అప్పటి కప్పుడే— ఆ ముక్కు అందం వేవోళ్ల ప్రపంచానికి అందిపోయింది. వాలెంతినా తెరెష్కోవా ప్రప్రథమ రోదసీ మహిళగా వర్తమాన చరిత్రలో వెలిగిపోయింది.

'తారల తార' 'అందరాని ఎత్తు నందుకున్న అబల' 'నెం—1' లాంటి అలంకారాలతోపాటు మాస్కోలో ఎర్ర తివాసీలు పరిచి పూలవాన కురిపించి మరీ జనం 'వాలెంతినా'ను సన్మానించుకున్నారు. ప్రపంచంలో తలిమ్మా వాళ్లంతా ఈ సంబరం పంచుకున్నారు. అంతకు క్రితమే యీ 'వల్యా' కంటే రెండు రోజులు ముందుగానే అంతరిక్షంలోకి వెళ్లి మొత్తం 81 సార్లు భూప్రదక్షిణ చేసి 119 గంటల రోదసీ రికార్డును స్థాపించిన 'బికోవిస్కీ' వాలెంతినా సంబరంలో మరుగున పడిపోవాల్సి వచ్చింది.— క్రుశ్చేవ్ "మరేమీ అనుకోకు — ఆడవాళ్లెక్కువ గదా మరి!" అని బుజ్జగించవల్సి వచ్చిందట కూడా. బికోవిస్కీ కూడా చాలా మంచివాడు.





'నమ్మ నమ్మకపో'లాంటి అద్భుతాన్ని నిజంచేసి ఇరవైఆరేళ్ళ రష్యన్ స్త్రీ ప్రపంచంలోని స్త్రీల ప్రతిపత్తిని మహోన్నత శిఖరాలకు చేర్చింది తాను 146 మైళ్ళ ఎత్తున భూమిని 48 సార్లు పరిభ్రమించింది 'వోస్తాక్-3' 'రోదసీ నౌక'లో అగస్టు 12-1962 న అంతరిక్ష యానం చేసివచ్చిన మేజర్ నికోలేయేవ్‌ను నవంబరు 3 న పెళ్ళి చేసుకుంది - సైన్సు యుగమంతా కోరుతున్నదే ....

'సరే' నన్నాడట (నే చూస్తే కూడా అలాగే అగు పించాడు.)

నే ను చూ శా ను

జూన్ 17 తేదీకే కుమారి వాలెంతినా ప్రపంచ ప్రఖ్యాత మహిళ ఐపోయింది. 'ఇన్‌గ్రిడ్ బెర్గ్‌మన్' లా ఉందన్నారు కొందరు వ్యాఖ్యాతలు— "ఛా ! ఏమిటా యిన్‌సల్ట్?—'వాల్యా ఘనతకి, వాల్యా వ్యక్తిత్వానికి సాటిలేదని' యిలా "స్టార్‌లతో పోల్చరాద" ని నొచ్చుకున్నారు కూడా వెంటనే మరి కొందరు—అవిధంగా ప్రపంచాన్ని అరికట్టుకోగల 'గ్లామర్ క్వీన్' లంతా యీ 'తారల తార'యొక్క 'గ్లామర్' వెనుక మరుగున పడిపోయారు. ('మరో సారి ఓడిపోయారు' అన్నాడు ఓ 'కీలర్' ఫాన్)—

ఒక్కడే బ్రహ్మచారి

రోదసీయానం చేసిన ఒకే ఒక్క బ్రహ్మచారి అండ్రియన్ నికోలయేవ్ (33) ను క్రుశ్చేవ్, జూన్ 22 న బ్రహ్మాండమైన సంబరం మధ్య— "పెళ్ళి నీ వేస్తాని అభినందించుమని" పెట్ట నప్పుడే, యీ యిద్దరు కౌగిలించుకున్నప్పుడే ఈ ఇద్దరికీ మరో బిరుదు మరో బాధ్యత ప్రప్ర

భమ అంతరిక్ష మిథునంగా స్థిరపడుతుందని అందరూ గట్టిగానే అనుకున్నమాట ! (ఇప్పుడు అంతరిక్షయాన ప్రభావం యీ 'మిథునం' మీద ఉన్నది.)

భారత్ లో అంతరిక్ష మిథునం

ఈ అంతరిక్ష మిథునం నవంబరు 14 న 119 గంటల అంతరిక్ష రికార్డింగు స్థాపించిన తమ నేస్తం బికోవిస్కీతో సహా మద్రాసు వస్తున్నారూ అంటే అంతవరకూ జోరుగా కురుస్తున్న 'వాన' ఆగిపోయింది. చాలామందికి గల అర్జంట్ పనులవి అక్కర్లేని పనులైపోయాయి !

రెండు రోజుల 22 గంటల 40 నిమిషాలపాటు 12 లక్షల 50 వేల మైళ్లదూరం గంటకు 18 వేల మైళ్ళవేగంతో రోదసిలో "తిరిగి" వచ్చిన 'వాలెంతినా' ఎలా ఉంటున్నదోనన్న కుతూహలం

యీ అమ్మాయి గురించి ఇంగిలీషు పేపర్‌లలో రాసింది తెగచదివినవాడికి, మరీ ఎక్కువగావుంటుంది.

ట్రాక్టర్ డ్రైవర్ కూతురు — టైర్ల కంపెనీలోనూ, దరిమిలాన నూలు మిల్లులోను పని చేసిన యీ 'వాల్యా'కి ఆతర్వాత ఫ్యాషన్లమీద పెంట్లు మీద 'హైహీల్స్' మీద కూడా మను కారం పెరిగిపోయిందని ఇంగ్లీషులో చదువుకున్న వాళ్లం కదా! — "సరే ! ఏ ఆడపిల్లం కుండదు ఫాషన్‌ల మీద మోజు" అని తెనుగులో సరిపెట్టు కున్నవాళ్ళే కూడా కదూ! — అంచాత అర్జంటుగా వెళ్లి వాలెంతినా తెరిష్కోవాని చూశాను ! ("ఆనందంగా ఉందప్పుడు" ఎందుకో ?)

"మైగుడ్నెస్ !"

(ఈ అమ్మాయి లిజ్ టేలర్, కీలర్, వైజయంతి, ఎలాన్ ! ఎలాన్ ! ఆఖరికి ఇందిరా గాంధీ కూడా కాదు!)



ఒకటీ, రెండు, మూడూ... నెం ఆరూ వాలెంతినా కాని యీ ఆరోనెంబర్ అమ్మాయి అయింది నెంబర్ ఒన్ అమ్మాయి.

(కుడిపక్క చిత్రంలో)

నెహ్రూతో వాలెంతినా...

"డాక్టర్ జౌదా"మనుకున్నాడట ఐతే వాలెంతినాను చేబట్టేవాడు కాడు కదా: 95 గంటలసేపు 64 సార్లు భూప్రదక్షిణం రోదసిలో చేస్తేనేగాని యీ వాలెంతినాను చేబట్టలేకపోయాడు నికోలేయెవ్.

చేతుల్లేని గౌను కూడా వేసుకున్నది కాదు. లేని 'టెక్‌లెస్ జాకెట్' కూడా తొడుక్కుంది కాదు! ఎడంచేతి ఉంగరంవేలికి [పెళ్ళి] ఉంగరం ఉంది. ఆమె తొడుక్కున్న అర్ధకం నీలం పెద్ద పువ్వుల గౌనులో: వికసించిన ఎర్ర తామరలా ఉంది. ఈసారి ఈమె కుమారి 'వాల్యా' కాదు. శ్రీమతి వాలెంతినా నికొలెయెవ్ తెరెష్కోవా—ప్రక్కనే ఉన్న అదృష్టవంతుడు నికొలెయేవ్, అందుకే "నేను ఇక్కడ సంసార పక్షపు ప్రశ్నలకు సంసార పక్షంగా జవాబులు చెప్పాలి కాబోలు" అన్నాడు.

శ్రీమతి వాలెంతినాకి లైవ్స్, డైలీ మిర్రర్‌లాంటి పత్రికలు ఆరోపించిన ఫ్యాషన్‌లమోజు లేదు అనడానికి వీలులేదు. దారుణమైన తర్ఫీదుకు మగాళ్ళు కూడా తట్టుకోలేని (యీ మాటలకు వాలెంతినా ఇంత వరకూ ఏ పత్రికా ప్రతినిధుల సభలోను ఒప్పుకోలేదు—ఈసారి మొన్న వోషియాపిక్‌తో కూడా ఒప్పుకోలేదు—"రోదసి యాత్రకు పురుషుడెంత తగునో స్త్రీ కూడా అంత మేరకు నిలబడి విగ్రహించగలదం"టుందామె—కాదనడానికి మన తరం కాదు.) దారుణమైన శిక్షణకు గురియైన యీ 'హార్డ్ వర్కింగ్ గర్ల్' లో ఇంకా సౌకుమార్యం, స్త్రీ సహజమైన సౌజన్యం, లజ్జ, విలసించని తీక్షణమైన నవ్వు అగుపిస్తున్నాయీ అంటే యీ అలంకార శాస్త్రంలో కూడా ఆమెకు ప్రావీణ్యత ఉందన్నమాటే! పైగా ఆ సాయంకాలన్నే వాలెంతినా తెరెష్కోవా కంచి పట్టుచీర (చేతుల్లేని విజయలక్ష్మి? మార్కు జాకెట్) కట్టుకుని నుదుట తిలకం చేతికి గాజులు కూడా వేసుకుని (మద్రాసులో మద్రాసీలాగ) 'వణక్కమ్' అంటూ అగుపించింది ప్రజలకి— బాలల దినం, నెహ్రూ జన్మదినంతోపాటు ఈ సంబరం ఇనుమడించింది.

'హనీమూన్' సరే! 'మూన్'కి వెళ్ళాలనీ....

నిజంగా ఈ అమ్మాయికి అలంకారాలంటే ప్రీతి ఉంది. పైగా ఇది వాళ్ళ "హనీమూన్"! నవంబరు 3వ పెళ్ళి చేసుకున్న ఈ అంతరిక్ష దంపతులు యిద్దరూ ఒక ప్రత్యేక ఆకర్షణ అయితే ఆ ప్రక్కనే ఉన్న 'బికోవిస్కీ' అతని శ్రీమతి వాలెంతినా (ఇద్దరివీ ఒకే పేర్లు కాస్త ఆశ్చర్యం కాదూ?) దంపతులు ఒక ఆకర్షణ. (వాల్యా) 'వాలెంతినా' 'బికోవిస్కీ' గ్లామర్ తినేసింది నిజంగా. అయినా గద్ద ముక్కు, డేగ చూపు, జర్నలిస్టులకన్నా చురుగ్గా సన్నగా అగుపించే "స్ఫురద్రూపి" బికోవిస్కీ మాత్రం మన దృష్టిలో పడుతూనే ఉంటాడు. "మా ఆవిడ చెందమామకి వెళ్ళి చంద్రకాంతమణి తెమ్మంటే అక్కడికి పోక చస్తానా?" అన్నాడు అతగాడు. దానికి బదులు అన్నట్లు—"అనుకున్నకంటే కాస్త తొందరగానే వెళ్తామేమో చంద్రుడు మీదికి" అంటోందాపూట మాతో (పత్రికల వాళ్ళతో) వాలెంతినా తెరెష్కోవా! బహుశా "నాకు ఓ మగాడు చంద్రకాంతమణి తేవటం ఎందుకయ్యా, నేనే తెచ్చుకుంటానూ" అన్నట్లుంది(ట) ఆ సమాధానం—కాని నికొలెయేవ్ భార్య ఈ మాటలకు నొచ్చుకున్నట్లు అగుపించలేదు. "ఇటుపై రోదసీ యాత్రకు మా ఆవిడ బాగా నటించుకుంటుందీ అని తోస్తేనే తీసుకెళ్తాను" అన్నాడు. అక్కడికి తానే వాలెంతినాను యిదివరకోసారి తీసుకువెళ్ళినట్లు. ఇకముందు రెక్కపుచ్చుకు కూడా తీసుకొని పోయేటట్లు!




...వెంబర్ 3—

వాలెంతినా భర్త...

పత్రికలవాళ్ళు గమ్మత్తుగా ఉంటారు. (స్వోత్కర్ష కాదు గదా!) వీళ్ళు అడిగే ప్రశ్నలకి సమాధానాలు చెప్పడం — సినిమాతారలకీ — పొలిటిషియన్స్ (తెలుగుమాటే) కీ అనుభవం గాని, అంతరిక్ష యాత్రికులకు అభ్యాసమా? అనుకున్నాను. అయితే వాలెంటినా బృందం అందుకు కూడా అతి సమర్థవంతులుగా అగుపించారు. (అబ్బో! వాలెంతినా కుమారిగానే అమెరికా చూసింది మరి.) వాలెంతినా తెరెష్కోవాలోసిన్సియారిటీ, చెప్పే సమాధానం గర్వంగాను, సూటిగాను ఉన్నా అదిచెప్పే తీరులో స్త్రీ సహజమైన మార్దవం మంచీ అందర్నీ ఆకట్టాయి! "నాకు భారతదేశం పాటలన్నా కూడా యిష్టమే నం" దీ—ఆమె నవ్వుతూ. రోదసీ నౌకలో ఉన్నప్పుడు తనకు ప్రత్యేకించి స్త్రీలకు మాత్రం కలిగే ఆందోళన, ఆవేదనా, గాభరా లాంటివేం కలగలేదని—తన ఉద్దేశంతో 'మానసిక ప్రవృత్తి' ఈ అంతరిక్ష యానానికి చెందినంతవరకూ పురుషునిలోను స్త్రీలోను ఒకటేనని ముక్కుగుద్దినట్లు చెప్పేసిందాక ప్రశ్నకి సమాధానంగా వాలెంతినా.

"నేనే తొలి రోదసీ మహిళ నెందుకు అయ్యాను అంటే ఎవరో ఒకరు తొలి మహిళ అవ్వాలి గదా! ఆ అవకాశం నాకు లభ్యమైంది." అన్నది వాలెంతినా —కాని ఈ అవకాశం ఆమెకు "ఎందుకు లభించింది?" అన్న ప్రశ్న మిగిలిపోయింది కదా?



మద్రాస్‌లో మద్రాసీ?—పట్టు చీరెలు—జరీ పమిటలూ! ఆడవాళ్ళకి అలంకారాలంటే మోజు కదా! బికొవిస్కీ అతని భార్య వాలెంతినాలను కూడా చూడొచ్చును.

- అంతరిక్షంలో యెక్కువసేపు భారరహితస్థితిలో, గురుత్వాకర్షణ లేని అవస్థలో స్త్రీలు ఉన్నట్లయితే వారి సంతానం మీద అది ప్రభావం చూపుతుందా?
- అంతరిక్షయానం స్త్రీలమీద పురుషులమీద వారిసంతతిమీదా వేర్వేరుగా ప్రభావం చూపుతుందా?
- ఈ ప్రశ్నలకి భవిష్యత్తులో నికోలేయేవ్ - వాలంతినాలు వారి సంతతిద్వారా జవాబు చెప్పాల్సిఉంది!

ఎలా అయ్యిందీ ...

"అంతరిక్షయాత్రికులను చూసి తిరిగి వస్తుంటే ఏదో 'థ్రిల్లింగ్' ఉంది—"అదృష్టవంతురాలు" అంటున్నాడు మరో మిత్రుడు—

"అదృష్టమా ?"

"సినీమాతార అవడంటయ్యా? యిదీ! కాదు కాదు—యిక్కడ మేకప్‌లేదు, అనుకరణా లేదూ, దారుణమైన శిక్షణతో—ముక్కుపిండి రాసి రాపిడి పెట్టిన అభ్యాసం యిది."

ఈ సన్మానం ఆమెకి కష్టార్జితం "వెనుకటి వాల్యా"

వాళ్ల నాన్నగారు ఒక ట్రాక్టర్ డ్రైవర్. ప్రపంచ యుద్ధంలో మరణించిన యితనికి తన కుమార్తె "స్పేస్ షిప్ వోస్తాక్" నడుపుతూండగా చూడగల అవకాశం లేకపోయింది. వాళ్ల అమ్మ ఎలెనా తెరెష్కోవా ఫ్యాక్టరీలో పనిచేసేది—వాలెంతినాకు తల్లి అంటే చాలా ప్రేమ—అంతరిక్షంలోంచి కూడా "అమ్మని బెంగపడవద్దని చెప్పండి" అన్న సందేశం పంపింది—ఆ అమ్మాయి శిక్షణపొందే కాలంలో కూడా సాధార్ణంగా మిత్రబృందం "వాళ్లమ్మకు ఉత్తరం రాస్తుండగానో—కాస్త పైకం పంపుతూ ఉండగానో చూశారు."

1937 మార్చి 6 న పుట్టిన ఈ అమ్మాయి 17 వ ఏట టైర్ల కంపెనీలో ఉద్యోగానికి చేరింది. కాని 1955 లోనే తల్లి పనిచేసే బట్టల మిల్లులోనే తాను చేరింది. అక్కడ ఏడేళ్ళ 'నౌకరీ' చేస్తూ రాత్రి బళ్లో చదువుకుంది. తెరెష్కోవా పట్టుదల వోరిమి కూడా ఇవాళ ఆ అమ్మాయిని చూస్తే ఈ నీలికనులలో అగుపించవు. 'తృప్తి' 'సాధించిన ఘనత' ఈ కష్ట జీవితంలోని కష్టాన్ని తినేసి మోహన మృదుత్వాన్ని వదిలేసినట్లుంది- మామూలుగా సంస్కారయుతమైన స్త్రీమూర్తిని మాత్రమే ఇవాళ ప్రేక్షకులం చూస్తున్నాముగాని—ఆరోజుల్లో ఈ అమ్మాయి సాయంకాలం ఒక బళ్లో పాఠాలు చదువుకునేది, రాత్రిపూట సాంకేతిక పాఠశాలలో శిక్షణ పొందేది. 1961 లో ఆమె సాంకేతిక డిగ్రీ తీసుకుని 'టెక్నాలజిస్టు' అయింది. కాని, ఆ అమ్మాయికి ఈ పట్టుదలతోపాటు మరో హాబీ ఉండేది. "పారాచ్యూట్" తో పైనుంచి దూకడం—ఈ సరదాపే అసలీ మహోన్నత యాత్రకు ప్రథమ సోపానమైంది. అంతరిక్షం నుంచి వోస్తాక్—6 లో నించి దూకి ముక్కు చెక్కుకోక మునుపే 'వాల్యా ముక్కు చెదరకండా' 126 దూకుళ్ళు సాధించివుంది.

మూసువిద్యా?.... అభ్యాసం

రెండు సంవత్సరాలు తీవ్రమైన సాంకేతిక శిక్షణ పొందిన వాలెంతినా తెరెష్కోవాలో మొన్న మొన్న చూపినప్పుడు సాధారణ గృహిణిలో ఉండే మార్దవం వుండి కాస్త ఆశ్చర్యాన్ని కలిగించింది

నిజంగా ఎయిర్ కండిషన్డ్ రైల్లోనో విమానంలోనో ఎక్కడంలాగ స్పేస్ షిప్‌లో ఎక్కడం సాధ్యపడదు గనుక వాలెంతినా పట్టుదల, సాహసం, ధారణశక్తి, మనోనిబ్బరం కూడా ప్రశంస అందుకోవాల్సినవే.

ఈ అబల—ఇంతకు క్రితం పెద్ద పెద్ద కొలిమిల్లాంటి గదుల్లో వందలకొలది డిగ్రీల ఉష్ణోగ్రతకు తట్టుకున్నది. అలాగే గడ్డకట్టుకుపోయే అతి శీతల ఉష్ణోగ్రతలకు కూడా ఎంతోసేపు తట్టుకోగల శిక్షణ పొందింది.

కాలిపోయింది, గడ్డకట్టుకు పోయింది, ఎత్తు కెగిరినా, నేలకు దూకినా, గురుత్వాకర్షణశక్తి లేని చోట 18 వేల మైళ్ల వేగంతో రోదసీ వెళ్ళే నౌకలో ఉన్నా నిబ్బరంగా ఉండగల శక్తి, తత్వమూ, కేవలం 'అదృష్టం' వల్లనే రావు కదా ? వాలెంతినాను ఇంచుమించు పదేసి రోజులు కూడా శబ్దం పోరని (సౌండ్ ప్రూఫ్) వెల్తురు పోరని గదిలో పెట్టి పరీక్షలు చేసేవారు—లోహ పంజరంలో పెట్టి వోడిసెల తిప్పినట్లు తిప్పినప్పుడు అందమైన ఈ అమ్మాయి కనులు బూరెల్లా వాచి పోయి ఉండాలి. ఇలా 2 సం॥లు శిక్షణపొందిన సబల యీ అమ్మాయి.

అన్నింటికన్నామించి రాకెట్‌కు చెందిన మెళుకువలు—ఒక టైర్ల కంపెనీలో పనిచేసే అమ్మాయికి ఎంతో శ్రద్ధాసక్తులుంటేగాని అలవడవు. వాలెంతినా ఈ సోపానాలన్నీ అధిగమించింది. అందుకనే "ఆడవాళ్ళు పురుషులకు ఏవిధంగానూ తీసిపోరు – రోదసిలోనైనా, వంటఇంట్లోనైనా వాళ్ళు పురుషులను కాదనగలరు." అని యీ ఇరవై ఆరేళ్ల వాల్యా అంటూవుంటే ప్రపంచం మురిసిపోతున్నది.

వాలెంతినా చరిత్ర సృష్టించిన స్త్రీ అవడంతోనే — తన బాధ్యత తీరిపోయిందనుకోవటం లేదు.

ఇంకా శిక్షణ పొందాలని మరోసారి వీలైతే చందమామకే వెళ్లాలని ఆశిస్తున్నది — "ఇక్కడ మేం హనీమూన్ అని తిరుగుతున్నాం. అక్కడ మా నేస్తాలు శిక్షణ పొందుతూనే ఉన్నారు. తిరిగి వెళ్ళేసరికి మేం వెనుక బెంచీల్లో పడిపోతామేమో"నని ఈ అంతరిక్షత్రయం అంటున్నప్పుడు మనకు మెచ్చుకో బుద్దేసింది తప్ప మరోలా అనిపించలేదు.

ఇది ఇలా ఉంచి వాలెంతినాను అంతరిక్షంలోకి పంపిన వెంటనే కొన్ని పాశ్చాత్య పత్రికలు—"యిది ప్రచారం కోసం" అన్నాయి. ప్రచారం కోసమే నేమో వీళ్ల హనీమూన్ పర్యటన? కూడా అన్నవాళ్ళు నమ్మినవాళ్లూ నవ్వినవాళ్లు కూడా లేక పోలేదు. కాని, యీ ప్రచార సాధనాలను సాధించిన 'ఘనత'నూ, ఇది అందరికీ యిచ్చిన ఒక క్రొత్త 'థ్రిల్'ను ఎవ్వరం విస్మరించలేం మెచ్చితీరుతాం!

వాలెంతినా స్త్రీల ప్రతిపత్తితో పాటు శాస్త్ర పురోగతికి తోడ్పడిన స్త్రీ-గృహిణిగా, అంతరిక్ష'గామి'గా కూడ ఆమె సైన్సుకే దోహదిస్తున్నదిఅన్నమాట వాస్తవం. ★



"పెద్దమనిషి దగ్గర పెద్దమనిషి తరహాగా ఉండాలి" — ఆ సంగతి యీ పాపడికి కూడా తెలిసినట్లుంది [మహాబలిపురంలో.]

రామ చరిత మానస



· తులసీదాసు ·

తెలుగు

ముంగర శంకరరాజు

(గత సంచిక తరువాయి)

శ్రీ సీతారాముల కల్యాణము

ఒకదినము జనకుని వద్దకు వసిష్ఠుడు, శతానందుడు వచ్చి దశరథరాజు అయోధ్య వెళ్లుటకు అనుమతించవలసినదని కోరిరి. అందుకు అతి కష్టముమీద జనకుడు సమ్మతించెను.

అవధీశుడు అయోధ్యకు ప్రయాణ మగుచున్నాడను వార్త తెలియగనే సచివులు, సామంతులు బ్రాహ్మణులు, పురవాసులు ప్రేమవశులై జాలిపడిరి. జనకరాజు అపారమైన భోజనసామగ్రిని వేలాది వంటవాండ్రతో కూడ అయోధ్యకు పోవు మార్గమందుండెడి మజిలీలకు ముందుగనే రవాణా చేయించెను.

జనకచక్రవర్తి అల్లుండ్రకు, కూతుళ్లకు, వియ్యంకునికి, పెండ్లివారికి కుప్పతిప్పలుగ ఇచ్చిన అమూల్య వస్తుసంపద ఇంతింతని ఊహింపరానిది.

పెండ్లివారి ప్రయాణవార్త చెవుల బడగానే రాణులు సీతావియోగము తలచుకొని శోకతప్తులైరి. వారు జానకిని ఒడిలోనికి తీసుకొని ముద్దులాడి, ఆశీర్వదించి ఆమెకు అనేకములైన నీతులు బోధించిరి. "బిడ్డా భర్తకు ప్రియముగా నడుచుకొనుము అఖండమాంగల్యము పొంది వర్ధిల్లుము. అత్తమామలను, గురుజనులను శ్రద్ధాభక్తులతో సేవించుము. భర్త అభిలాషకు అనుగుణ్యముగ ప్రవర్తించుము" అని రాణులు సఖులు ఇతర అంతఃపుర స్త్రీలు ఒక్కొక్కరికి హిత వచనము లుపదేశించి దీవించిరి.

అప్పుడు శ్రీరాముడు తన తమ్ములతో కూడి అంతఃపురమునకు సెలవు తీసుకొనుటకై వచ్చెను. ఆ రాకుమారులను చూచుటకు స్త్రీలు, పురుషులు బాలురు గుంపులు చేరిరి. రాణులు శ్రీ రామాదులను సమీపించి ఏలాటి సంకోచము లేకుండ వారి యెడల తమకున్న ప్రేమానురాగములు వ్యక్తపరచిరి. వారు రామ భరత లక్ష్మణ శత్రుఘ్నులకు అభ్యంజనము చేయించి, వివిధ పక్వాన్నములతో విందు చేసిరి. శ్రీరాముడు మృదు మధుర వాక్కుల రాణులను సంబోధించి—"తండ్రిగారు అయోధ్యకు పయనము గాదలంచి మీవద్ద సెలవు పుచ్చుకొనుటకు మమ్ము పంపిరి. తల్లులారా! మమ్ములను మీ బిడ్డలుగా భావించి వెళ్లుటకు అనుమతించవలసిన" దిగా కోరెను.

వారి మాటలు విన్న రాణివాస స్త్రీలు ప్రేమోత్కంఠలై కొద్దిసేపు మాట్లాడలేకపోయిరి. వారు తమ కుమార్తెలను ఒకసారి మనసారా కౌగలించుకొని వారి భర్తల చేతులలో బెట్టిరి సీత తల్లి చేతులు జోడించి రామునితో ఇట్లనెను.

"నాయనా! ఈ బిడ్డను మేము, మా కుటుంబీకులు మా ప్రాణములవలె చూచుకొని యుంటిమి. బుద్ధిమంతుడవగు నీవు సీత గుణశీలములు గుర్తించి ఈమెను దాసిగా అనుగ్రహింపుము."

ఈ మాటలు ప్రేమ వాత్సల్యము, అనురాగము ముప్పిరిగొనుచుండ ఆమె గద్గదకంఠయై పలికెను. రామచంద్రుడు నమ్ర భావముతో వారికి సమాధానమిచ్చి, వారి పాదములకు నమస్కరించి సెలవు తీసుకొనెను.

ఆడబిడ్డలను సాగనంపునపుడు ఆ తల్లులకు కలిగిన ఆవేదన ఇంతింతని చెప్పరానిది. రాణులు సఖులు దాసదాసీజనము సీతను విడువలేక విడువలేక జాలిగొని వ్యధచెందిరి.

సీత పెంచబడిన మచ్చిక చేయబడిన శుకపిక శారికాది ఖగ మృగములు సైతం దీనత్వము బొంది వ్యాకులపడెను.

సీతను జూచినపుడు జనకుని వైరాగ్యము దిశలకు పరుగులెత్తెను. పుత్రికా వియోగముచే వికలచిత్తుడైన రాజుకు సచివులు సామంతులు ధైర్యము చెప్పి ఓదార్చిరి. తుదకు తండ్రి కండ్లనీళ్లతో బిడ్డకు ఎన్నియో నీతులు గరపి దీవించెను. పిమ్మట మైథిలిని బంగారుపల్లకి యందు శుభలగ్నమున కూర్చుండబెట్టి జనకుడు సజల నేత్రములతో ఆమెను సాగనంపెను. అక్కడనుండి విదేహరాజు సచివ సమేతుడై సాకేతపతిని సాగనంపుటకు నడచి వెళ్లెను.

పెండ్లివారి చతురంగ బలములు, వాహనములు ప్రయాణమునకు సిద్ధమై నిలచియుండెను. శుభసూచకముగ శంఖము, శహనాయి, తుతారా, భేరి, మృదంగ, తాళధ్వనులు మ్రోగెను. శుభ శకునములు గన్పట్టెను. దశరథమహారాజు బ్రాహ్మణులను నగర ప్రముఖులను, యాచకులను, పరిచారికులను ఉత్సాహముతో భూరి భూరి దాన మర్యాదలచే సత్కరించి వారినుండి వీడ్కోలు తీసుకొనెను.

దశరథుడెంత చెప్పినను ప్రేమవశుడైన జనకుడు వారిని వదలిపెట్టి వెనుకకు మరలి రాలేకుండెను. "మహారాజా! మీరు చాల దూరము వచ్చితిరి." అని దశరథుడు మృదు వచనముల స్నేహపూర్వకముగ పలికెను. అంతట జనకుడు రథము దిగి కన్నుల అశ్రుధారలు గట్టుచుండ కరములు ముకుళించి వియ్యంకునితో "మీరన్నివిధముల నన్ను కృతార్థుని జేసితిర" ని స్తుతించెను.

తుదిసారిగ జనకుడు వశిష్ఠ విశ్వామిత్రాది మునీశ్వరులకు వందన మిడి, వారి ఆశీర్వాదముల గ్రహించెను. జనకుడు శ్రీరాముని సాక్షాత్ భగవత్స్వరూపుడుగా భావించి అతనిని పలువిధముల ప్రస్తుతించి ప్రణామ మొనరించెను. రాముడు తన తండ్రి, గురువులకు వలెనే మామకు నమ్రుడై నమస్కారము చేసెను.

పిమ్మట మిథిలేశుడు భరత లక్ష్మణ శత్రుఘ్నులను కలుసుకొని వారివద్ద సెలవు తీసుకొని గృహాభిముఖు డయ్యెను. అంతట 'బరాత్' అయోధ్యకు పయనము సాగించెను. దారిలో తటస్థించు గ్రామస్థులకు వారు సంతోషముతో విందులు చేయుచూ ఒక శుభదినమున అయోధ్య చేరిరి.

పెండ్లివారి ఆగమన వార్త తెలియగనే అయోధ్యవాసుల ఆనందోత్సాహములు పరవళ్లు త్రొక్కెను. గృహములు, గృహాంగణములు, వీధులు చతుష్పథములు వివిధ భంగుల శృంగారించిరి. పట్టణమంతయూ పన్నీట తడిపి పరిమళ ద్రవ్యములు వెదజల్లి మంటప ధ్వజ తోరణ పతాకములు కట్టిరి. ఫల పుష్పములతో కూడిన పచ్చని చెట్లు అచ్చటచ్చట నాటిరి. శుభసూచకముగ పూర్ణకుంభములు గృహాంగణములం దుంచబడెను. రాచనగరు సమస్తయిశ్వర్యముల దివ్య—దీప్తులచే వెలుగొందజేయబడెను.

పురంధ్రీమణులు మంగళహారతులు బట్టుకొని గుంపులు గుంపులుగా కదలిరి. సందడి సంబరము లతో రాచనగరు కోలాహలముగా నుండెను. కౌస ల్యాది ముగ్గురు రాణులు ఉత్సాహాతిశయముచే శరీరములు పులకరింప పరవశులైరి. పసుపు, కుంకుమ, చందనము, కస్తూరి, గోరోచనము, ఫలములు, పుష్పములు, పెరుగు, అక్షతలు, నవ ధాన్యములు, వక్కలు, ఆకులు, తులసీదళములు మున్నగు మంగళ సుగంధ ద్రవ్యములు బంగారు కలశములం దిడుకొని వివిధ మంగళ వాద్యములతో పెండ్లివారికి ఎదురేగిరి.

ఆ సమయమున అయోధ్యపై ఆనందవృష్టి జరిగినట్లుండెను. అంతరిక్షమంతయూ ధూప ధూమములచే శ్రావణమేఘము లావరించినవా యన్నట్లు చీకట్లు క్రమ్మెను. దేవతలు దివి నుండి చెట్ల పూలు, కొంగల బారులవలె కన్పట్ట సాగెను. అచ్చటచ్చట వ్రేలాడగట్టిన నవరత్న తోరణములు ఇంద్రధనుస్సును స్ఫురింపజేసెను. వీధోపరిభాగమున నుండి తొంగి చూచుచున్న అంగనలు మెరుపుతీగలవలె తళుక్కున మెరయు చుండిరి. మంగళధ్వనులు మేఘ ఘర్జనలను తల పింప జేసెను. మండూక మయూరములవలె యాచక బృందము కోలాహలము చేయుచుండెను. పెండ్లివారు శుభముహూర్తమున నగరంలో ప్రవే శించిరి. వందిమాగధులు జోహారులు పలుకు చుండ, పురవాసులు అడుగడుగునా అమూల్య మగు కానుకలు సమర్పించుచుండ, వేద ఘోషలు జయకారములు వివిధ వాద్య ధ్వనులు దశదిశల ప్రతిధ్వనించుచుండ, సువాసినులు, మంగళ హారతులు బట్టుచుండ భూలోక దేవలోక వాసులు తన్మయులై చూచుచుండ పెండ్లివారు రాచ నగరు చేరిరి. రాణులు తమ కుమారులను, కోడండ్రను కన్నులారా చూచి బ్రహ్మానందము పొందిరి. వారు వధూవరులకు హారతులుబట్టి మణి రత్నములచే దృష్టితీసి, అర్ఘ్యప్రదానము చేసి నగరులోనికి తీసుకొనిపోయిరి. అచ్చట అత్యంత మనోజ్ఞమగు నాలుగు సింహాసనములపై ఆ దంపత లను కూర్చుండబెట్టి ధూపదీప నైవేద్యాదులతో వధూవరులను వేదసమ్మతముగ పూజించిరి. నేత్రపర్వమగు ఆ సుందర దృశ్యమును తిలకించి— పరమ తత్త్వము పొందిన యోగివలె, అమృతము లభించిన రోగి భంగి, పెన్నిధిగన్న పేద చందమున, చింతామణి చిక్కిన జన్మ దరిద్రునివలె ఆ తల్లులు సమస్త మనోరథములు ఈడేరినంత మహదా నందము పొందిరి.

తదనంతరము సాకేతపతి సర్వులను మణి భూషణ వసనాదులచే సత్కరించి సాగనంపెను. పిమ్మట గురు బ్రాహ్మణులతో గూడి రాజు అంతఃపురమునకు వెళ్ళెను. అచ్చట కులాచార ప్రకారము చేయవలసిన విధులన్నియూ పూర్తిచేసి సతీసుతులతో కలసి రాజు వసిష్ఠునికి, విశ్వా మిత్రునికి పాదపూజ చేసి వారికి తమ కృతజ్ఞత తెలియజేసెను. సర్వ సౌకర్యములు కల ఒక విడిది గృహమందు విశ్వామిత్రుడు నివసించుటకు ఏర్పాట్లు జరిగెను. అటుపైన నగర ప్రముఖులను, విప్ర వనితలను, ముత్తయిదువులను రావించి వారికి భూపతి భూరి భూరి దానధర్మాదులు చేసి సన్మా నించెను.

ఇవ్విధముగ రాజు సర్వ జనులను సన్మానించి, మహదానందముతో మహలులోనికి వెళ్లి కొడుకు లను కోడండ్రను దగ్గర చేరదీసి, మనసారా వారిని ముద్దిడుకొని ప్రసన్నుడాయెను. రాజు రాణివాస స్త్రీలకు పెండ్లి జరిగిన తీరు, జనకుని వైభవ మర్యాదలు మొదలగు వివాహ విషయ ములు సవిస్తరముగ చెప్పి వారిని సంతోష పెట్టెను.

ఆపైన దశరథుడు పుత్రులతో గూడి స్నాన సంధ్యా ద్యనుష్ఠానములు పూర్తిజేసి బంధువులు, బ్రాహ్మణులు, గురువులతో కూడి విందారగించెను. భోజనానంతరము ముత్తయిదువుల మంగళగానము లతో కొద్దికాలము హాయిగ గడపిరి. వచ్చినవారికి చందన తాంబూలాదు లిచ్చి పంపిన పిమ్మట దశ రథుడు రాణులను చేరబిలిచి వారితో ఇట్లనెను : "మీ కోడండ్రు ఇంకనూ చిన్నబిడ్డలు, వారు ప్రప్రథమము పరాయివారింటికి వచ్చిరి. వారిని మీరు కనురెప్పలవలె చూచుకొనుడు, ప్రయాణ బడలికచే అలసి యున్నవారిని సుఖముగ శయ నింపజేయుడు" అని చెప్పి భూపతి నయనాభి రాముడగు శ్రీరాముని స్మరించుకొనుచూ విశ్రామ గృహమునకు వెళ్లెను.

రాజుగారి యాజ్ఞ ప్రకారము రాణులు శయన గృహము చక్కగ నలంకరించిరి. రత్నఖచితమగు బంగారు చాందినీ మంచము మీద పాల నురుగు వంటి తెల్లటి దుప్పట్లు పరచి శ్రేష్ఠమైన దిండ్లు వేసిరి. ఆ మణిమయ మందిరము సుగంధ ద్రవ్యములచే వెలుగొందెను.

"ఏమంత బాగా రాయలేదు టండీ? అయినా వాడి తప్పే ముంది! వాడు పుట్టకముందు విష యాలు అడిగితే వాడెలాగా రాస్తాడు చెప్పండి!" పంతులు గారి భార్య సమాధానం!

చంద్రశేఖరరావు (చిట్టూరు)

రామ, భరత, లక్ష్మణ, శత్రుఘ్నులు తమ తమ శయన మందిరములకు వెళ్లి శయనించిరి. ముగ్గురు తల్లులు సెజ్జపై పవళించియున్న శ్రీరాముని సమీపించి అతని సుకోమల సుందర శరీరమును ముద్దిడుకొని ఇట్లనిరి : "బిడ్డా! దారిలో తాటకిని ఎట్లు సంహరించితివి పెద్ద రాక్షసులగు మారీచ సుబాహుల నెట్లు మర్దించ గలిగితివి! కౌశికుని కటాక్షమువలన అన్ని విద్యలు అభ్యసించి యాగరక్షణ చేయగలిగితివి. నీ పదరజము సోకి మునిపత్ని తరించె గదా! వజ్రసన్నిభమగు ముక్కంటి వింటిని నిండు సభలో ఖండించి విశ్వ విజయము చేపట్టితివే! సోదరులతో కూడ వివా హము చేసుకొని శుభముగ ఇంటి చేరుకొంటివి. పుత్రా, మానవులకు సాధ్యముకాని ఇన్ని కార్యము లను ఆ కౌశికుని కృపాకటాక్షమున వలననే సాధించ గలిగితివి నాయనా, చంద్రబింబము వంటి నీ ముద్దు ముఖము ఇన్ని దినములకు చూచుకొని మా జన్మ తరించెను."

ముద్దు ముచ్చట్ల గొలుపు తియ్యని పలుకు లతో అతడు తల్లులకు సమాధానమిచ్చి సంతోష పెట్టెను. పిమ్మట శ్రీరాముడు శివుని, గురువు లను బ్రాహ్మణులను స్మరించుకొని సుఖనిద్ర చెందెను. నిద్రించుచున్నపుడు శ్రీరాముని ముఖశ్రీ —సంధ్యాసమయమున ముకుళించియుండు—ఎఱ్ఱ దామర వలె శోభించెను. ఆ మువ్వురు తల్లులు మణులవంటి తమ కొడుకు కోడండ్రను హృదయ మున కత్తుకొని సుఖనిద్ర చెందిరి.

మరుదినము ప్రాతఃకాలముననే వందిమాగధులు జోహారులు పల్కుచుండ రామాదులు మేల్కాం చిరి. సోదరులు నలుగురూ సరయూ నది కెళ్లి స్నాన సంధ్యాద్యనుష్ఠానములు నిర్వర్తించిరి. తండ్రివద్దకు వచ్చి, సభల నలంకరించిరి. అచట వారికి వసిష్ఠుడు చరిత్ర, ధర్మశాస్త్రమునకు చెందిన కథ లెన్నియో తెలియజేసెను. వామ— దేవ వసిష్ఠాదులు గాధేయుని పూర్వగాథలు, అతని కీర్తి ప్రతిష్ఠలను వారికి వివరించి చెప్పిరి. దశరథుడు, రామలక్ష్మణులు వసిష్ఠునివలన కౌశికుని గొప్పతనమును గురించి విశదముగ తెల్సుకొని ఆ మహా త్ముని కృపా కటాక్షములకు పాత్రులైనందుకు అమితానందము పొందిరి. వివాహ కంకణములు విస ర్జింపజేసిన శుభదినమందు గొప్ప పండుగ చేయ బడెను. ఇవ్విధముగ ఉత్సవోత్సాహములతో కొన్ని దినములు గడచెను. విశ్వామిత్రుడు ప్రతినిత్యము ప్రయాణ మగుచుండెను. కాని, రాజు భక్తికి, శిష్యుల ప్రేమకు వశుడై వారిని వీడలేకపోయెను. ఒకదినము కౌశికుని ప్రయాణము స్థిరపడెను. సాకేతపతి దశరథుడు సతీసుతులతో గాధేయుని ఎదుటకు వచ్చి నత శిరస్కుడై—

"మహాత్మా! సర్వ సంపదలతో కూడిన నా యావద్రాజ్యము మీది, మే మందరము మీ సేవకులము, ఈ బిడ్డలపై మీ కృపాదృష్టి సర్వదా ప్రసరింపజేసి, అపుడపుడు దర్శన భాగ్యము కలుగుచుండునట్లు కరుణించవలసిన ద"ని ప్రార్థించి ముని పాదములకు సాష్టాంగ నమస్కారములు చేసెను. విశ్వామిత్రుడు ఆప్యాయ ముతో వారందరినీ ఆశీర్వదించి నిజాశ్రమమునకు జనెను.

అటుపిమ్మట రాజు ఇతరులందరినీ ఇండ్లకు పోవుటకు సెలవిచ్చి తాను కుమారులతో గలసి నిజ భవనమునకు చనెను. శ్రీరాముడు వివాహము చేసుకొని స్వగృహము చేరుకొని నప్పటినుండి అయోధ్య ఆనందమునకు నిలయమయ్యెను.

శ్రీ సీతారాముల దివ్య చరిత్ర కవులకు పావన కరమైన దనియూ, సకల మంగళములకు మూల మనియూ తెలుసుకొని, నా (తులసీదాసు) వాక్కు లను పవిత్రము చేసుకొనుటకై కొద్దిగ వర్ణించి చెప్పితిని.

శ్రీ సీతారాముల వివాహఘట్టమును ఎవరు ప్రేమతో గానము చేయుదురో, ఎవరు ఆలకింతు రో వారు నిత్యోత్సవము లనుభవింపగలరు.

ఇతి శ్రీమద్రామ చరిత మానసే,
సకల కలి కలుష విధ్వంసనే,
విమల సంతోష సంపాదనే,
నామ ప్రథమః సోపానః సమాప్తః!

(బాలకాండ సమాప్తము.)

"వామాంకేచ విభాతి భూధర
సుతా దేవపగా మస్తకే,
భాలే బాల విధుర్గలేచగరలం
యస్యో రాసి వ్యాలరాట్
సోయం భాతి విభూషణః సురవరః
సర్వాధిపః సర్వదా
శర్వః సర్వగతః శివః శశినిభః
శ్రీ శంకరః పాతుమాం.
ప్రసన్నతాం యాన గతాభిషేక
తస్తథా నమమ్లౌవన వాస దుఃఖతః
ముఖాంబుజ శ్రీ రఘునంద స్యమే
సదాస్తు సామంజులః మంగళప్రదా

శ్రీమద్గురు పాద ధూళిచే నా మానస దర్పణమును మలిన రహితముగా చేసుకొని చతుర్విధ పురుషార్థముల నొసంగు శ్రీరాముని యశోగాథను కీర్తించుచున్నాను. (తులసీదాసు)

పట్టాభిషేక ప్రయత్నము

వివాహానంతరము శ్రీ సీతారాములు స్వగృహమునకు వచ్చి నప్పటి నుండీ నిత్యకల్యాణము పచ్చతోరణమై అయోధ్య ఆనందోత్సాహముల మునిగి తేలు చుండెను. కొండలపై బడిన వాననీరు సముద్రము చేరునట్లు, ఏడేడు పధ్నాలుగు లోకములందలి సకల సుఖ సంపదలు అయోధ్య నాశ్రయించినవా యన్నట్లు సిరి సంపదలతో సాకేతపురి తులతూగు చుండెను. నిత్యమూ శ్రీరామ చంద్రుని ముఖారవింద మవలోకించి ఆనందించుచున్న ఆ పురవాసుల భాగ్యమే భాగ్యము. సకల గుణధాముడైన శ్రీరాముడు యెపుడు యువ రాజు పదవి పొందునా యని ఆయూరి వారు ఉవ్విళ్లూరుచుండిరి. ఒక దినము రాజసభలో కొలువుదీరి యున్న సుకృతాత్ముడగు సాకేతపురాధీశుడు అద్దములో తన ముఖము చూచుకొని కిరీటము సవరించుకొనెను. ఆ సందర్భమున— "రాజా ! తనయునికి పట్టముగట్టి జీవితము సఫలము చేసుకొనుము—" అని ముసలితనము చెప్పుచున్నదా అన్నట్లు చెవుల దగ్గర తెల్లబడిన వెంట్రుకలు కొన్ని రాజునకు కనబడెను.

మనస్సునకు ఈ విషయము తట్టగనే మహారాజు ఒక శుభ సమయమున కుల గురువగు వసిష్ఠుని సమీపించి— "మహాత్మా ! మీ శుభాశీస్సులే నా కడుపున రాముడై అవతరించెను. సచివులు సేవకులు మిత్రులు శత్రువులు, సర్వులూ నాతో సమానముగా ఘన శ్యాముని ప్రేమించు చున్నారు. గురు పాదములు సేవించి నందుననే నాకీ అదృష్టము సంప్రాప్తించెను. స్వామీ నేను జీవించి యుండగనే శ్రీరాముని రాజ్యాభిషిక్తుని చేసి చూడవలెనను అభిలాష ఒకటి శేషించియున్నది. అది నెరవేరిన పిమ్మట నాకు జీవించిననూ, మరణించిననూ కొరతలేదు. కరుణించి నా కోరిక సఫలీకృతం చేయ వలసిన"దని నృపతి నమ్రుడై నివేదించెను.

రేని అభిలాషకు వసిష్ఠుడు హర్షించి— "ఓ భూపతీ ! నీ కడుపున లోకారాధ్యుడైన ఆ పరమాత్ముడే రాముడై అవతరించెను. రాముడు రాజ్యాభిషిక్తుడైన దినమే శుభదినము. కనుక తక్షణమే రాజ్యసభను సమావేశ పరచు" మని గురువు వాక్రుచ్చెను. కులగురువు ఆమోదించి నందుకు రాజు ముద మందెను. తక్షణమే అతడు సుమంత్రుని పిలువనంపి అతనితో—

"సచివోత్తమా, శ్రీరాముని యువరాజుగా చేయుటకు గురువు సమ్మతించెను. ఈ శుభవార్త మన పరిషదులకు ప్రియమైన యెడల, పట్టాభిషేక మహోత్సవమునకు కావలసిన యేర్పాట్లు చేయించు" మని రాజాజ్ఞాపించెను. సచివులందరూ శ్రీరాముని యువరాజు చేయుటకు ఏక కంఠముతో తమ హర్షా మోదములు తెలియ జేసిరి.

అంతట గురువు పట్టాభిషేక మహోత్సవమునకు కావలసిన పుణ్యనదీ జలములు, ఓషధులు, సుగంధ ద్రవ్యములు, చామరము, మృగ చర్మము, నవరత్నములు, నవధాన్యములు, చీని చీనాంబరములు మున్నగు వస్తువులు సేకరించుమని చెప్పి, పట్టణ మలంకరింప జేసి ఉత్సవ కార్యక్రమములు ప్రారంభించుమని సుమంత్రునికి సూచించెను.

వసిష్ఠుని సూచన ప్రకారము పచ్చని ఫల వృక్షములతో, పందిరులతో, ధ్వజతోరణ పతాకములతో నగర మలంకరింప బడెను.

పట్టణము యొక్క బాహ్యాంతరా[illegible] పరచి, ఇండ్ల ముంగిట కలశములు ఉంచి కులదేవతలను పూజించిరి.

శ్రీరామునికి శుభము కలుగుటకై రాజు దేవతలను సత్కరించెను. యువరాజు పట్టాభిషేక వార్త చెవుల బడగనే పట్టణ పౌరులు ఉత్సాహముతో వివిధ వాద్యములు ప్రయోగించి హర్షితులైరి.

ఆ సమయమున సీతారాములకు శుభ శకునములు కన్పట్టెను. "నా ప్రియ సోదరుడైన భరతుడు మేనమామ గృహమునకు వెళ్లి బహు దినము లాయెను. ఈ ప్రపంచములో నాకు భరతునికంటె ప్రియమైన వస్తువేమున్నది. బహుశా భరతుని శుభ దర్శనము త్వరలో కానున్నది. అందుకే నా శుభాంగములదురు చున్నవి కాబోలు" అని శ్రీరాముడు జానకితో పలికెను.

సుధాకరుని జూచిన సముద్రముప్పొంగిన విధమున ఈ శుభవార్త వినినప్పుడు అంతఃపుర కాంతలు ఆనందముతో పరవశులైరి. కౌసల్యాది రాణులు పరిచారకులకు బహుమతులిచ్చి, శ్రీరామునికి శుభము కలుగుటకై గ్రామ దేవతలకు,



నాగులకు బలులిచ్చెద మని మ్రొక్కు లిడుకొనిరి.

కోసలపతి అభ్యర్థన పురస్కరించుకొని గురువు స్వయముగా వెళ్లి సీతారాముల కీశుభవార్త తెలియ బరచి "రామా, ఈ కార్యము నిర్విఘ్నముగ నెర వేరుటకై నీవు నేడు సంయమ శీలుడవై శుచిగా నుండవలసినదని" చెప్పి వెళ్లెను.

తాను యువరాజు కానున్న సంగతి తెలుసు కొని శ్రీరాముడిట్లు తలపోసెను.

"మేము నలుగురన్నదమ్ములము ఒకేమారు జన్మించితిమి కదా ! ఒక కంచములో తిని, ఒక మంచములో పవ్వళించి, ఒకే చోట ఆడు కొంటిమి మా నల్వురికీ నామకరణములు, ఉపనయన ములు, వివాహాదులు ఏక కాలముననే జరిగెను. కానీ ఇప్పుడిందుకు భిన్నముగా అనుజులను వదలి పెట్టి అగ్రజుడొక్కడే యువరాజు కావలసి యున్న సాంప్రదాయము నిష్కళంకమైన మా సూర్యవంశమునకు ఉచితముగా లేద"ని భ్రాతృ ప్రేమచే అతడు బాధ పడెను.

నగర మంతటా ఆబాల గోపాలము ఆనందో త్సాహములతో వివిధ వాద్యములు ప్రయోగించి వేడుకలు చేయసాగెను. "ఆహా ! భరతుడు త్వరగా వచ్చినట్లైన కన్నులారా ఈ యుత్సవము చూడ గలుగును గదా ! రేపు ఉదయము శ్రీ సీతా రాములు సువర్ణ సింహాసనముపై అధిష్ఠించి అభిషేకము చేసుకొను శుభ ముహూర్త మెప్పుడు వచ్చునో !" యని పట్టణ ప్రజలు తమలో తాము సంభాషించుకొని సంబరపడ సాగిరి.

దేవతల భయము:

ఇచ్చట సాకేతవాసుల సంతోష మిట్లుండ, అచ్చట దివి నున్న దేవతలకు దిగులు పట్టుకొనెను. దేవత లందరూ హుటాహుటి సరస్వతీదేవి శరణు జొచ్చి ఇట్లు మొరపెట్టుకొనిరి. "ఓ పద్మజ రాణివైన వాణీ, ఎట్లయిననూ నీవు శ్రీరాముని పట్టాభిషేకము భగ్నమగునట్లు, అతడు రాజ్యము వదలి వనముల కేగునట్లు, చేసి రావలసినదని" ప్రార్థించిరి. అందుకు సరస్వతి— "అయ్యో కళకళ లాడుచున్న కమల వనమునకు హిమ పాతము కల్పించినట్లు నేను అయోధ్యా వాసుల ఆనందము అన్యాయముగా ధ్వంసము చేయవలెనా" యని సందేహించెను. అందు మీదట దేవతలు—

"అమ్మా, శ్రీరాముడు అవతార పురుషుడు, అతనికి, సుఖ దుఃఖములు లేవు. ఇక పోగా మిగి లిన వారు వారి వారి కర్మాను సారము కష్ట సుఖ లనుభవింప వలసినదే. ఇది దేవతల కార్యము. నీ వలననే సాధింప బడవలసిన యున్నది. అని వారు ప్రాణ పణముగా మొరపెట్టు కొనిరి. 'ఆహా ! జాతి దొడ్డది బుద్ధి చిన్నదిగా నున్న ఈ దివిజు లెంత ఈర్ష్యా పరులు ! అయిననూ, భావి ఫలము నాశించి ఈ కార్యము జేయుటకు సాహసించెద' నని నిశ్చయించుకొని సరస్వతి, శని దేవత వలె సాకేత పురికి పయనమై చనెను. కైక వద్ద మంథర యను మంద బుద్ధి గల దాసి ఒకతె యుండెను. అన్ని అరిష్టములకూ, అపయశస్సులకూ అది తల్లి. మంథర మనస్సు మరింత చెడగొట్టి అయోధ్య వదలి అమరలోకమునకు వెళ్లిపోయెను.

(సశేషం)

మహిళల పొదుపు రక్షణ నిధికి పదుపు

పురుషుల శక్తి దేశానికి రక్షణ నిధి



హ్యూలెట్స్ మిక్శ్చర్

వాడి వెంటనే విముక్తి పొందండి

బిడ్డలను పోషించుకోడమేగాక ఇంటిపని కూడా చేస్తూ మీరు కష్టమైన రెండు బాధ్యతలను ఒకేసారి నిర్వ హిస్తున్నారు. అలాంటప్పుడు అజీర్ణంవల్ల మీ దినచర్య చేసుకోలేక బాధపడటం దేనికి? హ్యూలెట్స్ మిక్శ్చర్ తీసుకోండి. అది త్వరగా శాశ్వతమైన నివారణ నిస్తుంది. అది జీర్ణకోశం లోపలి భాగమున సురక్షకమైన పూతగా వేర్పడి అందలి చిరాకు కల్గించు అమ్లసారములను విస్తా రము చేసి ఆహారం సక్రమంగా జీర్ణమగుటకు తోడ్పడును

హ్యూలెట్స్ మిక్శ్చర్ పిల్లల జీర్ణాశయ బాధలకు కూడా చక్కగా పనిచేస్తుంది. అధికంగా విరేచనాలవుతుంటే నల్ల మందు చేర్చిన హ్యూలెట్స్ మిక్శ్చర్ను తీసుకోండి.

హ్యూలెట్స్ మిక్శ్చర్ జీర్ణశక్తికి తోడ్పడును.



ఏ.జి. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

88/A నైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-1

JWT/CJH-1939

సుప్రసిద్ధ ఆసియా కథలు-7

ఆకు పువ్వూ లేకపోతే బోదె

రచన
ఎడిత్ ఎల్. టియెంపో
(ఫిలిపైన్స్)



సెబు విమానాశ్రయం గుంపులో మెత్తటి తోలుతో జిప్ వేసి చేసిన సంచీ పట్టుకుని నుంచున్న ఆ మనిషి తల కొంచెం నెరిసి ఉంది. నలభయ్యవ పడిలో ఉన్నాడు, కొండ చరియలాగున్న అతని నుదురు మీద నుంచి వేళ్లాడుతున్న కనుబొమలు అతన్ని దీర్ఘ చింతనలో ఉన్నవానిలాగ కనుపించేట్లు చేస్తున్నాయి. దట్టమయిన అతని పక్ష్మాల కింది కళ్ళు ఆ హాలును తరచూ కలయచూస్తున్నాయి. బలమయిన వివేకం తెలిపే కళ్ళు; 'సెమెటిక్' జాతికి చెందిన వాడా అనిపించేట్లున్నాయి. మనిలా (నగరం) వెళ్ళే విమానం ఎక్కటానికి కాచుకుని ఉన్నాడు. అప్పుడప్పుడు అతనొక విధంగా తల పైకెత్తి వంచుకునేవాడు. ఇది ఎందుకో గాని కొంచెం వికారంగానూ, మళ్లీ ఆకర్షణీయంగానూ కూడా ఉంది. అతని భుజాలు ధీమాగా, గట్టిగా కనిపిస్తున్నాయి; ఈ వాలకం కొట్టవచ్చినట్లుండటానికి కారణం అతని కళ్ల లోని కలవరానికి విరుద్ధంగా ఉండటం వల్లనేమో. ఈ వైరుధ్యం ఒక విధమయిన 'పేరు బిళ్ల' (లేబిల్) వంటిది— 'విజయం సాధించినా కలత పడిన మనస్సు కలవాడు.' అన్నట్లు.

లవుడ్ స్పీకర్ చిటపటలాడి, పలికింది. "మిస్టర్ సువెనో, మీ టికెట్ డెస్కు దగ్గిరుంది, వచ్చి తీసుకొనండి !"

ఆ వ్యక్తి తిరిగి, బల్లదగ్గరికి వెళ్లాడు. అక్కడ గుమాస్తాతో మాట్లాడి టికెట్ తీసుకున్నాడు. తర్వాత, మళ్లీ గేటు దగ్గిర తన స్థానంలో వచ్చి నుంచున్నాడు.

అదేక్షణంలో, ఒక అమెరికన్ మిషనరీ గుంపు అవతల నుంచి యువతీ యువకులిద్దరు ఇవతలకి నడిచి వచ్చారు. ఈ మనిషిని చూడగానే ఆవసరంగా అతన్ని సమీపించారు.

"అనుకోకుండా ఎవరో వస్తే ఆలస్యం అయిపోయింది, తియో ఆగుస్తో !" అంది ఆ అమ్మాయి కొద్దిగా ఆయాసపడుతూ.

ఈ జంటని చూసి ఇంచుమించు గాభరా పడ్డాడు మిస్టర్ సువెనో గాభరాతో బాటు సందిగ్ధావస్థ కూడా సంభవించినట్లుంది, ప్రయాసతో చిరాకుని కప్పిపుచ్చుకున్నాడు. ఇంకెవరయినా అయితే ఈ కర్తవ్యం ఏర్పడి నందుకు ఆనందించే వారు. ఉచితంగా సలహా ఇవ్వటంకన్నా సులభమయిన పనిలేదు కదా ! ఈ ఆలోచన రాగానే అతని మనస్సు తేలిక పడింది. తన తమ్ముడి కూతురు, అల్లుడూ వంక వంక వాత్సల్యంతో చూశాడు. సుసానా, ఫెలిక్సుల చూపులో పెద్ద వారెవరి కయినా వీడ్కోలు చెప్పే సమయంలో ఏర్పడే చిరాకు కనిపించలేదు; అందులోనూ చిన్న ఉపన్యాసం ఇవ్వటానికి సిద్ధంగా ఉన్న పెద్దకి సుసానా, ఫెలిక్సు లిద్దరూ నిశ్చింతగా ఉన్నారు. ఆ పెద్దమనిషి మనస్సులోని వ్యధ వారికి తెలీదు.

మరి కొన్ని నిముషాలలో వెళ్లిపోతాడు తను, ఏదో పెదనాన్న, పెదమామయ్య హోదాలో చెప్పే హితబోధ కాకుండా మరేదయినా చెప్పాలవి తనకి ఉందని గ్రహించాడు మిస్టర్ సువెనో, స్వవిషయాల భారం అతనికి దుర్భరంగా తోచి. ఆ క్షణంలో ఆ చిన్నవారి అమాయక మయిన వైఖరి చూసి జాలిపడ్డాడు, ఇద్దరూ రక్షణలేని వారివలె కనిపించారు అతనికి.

నిలకడ స్వభావం, దైవభక్తి గల ఫెలిక్సుకి సుసానా నిచ్చి పెళ్లిచేసి మూడు రోజులు తిరగ్గానే అతి ముఖ్యమయిన ఈ విషయం ఆమెతో చెప్పకుండా తిరిగి పోవటానికా తను ఇంత దూరమూ, సెబుకి వచ్చాడు ? యుద్ధంలో చనిపోయిన తన తమ్ముడి ఏకైక పుత్రిక, రెండేళ్ల వయసు నుంచి తన చేతికింద పెరిగింది. ఈ అమ్మాయికి ఆ సంగతి చెప్పకపోతే ఎలా ? ఆ చిన్న పిల్లే ఈ నాటి యువతి, నిదానంగా, స్వచ్ఛంగా ప్రపంచాన్ని చూడగలిగే జవ్వని. ఇంత స్వతంత్ర మయిన ఊహలు కల వ్యక్తి అని తను అనుకోలేదు. ఆమెని చూస్తూ ఉంటే ఒక మెత్తని, వాత్సల్య పూరిత మయిన జాలి ఆవరించింది అతన్ని. ఈ గడుసు తనం కింద, తేలికగా కదిలిపోయే హృదయం కలది అని తనకి తెలుసు. దృఢ మయిన మనస్సు సులభంగా, నవ్వుతూ వంగిపోగలదు. గంభీరంగా ప్రేమించగలదు. ఆమెలో దాగి ఉన్న క్షమా పూరిత మయిన సౌకుమార్యానికి, శుచికి ఎవరయినా ఆశ్చర్యపడవచ్చు.

ఈ ఆలోచనలతో, ఇంకా ఇతర ఆలోచనలతో సువెనో మనస్సు బరువెక్కి పోయింది. మృదువుగా వాటిని గురించి సుసానాకి చెప్పాలనుకున్నాడు. ఆమె ముఖంలోని వెలుగు, ఆమె తల ఎత్తి పట్టుకున్న ఠీవి, ఆమె స్వచ్ఛ మయిన, శుభ్రమయిన ఆత్మాభిమానం వీటికి చెప్పినట్లే అనుకున్నాడు.

కాని, తన మగవాడి పక్కన, యవన సంపూ

ర్ణంతో నుంచున్న ఆమె చుట్టూ రక్షణగా ఉండగలిగిన మాటలు అసలు ఏ భాషలోనూ లేవు.

—అంతే, అనుకున్నాడు. చింతా పూరితమయిన అతని కళ్లలోని లోతులు మరికొంచెం అధికం అయ్యాయి.— ఇంత సంపూర్ణం పోను, పోను ఆమెని వదిలిపోతుంది కదా! ఈ ఆలోచనలో కొత్తదనం ఏమీ లేదు. కాని అంతకన్నా స్పష్టంగా, తనకి తానయినా సరే, ఏమీ చెప్పగలిగిన స్థితిలో లేడు. అసలు, అనుక్షణం అల్లాల్లాడి పోతూ తన జీవితంలోని సంవత్సరాలను గాలించి వెతికి చూడాలనిపింపచేసే ఈ సత్యం కోసం ఇంతకి ముందు తను ఒక చూపయినా వెచ్చించలేదే! ఈ వెచ్చించక పోవటంలో ఆశ్చర్యం కూడా లేదు. తను అటువంటి మనిషి; ఇటువంటి ఆత్మ పరిశోధనకి తీరికలేని లాయరు, అవసరంలేదు. కనుక వికృతంగా కనిపించి ఉండేవి ఇటువంటి ఊహాలు. తన జీవితంలోని యదార్థాన్ని వడపోసి సుసానా కళ్లకి కట్టేట్లు చెయ్యాలి తను.

"ఒకసారి అటురండి!" అన్నాడు ఉత్సాహం తెచ్చిపెట్టుకుంటూ. "మీ పిన్ని చాలా సంతోషిస్తుంది. ఆవిడ ఎక్కడికీ కదల్లేదాయెను!"

ఆ సత్యాన్ని మాటల్లో చెప్పకుండానే సెబు వదిలి వెళ్లిపోయాడు. సుసానా సెలవు తీసుకుంటూ ముద్దు పెట్టుకుని, "చాలా కృతజ్ఞులం తియో ఆగుస్తో! నీకు ఋణపడి ఉన్నాం...." అంది దుఃఖంతో నిండిన గొంతుకతో. ఫెలిక్సు బొంగురు పోయిన కంఠ స్వరం కూడా ఆమె కృతజ్ఞతకి ఒక ప్రతిధ్వనిగా వినిపించింది. వెనక్కి తిరిగి చూసేందుకు ధైర్యం లేక నేరుగా విమానం వద్దకి నడిచిపోయాడు తను.

నేల వదిలి, కిటికీలో నుంచి కనిపిస్తున్న మబ్బు రాసుల మీద తేలిపోతూ, ప్రయాణం చేస్తున్న తనని విమానాశ్రయంలో కలిగిన ఆలోచనలే ఇంకా వెంటాడుతున్నాయని తెలుసుకున్నాడు.— బెదిరింపు కన్నా హెచ్చరిక అంటే బావుంటుందా? అందరూ చెప్పే అతి సామాన్యమయిన హితబోధలను వదలి ఎక్కడో లోతుల్లో దాగి ఉన్న సత్యాలను సుసానాకి చెప్పాలంటే ఎంత ధైర్యం, ప్రయాస కావాలి! గూళ్లలో దాగి ఉన్న వాటిని బయటికి లాగటం కష్టమయిన పని కాదు. కాని, మనుష్యులు తమ నిత్య కృత్యాలలో మునిగిపోయి తీరిక లేకుండా పోతారు.

—తనో? తనని తనే న్యాయవాది దృష్టితో పరిశీలించుకోలేదనే వప్పుకోవాలి. అయినా ఇది వట్టి పరిశీలన మాత్రమే కాదు. ఒక విధంగా పరిచయం చేసుకోవటం. ఇంత వయస్సు, అనుభవం వల్ల ఏర్పడిన దృక్పథంతో చేసుకోనవలసిన పరిచయం. కాని ఈ పరిశీలన చాలా అవసరం. తనను గురించి తను తెలుసుకుంటే, సుసానాని గురించి తెలుసుకున్నట్లే.

—తనని తనే మరొకసారి పరీక్షగా చూసుకోవాలి. ఉదాహరణకి తన కొడుకు ఫెర్డీ సంగతి తీసుకుంటే సరి + పదకొండేళ్ల ఆ అబ్బాయిలో కలిగే చైతన్యం ఆ వయస్సుకి తగినదే. అంతరిక్షయానం, విశ్వం, పరమాణు పరిశోధన.... ఫెర్డీ గదినిండా వీటికి సంబంధించిన సామగ్రే. ఎప్పుడు చూసినా వాటిలో మునిగి పోయి ఉండేవాడు.

"ఫెర్డీ ఈ శని, ఆదివారాలు క్వింటిన్‌తో గడుపుతున్నాడని విన్నానే! వాళ్లకి కొత్త మోటార్ బోట్ ఒకటి వచ్చిందిటగా?"

మూల అలమార దగ్గిర ముడుచుకుని కూర్చున్న ఆకారం కదిలింది. చీకటిగా, నిశ్శబ్దంగా ఉన్న ఆ గదిలోని పుస్తకాల వరసలు ఒక విభమయిన నిండుతనం ఆపాదించాయి దానికి. అవి కిటికీల కింద కూడా ఉన్నాయి.

"పై వారం నాన్నా! మా టీచర్ తన సొంత కాపీ ఇచ్చారు! చూడు" చదువులో మునిగినవాడు తల పైకి ఎత్తాడు. పుస్తకం అట్ట చూపించాడు.

"బావుందే! అబ్బాయి నాతో ఆఫీసుకి వస్తావా?"

"ఎందుకూ? ఇవాళ ఆదివారం కదూ?".

"నేనే డ్రయివ్ చేస్తున్నా మనిద్దరం మాత్రం వెళ్లేసి వద్దాం రేపటిలోపల కొన్ని కాగితాలు చూసి పని పూర్తిచెయ్యాలి!"

తల ఇంకొంచెం పైకి ఎత్తాడు. కళ్లద్దాల వెనక, ఎడంగా ఉన్న నల్లటి కళ్లు తనవంక పరీక్షగా చూశాయి. హఠాత్తుగా నుదురు మీద జుట్టు నెమ్మదిగా ఆడింది అనంగీకారం తెలుపుతూ. అబ్బాయి నవ్వుతున్నాడు.

"ఇప్పుడు కాదు నాన్నా. ఆఫీసులో పని చేసుకుని నువ్వే సంతోషించు! అబ్బ ఈ పుస్తకం బలేగా ఉంది!"

ఫెర్డీ మరీ సన్నగా, బలం లేకుండా ఉంటాడు. అంత చదువుకి కావలసిన శక్తి అతని దగ్గిర ఉందా? మిస్టర్ సువెనోకి ఆ చిన్న భూగోళం నమూనా సంగతి జ్ఞాపకం వచ్చింది. సెబూకి వెళ్లేముందు కారు డ్రయివర్‌తో అటువంటిది ఒక దానిని కొని ఫెర్డీకి ఇవ్వమని చెప్పాడు. అణ్వాస్త్రాలు పేల్చిన చోట్లని మరొక దానిలో వెతుకుతున్నాడు. ఎందుకంటే, అణ్వాస్త్రాల వల్లపడే విషధూళి గురించి ఆలోచిస్తున్నానని గొణిగాడు.

చూట్టానికి వాడు అమెలితా లాగే ఉంటాడు. అంతేకాదు వాడి కళ్లలో కూడా అమెలితా కళ్లలో వెలుగే కనిపించేది. ఇది మండిపోతున్న బొగ్గు ముక్క వెలుగు లాంటిది. క్రమంగా ఆరిపోతుంది. అసలు అమెలితా ఎప్పుడూ కొంచెం బలహీనంగానే ఉండేది, గత మూడు నాలుగు సంవత్సరాలు పడినంత జబ్బుపడిపోక పోయినప్పటికీ, చెక్కినట్లున్న ఆమె ముఖంలో, రెండు పల్లాలలో నుంచి వెలిగే ఆమె కళ్లు, వాటి కింద ఇంకా ఆకర్షణ కోల్పోని నోరు, బొమ్మ గడ్డం వంటి గడ్డం, పుష్కలంగా ఉన్న నల్లటి కేశ సంపద— ఇందులోనే ఆమె ఓపికంతా ప్రవహించిందా అన్నట్లుంటుంది — వీటిని జ్ఞాపకం తెచ్చుకున్నాడు. తన తల్లికి ఎప్పుడూ అమెలితా మీద ధ్యాసే. ఆవిడ పోయి రెండేళ్లు కావస్తోంది. చివరి రోజుల్లోనూ అమెలితా ఆరోగ్యం గురించే రాసేది ఆమె ఉత్తరాల్లో. ఏమిటోగాని, తన తల్లికి, అమెలితా ఆరోగ్యం మీదున్న ధ్యాస ఆమె 'మానసిక పరిస్థితిమీద' ఉండేది కాదు.

దీనివల్లనేనేమో తన ఆలోచనలు అవ్యక్తంగా ఉండి పోయాయి— తనకి కావలసిన వారి వద్ద నుంచి దూరమయి పోయాననే చైతన్యం వల్ల; ఇప్పుడు మిగిలినవి వట్టి డొల్లలే కాని వాటిలో కూడా శక్తి లేకపోలేదు. ఈ శక్తి మూలంగా బాధ కలిగేది. వర్తమానంలో పరిపూర్ణత లేదు, సుసానా, ఫెలిక్సుల సంగతి మినహాయిస్తే, పెళ్లికూతుర్లకి, చిన్న పిల్లలకి మాత్రమే పరిపూర్ణత సాధ్యం అవుతుందా?......

విమానంలో శబ్దాలు— కంఠస్వరాలు, దగ్గు, మెత్తటి నవ్వులు, ఇంజన్ మోత — చెవికి సహజంగానే ఉన్నాయి కాని మెదడుని చేరుకునే సరికి వాటి ప్రతిధ్వనికి ఏదో వింత గుణం అబ్బింది; కలలో లాగ శబ్దం తగ్గిపోయి, పీడిస్తున్నాయి. ఇంజన్ మోత మూలంగా నేమో అంతకు కొన్ని రోజుల ముందు చక్ మిల్స్‌తో అతని మోటారు బోటులో వెళ్లిన సంఘటన గుర్తుకి వచ్చింది. ఆ మధ్యాహ్నం కలిగిన అనుభూతి ఇంకా ఇంత శక్తివంతంగా ఉండి పోతుందని తను అనుకోనేలేదు. వాళ్ల మొహాలకి గుద్దుతున్న గాలి వేగం, వాళ్ల దేహాలలోకి ఇంకి నరాలలోని రక్తాన్ని కదిలించే ఎండ, చర్మానికి అంటుకుపోయి, జుట్టుని తడిపి, కళ్లని చిరచిర లాడించే నీలపు సముద్రం జల్లు, అన్నీ ఇంకా మర్చిపోలేదు తను, ఎక్కడ చూచినా నీలమే! పైన ముదురు నీలం, కింద, వారి చుట్టూ ఉప్పునీటి ఉదారంగు. ఈ నీలానికి తట్టుకోలేక చక్ ముఖం చిట్లించాడు. ఆ నీలం వేగంలో చక్ కళ్లు సగం మూత పడ్డవి. అతని ముదురు గోధుమ రంగు జుట్టు నీరు పడ్డప్పుడెల్లా నల్లగా కనిపించేది. 'ఎస్. ఎస్. దుర్బినియా' అని రాసి ఉన్న ఒక స్టీమర్ పక్కనుంచి వేగంగా వెళ్ళి పోయారు. ఆ నావ కాప్టెన్ వారి స్నేహితుడే. అంతకి వారం రోజులమునుపే ఆ నావమీద ప్రయాణం చేశాడు తను. పక్కనుంచి దూసుకుపోతూ ఉంటే పైన బ్రిడ్జి (నావమీదది) దగ్గరే నుంచున్న కాప్టెన్ రోజో తనని గుర్తుపట్టి చెయ్యి ఊపాడు. పిచ్చివాడిలాగ బోట్‌లో వెళ్ళిపోతున్న ఈ అమెరికన్ పక్క ఉన్న మనిషిని గుర్తు పట్టినప్పుడు రోజోముఖంచూస్తే తనకి నవ్వొచ్చింది.

"ఈ బోటు నాకు బాగా నచ్చింది!" అని అరిచాడు చక్."బావుంది! అంతా మంచిమనుషులే!"

చక్ ఎందుకు అన్నాడో అతనికి అర్థం అయింది. చక్ మూడు వారాల బిడ్డకి ఆపరేషన్ చెయ్యవలసి వచ్చింది. క్రిస్టియన్ డాక్టర్లున్న ఆస్పత్రిలో చేశాడు ఆపరేషన్. చక్ భార్య జీనీ అదంతా ఏదో దైవకృప అంటుంది. వేడి ఆకాశం కింద, అలల మీదుగా ఇలా వెళ్ళిపోతూ ఉంటే చక్‌కి జీవితం నిండుగా ఉన్నట్లనిపించి ఉంటుంది. నీలం, వేడి, తడి, ఉప్పదనం, ఇవన్నీ చిందుతున్న ఆ రోజులో ఏ కొంచెమూ పోగొట్టుకోకుండా ఉందామని చక్ ప్రయాస.

మిస్టర్ సువెనో కిటికీలో నుంచి కింద కనిపిస్తున్న ద్వీపం వైపు చూశాడు. పగడాల దీవి అది. దాని అంచుల మీద విరిగిపడే అలల నీలిమ మరి కొంచెం గాఢంగా ఉంది. లోపల నీలం ఆకుపచ్చ కలిసిన కొబ్బరిచెట్లు ఎండలో మెరిసి పోతున్నాయి.

ఎండా కాలంలో దినాలు ఏమిటో గాని నిశ్చలంగా ఉన్నట్లు అనిపిస్తాయి. ఒక్కొక్క ఇరవై నాలుగు గంటల వేడి, ఎండ మిగిలిన రోజుల నుంచి స్వతంత్రంగా విడిపోయి, స్పష్టమయిన నిశ్చల గుణాన్ని ఏదోలోపల బంధిచేసినట్లుంటాయి.

తుబురాన్‌లో, ఎన్నో సంవత్సరాల క్రితం, తన చిన్నప్పుడు, నది పక్కన, సెబులోని తన సొంత ఊరిలో అలాగే ఉండేది. అది లోతయిన నది. అతి నెమ్మదిగా పారేది. ఇరువైపులా నేల నీటికి కొంచెం ఎత్తుగానే ఉండేవి. తీరాల

ఆసియా కథ

వీధనే ఉన్న 'పిలి' చెట్టు నీడలు నది మీద వింతగా పడేవి. ఒక 'బరోతో'లో తను తెడ్డు వేస్తూ ఉద్ధృతంగా కదిలి వెడుతూ ఉంటే తన తమ్ముడు తమ చుట్టాల అబ్బాయిలతో పచ్చని నీటి లోతుల్లోకి దూకుతున్నాడు. తను వేసే తెడ్డు చుట్టూ నీరు కదలుతున్నట్లే లేదుకాని రెల్లు పొదల మధ్య, పాచిలోనూ ఏదో జీవాలు రహస్యంగా దాగి ఉన్నాయని గ్రహించాడు, తను.

ఒక పిలి చెట్టు నీడ కింద కూర్చుని 'క్రోషె' పని చేసుకుంటోంది వాళ్ల అమ్మ. అప్పటికే ఆమె ఆరోగ్యం చెడిపోయింది. ప్రతిసారీ, పిల్లలు నీటి కింద నుంచి జిడ్డుగా నీరు ఓడుతూ పైకి లేచి నప్పుడు భయంతో, వాత్సల్యంతో నిట్టూర్చేది.

"ఎందుకింకా అక్కడే ఉంటారు ?" అని మందలించేది. ఆమె మందలింపులు వృథా అయేవి. "ఆ పాచిలో ఎన్నో సూక్ష్మ క్రిములు...." గుండ్రటి ఆమె ముఖంలో కలవరం వల్ల ఏర్పడ్డ రేఖలు కనిపించేవి. "ఆగుస్తో, ఆ బరోతో వది లేసిరా...." ఇలా పిలుస్తూ ఉంటేనే ఆమె గొంతుక క్రమంగా తగ్గిపోయేది. ఆమె జీవితం కూడా చివరి రోజుల్లో ఇలాగే తగ్గిపోయింది. తన తల్లి జీవితం నిజంగా ఎంత సంకుచితంగా, చీలికలయిపోయి ఉండేదో ! ఇలాగ కాకుండా ఒక జీవితాన్ని తనకి ఇష్టం వచ్చేట్లు కల్పించి, ఊహించుకున్నాడు. ఒక వేసవిలో అయిపోయిన తర్వాత కూడా దానిలోని ఆనందం మిగిలిపోయిన జీవితం.

ఇటువంటి సంఘటనలు ఎందుకు గుర్తొంజేవి తనకి ? ఏమో ! సజీవంగా ఉండేవనా ? తమ కంఠాలతో బయటికి పలకాలని స్పందించే అనుభవాల వల్లనా ? పరిశీలనకి, పరీక్షకి లోనుకాని అనందాలవా ? ఈ అనుభవాలు, స్పందనలు భూతకాలానికి చెందినవి. నేటి మిస్టర్ సువెనోకి చాలాదూరం అయిపోయాయి.

తను ఎటువంటి మనిషైయి పోయాడు ?

తన భావాలు, ధర్మబుద్ధి, కర్మనిష్ఠ, ఇవి సిగ్గుపడవలసినవి కావు; లోపల అస్పష్టంగా ఉండిపోయిన సంచలనాలకి, వాటిని పూర్తిగా బయటికి తీయలేని శక్తి ఏదీ సంభవించనందుకు తాను సిగ్గుపడక్కరలేదు. సముద్రం జల్లు, పాచి

పట్టిన నది పక్కన వేసవి దినం, సుసానా ఫెలిక్సుల సాన్నిధ్యం, ఇవన్నీ తలుచుకుంటే తను సాధించినవన్నీ వ్యర్థం అనిపించ వచ్చు కాని సుసానాకి ఎదురుగా తను ఊహించగలిగినది ఏమిటి ? అనారోగ్యంతో బాధపడుతున్న భార్య, అమెలితా, అప్పటికే దూరం అయిపోయింది.

విమానం వారు చెప్పినట్లు, అణకువతో మిస్టర్ సువెనో 'సీటు బెల్టు' కట్టుకున్నాడు. రెండు గంటలు గడిచిపోయాయన్నమాట. మేఘాలని దూసుకుని మనిలా గట్టి నేలమీద ఎగురుతున్నారిప్పుడు. రెండు నిముషాలలో, ఒక కుదుపుకి సొరుగుల్లోన్నీ చెదిరి పోయాయి. కిటికీ గాజు మందంలో నుంచి తనకోసం కాచుకుని ఉన్న కారు డ్రయివర్ కనిపించాడు.

తర్వాత, నేలమీద, వేగంగా వెళ్లి పోతున్నాడు, తన ఆఫీసు వైపుకి. వీధుల మీది రద్దీలో నుంచి వెడుతున్నప్పుడు తన పరిసరాలని పూర్తిగా మర్చిపోయాడు. లాగునాలో కొబ్బరి ఎగుమతి చేసే కొత్తాదారుడి వ్యవహారాల్లో మునిగిపోయాడు. బయలుదేరిన అరగంటలో కారు ఆఫీసు ముందు వచ్చి నిల్చుంది. మధ్యాహ్నం రెండు గంటలకి ఉండే రద్దీని బట్టి ఇది మంచి వేగంగా వచ్చినట్లే అర్థం. ఆఫీసు జోన్స్ వంతెన దగ్గర, ఎస్కోల్టాలో ఉంది. కారుదిగి, సుపరిచిత మయిన మెట్లు ఎక్కి వెళ్లాడు. లిఫ్ట్‌లో వెళ్లటం అంటే అతనికి ఇష్టం లేదు. ఎయిర్ కండిషన్ నెమ్మదిగా శబ్దం చేస్తున్న గది ప్రవేశించి తన డెస్కు వెనక కూర్చున్నాడు. తన మెదడులో మెదులుతున్న ఆలోచనల కదలికలకి ఇది వంత పాడినట్లుంది. పక్క గదిలోకి వెళ్లి ఆరు మందిని పిలిచి ఏవేవో పనులు చెప్పాడు. బల్ల మీద మీట నొక్కపోతూ ఉండగా ఒక పొట్లం కనిపించింది. దాని మీద, 'ఫిలిప్పయిన్ ఎడ్యుకేషన్ కంపెనీ నుంచి' అని రాసిఉంది. తన పేరు రాసిన దస్తూరి కారు డ్రయివర్‌ది అని గ్రహించాడు. "ఫెర్డీకి ఇవ్వమంటే ఇక్కడ ఉంచాడేమిటి ? అని గొణుక్కున్నాడు. పొట్లం విప్పాడు. చిరాకుతో అతని వేళ్లు వేగంగా పనిచేశాయి. రంగుల భూగోళం రెండు చెక్కలుగా బల్లమీద పడింది, "సోహం" సే శబ్దం చేస్తూ, విడిపోయిన గోళం వంక చూసి, "ఫరవాలేదు. పాకింగ్ కోసం ఇలా విడదీశారు. !" అనుకున్నాడు.

ఆ గోళం సగాలు చూసి మిస్టర్ సువెనో ఒక క్షణం అనుకున్నాడు : నా ఆత్మ పరీక్ష ఫలితాలు ఇంత కసిగా ప్రదర్శిస్తోంది విధి, అని. తనే నిర్మించిన యంత్రంలో నుంచి బయటికి వచ్చిన ఒక దేవుడు వ్యంగ్యంగా చేసిన పని లాగుంది, అనుకున్నాడు. తనకొక పాఠం నేర్పాలనా ? సరే, అనుకుని రెండు సగాలని, చెరొక చేతిలోకీ తీసుకుని గోళం పూర్తి చేయ పోయాడు. కాని పరధ్యాన్నంగా ఉన్నాడు. చేతులు సరిగ్గా పనిచెయ్యటం లేదు. చనిపోయిన తన సోల్జరు తమ్ముడిని గురించి ఆలోచించటం లేదప్పుడు— రత్నం కోసం హృదయాన్ని అమ్మెయ్య రాదని పరిహాసంగా అన్నాడు అతనే, వ్యాపారం అనే గట్టి—చల్లని—రత్నం. తన జీవితం యొక్క సగాలని గురించి ఆలోచించటంలేదు, అప్పుడు. ఇవన్నీ పక్కకి తోసేసి, తన జీవితానికి అతీతంగా, లెక్క చెయ్యకుండా ఉండటానికి వీలులేకుండా ఉన్న విషయాన్ని గురించి ఆలోచిస్తున్నాడు. అనుభవం, దాని జ్ఞాపకం ఎంత వేర్వేరయిపోయి బయటికి చెప్పేందుకు కూడా వీలులేకుండా పోతాయి అనుకున్నాడు, ఈ రెండింటినీ చేర్చే విధానం లేదనేది ఒక పెద్ద సత్యం.

ఎవరికి ఏది వీలయితే అది చేస్తారు. తనకి వీలయింది తాను చేశాడు. ఒక చల్లని, గట్టి యదార్థాన్ని ఏరుకున్నాడు తను. ఏది మంచి దనుకుంటే ఆ పని చేస్తాడు తను. గోళాన్నంతా అసంపూర్ణంగా పరిశీలిస్తాడు — తర్వాత సింహావలోకనం చేసి, సంవత్సరాల తర్వాత మార్చేస్తాడు. బుద్ధితో గ్రహిస్తాడు.... అయితే ఆమెలితా సంగతి ఏమిటి? ఆమె జీవిత కాలంలో ఆమెని అర్థం చేసుకోవటం ఎలా ?

గోళం సగాలు అతుక్కున్నాయి. మిస్టర్ సువెనో దాన్ని కొంచెం వ్యంగ్యంగా తిప్పి చూశాడు. కాని వ్యంగ్యంతో బాటు ఉల్లాసం కూడా కలిసి లేకపోలేదు. వ్యవధి, సహనం ఉంటే దానిమీద ఏ ప్రదేశాన్నయినా పోల్చుకోవచ్చుకదా ! ★

నీరజ పెళ్ళి

15 వ పేజీ తరువాయి

రాత్రులలాగే తన నిశ్శబ్దాన్ని భూమి మీద పరుచుకుంది. కిటికీలో నుంచి వచ్చే చల్లని గాలి నా ఒంటరి తనానికి భయాన్ని ఆపాదిస్తోంది. రాధకి జ్వరం వచ్చినప్పటి నుంచి నాకు నిద్రలేదు. ఉయ్యాలలో రాధకి ఇప్పుడే నిద్రపట్టింది.

"అతడెంత నిశ్చితంగా నిద్ర పోతున్నాడు ! పాపాయిని గురించి నా మనసులో ఉన్న ఆవేదన అతడికి ఉండదా.

అతడు తండ్రి—నేను తల్లి. ఇద్దరూ సమానం కాదా ! ప్రేమ పిల్లలమీద ఇద్దరికీ ఒక రకంగా ఉండదా ! ఈ ప్రేమ— మమకారమే కదా నన్ను బాధ్యతకి బాధకి గురిచేస్తుంది !

మనసులో ఆరాటం— అతడు నిద్రపోతున్నాడు. మృత్యువును గురించి ఊహ నరనరాలని కృంగదీస్తుంది.

అతడు ఉండగా ఏమిటి నాకీ ఒంటరితనం ! అతడిని లేపి నా భయం చెపితే, అతడి కౌగిలిలో, ఓదార్పులో నాకు శాంతిలభించదూ ! అనవసరంగా ఎందుకీ ఆరాటం ! అతడిని చూసి అసూయపడటం

కాని— అతడు నిద్రమత్తులో "నీకు ఊరికేనే భయం. మేలుకుని ఆలోచిస్తూ ఆరోగ్యం పాడు చేసుకోకు. పడుకో." అన్నాడు. నిద్రలో లీనమైపోయాడు. విసురుగా వెళ్ళి కిటికీ దగ్గర నుంచుంటే చల్లగాలి మొహం మీద కొట్టింది. మనసు కఠినమై పోయింది. భయం దూరంగా పోయింది. ఈ నిశ్శబ్ద నీరవ నిశీథిలో ఏవో ఏవో జీవిత సత్యాలు గోచరిస్తున్నాయి—

నేను ఒంటరిదాన్ని— ఏ రెండు ఆత్మలూ ఏకం కాలేవు. అది వృథా ప్రయత్నం. నా ఉన్నతి నేనే చూసుకోవాలి. నా సుఖం శాంతి నేనే వెతుక్కోవాలి. "ఇతడా పురుషుడు ! ధీరోదాత్తుడు ! కాదు స్వార్థపరుడు."

* * *

"శాంతి ఎట్లా లభిస్తుంది ! మమకారాలు చంపుకోలేనంత కాలం శాంతి ఉండదు. నా సుఖం స్వతంత్రంగా ఉండ గలిగినది. ప్రతి విషయానికీ అతని మీద ఆధారపడటం కూడా నన్ను హీనస్థితికి—అసూయా ద్వేషాలకి గురిచేస్తోంది.

స్వతంత్రంగా ఉండగలిగితే అతడిని ఎందుకు ద్వేషించటం ! నా సుఖ శాంతులు నాకు లభిస్తే నేను కూడా అతడి లాగ నవ్వుతూ తిరగగలను. ఏమైనాసరే నేను గ్రాడ్యుయేట్ అవుతాను. ఆర్థిక స్వాతంత్రం లేనిదే ఒక్క అడుగు ముందుకు వెయ్యలేము. ఉద్యోగం చేస్తూ— పిల్లల్ని ఆయా చూస్తుంటే నా సుఖ శాంతులు నేనెందుకు వెతుక్కోలేను !


ఇంటర్ పరీక్షలు నెలరోజులు ఉన్నాయి. ప్యాసవ్వాలని చాలా పట్టుదలగా ఉంది. శ్రద్ధగా చదువుతుంటే.

"ఇట్లాగ ఉండి, పరీక్షకి ఏం వెడతావు !" అన్నాడుఅతడు. అప్పటికి ఏడవనెల—రాధతరవాత.

"ఏం ఇంత కష్టపడి చదివిమానెయ్యమంటారా!"

"సెప్టెంబర్‌కి వెళ్ళవచ్చు. ఈ ఆకారంతో—

Eight new fashion-fresh colours!



Choose your shade of creamy HI-FI lipstick from this exciting range! Luscious, light, bright colours from party pinks through golden-orange tones to brilliant clear reds.

MAX FACTOR

SOLE SELLING AGENTS. T. T. KRISHNAMACHARI & CO.

BOMBAY - CALCUTTA - DELHI - MADRAS

© 1963 Max Factor & Co All rights reserved under International Copyright Conventions

Aiyars OC, 245B

నీరజ పెళ్ళి

అందరూ నవ్వరా, నీకేమో ! నాకు చాలా సిగ్గుగా ఉంటుంది.''

''అవును, మీరు మనుష్యులు ! ఎవరు నవ్వినా నేను పరీక్షకి వెడతాను. నాకు సిగ్గులేదు. అప్పటికి ఇంకా నెలవ్యవధి ఉంటుంది, నాకు భయం లేదు.''

''ఎందుకంత పంతం నీకు....''

జలజలా నీళ్ళు రాలాయి కళ్ళలో నుంచి.

''నాకు పంతం ఎందుకు ! గుక్కెడు విషం దొరికితే....''

అతడి ముఖం వెలవెల బోయింది.

''అటువంటి మాటలని నన్ను కష్టపెట్టకు'' అన్నాడు. అతడి ముఖంలో బాధ నన్ను తాకింది. చేతులలో ముఖం కప్పుకుంటే దుఃఖం ముంచుకు వచ్చింది.

''నేనూ ఏదీ సాధించలేను ! ఏదీ సాధించలేను !'' నాలోనే ఆ వేదన పడుతున్నాను. ముఖం మీద నుంచి చేతులు, తీసి కన్నీటిని తుడుస్తూ.

''పోనీ నీ ఇష్టం వచ్చినట్లే......'' అన్నాడు.

''నాకు అర్థం కాదు. నేను మిమ్మల్ని నొప్పించలేను. కానీ ఎందుకు ఇట్లాగ ప్రవర్తిస్తానో నాకే అర్థం కాదు.'' అని అంటుంటే నా మనసు మమకార పూరితమై పోయింది.

అతడు ''మీ ఆడవాళ్ళంతా అంతే.'' అన్నాడు.

పోయిన కోపం, వ్యథ తిరిగి వచ్చాయి నాలో

''నేనూ అందరివంటి దాన్నే, అతడికి నేనేమీ ప్రత్యేకత కాదు. ఒక ఆడదాన్ని అంతే.'' ఈ హృదయంలోని ఆవేదన, బాధ ఇక్కడే అణగారి పోవాలి. మనసు అనేది ముఖంలో కనిపించదు. సూచన మాత్రంగా కనిపించినా దాని వెనక ఉన్న తుఫానులు అగ్ని పర్వతాలు చూడగల సహృదయత, సాహసం ఉండవు. చూడగలిగినా వాటిని అణిచి తప్పించగల తీరికా, దీపికా ఇంకొకరికి ఉండవు.

ఎవరి సుఖ దుఃఖాలు వారివి. ఎవరి సంతోష సుఖాలు వారు వెతుక్కోవలసినదే. తమ సుఖం చూచుకోలేని వాళ్ళు దుఃఖాక్రాంతులు కావలసినదే. నా సుఖం నేను వెతుక్కోవాలి. అవును. అతడు నాకు ఆశలు చూపించాడు. కాని అవి మృగతృష్ణలు. నా కోసం అతడేమైనా మారాడా ?

మమకారం స్త్రీలోని బలహీనత— ఇది ప్రకృతి సిద్ధమైతే దీనిని సమూలంగా పెరికి వేయాలి. ప్రకృతిని నిరోధించటంలోనే మానవుడి అభివృద్ధి ఉంది.

అసలు ఏమిటి నేను కోరుతున్నది—

అతడి కోసం నేను అన్నీ వదులుకోగలను — అతడు కూడా నా కోసం అన్నీ వదులుకోవాలి ! ఇదీ ఆరాటం— తీరని దాహం— ఆరని కార్చిచ్చు.

అతడు కొంచెం దుష్టుడైనా— నేను ఇంకొంచెం మూర్ఖురాలిని ఐనా ఈ సమస్య ఉండేదికాదు.

నేను అతడిని గురించి ఆలోచించినట్లు అతడు నా గురించి ఆలోచించడు. అతని సుఖాలకు ఆటంకం లేనంత వరకూ అతడు నన్ను గురించి ఆలోచించడు. ఏ స్వతంత్రం కోసం నేను మథన పడుతున్నానో, ఏది ప్రకృతి నాకు ప్రసాదించలేదో అది అతడిని అనుభవించవద్దు అనడానికి నాకు హక్కులేదు. కానీ అతడు నా గురించి ఆలోచించకుండా, మమకారానికి అతీతంగా ఎట్లా బ్రతక కలుగుతున్నాడో ! ఆ స్వతంత్రాన్ని నేనూ సాధించాలి. ఈ సారి పురిటికి పుట్టింటికి వెళ్ళదలుచుకోలేదు.

* * *

అతడు స్నేహితుని పెళ్ళికి వెళ్ళాడు.

''రెండు రోజుల నుంచి జ్వరం— కడుపులో భారం— మనసులో శూన్యం.

''నీకేం భయంలేదు. కేశవ్ వచ్చి చూస్తుంటాడు. జ్వరం తగ్గిపోతుంది. పెళ్ళి మళ్ళీ రాదు చూడూ.'' అతడు వెళ్ళిపోయాడు ఊరికి.

ఉయ్యాలలో పాపాయి. నా చూపులు శూన్యంలోకి.

''అతడు వెళ్ళిపోయాడు. అతడికి స్నేహితులు సరదాలు కావాలి. నాకు జ్వరం తగ్గిపోతుంది. ఫరవాలేదు— ఊహు. తగ్గకూడదు. ఇది ఎక్కువై పోవాలి అన్ని మమకారాలు పెంచుకుని, ఇతడిని పట్టుకుని ప్రాకులాడుతున్న నేను దిక్కుమాలిన దానిలాగ చచ్చిపోవాలి — అప్పుడేనా అతడికి బాధ కలుగుతుందా! కర్మ అనుకుంటాడు. కర్మ చేస్తాడు. ఏడాదిలోగా మళ్ళీ పెళ్ళి చేసుకుంటాడు. నేను ఏమై పోయినట్లు, ఎవరి కోసం బ్రతికినట్లు !

"ఓ రే! ఎందుకురా ఆపిల్లితోక అలా లాగుతావు! తప్పమ్మా!" బామ్మగారి మందలింపు.

"లేదు బామ్మా! నేనూరికే దాని తోక పట్టుకుంటే అదే లాక్కుంటోంది" మనవడి సమాధానం.

భాగీరథీ అమ్మాళ్ (బృందావనం)

నేను నా కోసం బ్రతుకలేను. అతడికి నేను అవసరం లేదు. ఈ జీవితానికి అర్థమేమిటి ? ఈ సమస్యకి జవాబేమిటి ? ఈ ఆవేదన చల్లారేది ఏ విధంగా ? కన్నీళ్ళు జలజలా కారాయి.

''నవ్వుతూ జంటగా తిరిగే ప్రతి స్త్రీ సంతోషంగానే ఉందా ? వెనకాల ఏ కన్నీటి చరిత్రలు ఉన్నాయో ? ఏ అగ్ని పర్వతాలు రగులుకుంటున్నాయో ! లోకంలో స్త్రీది కన్నీటి చరిత్ర.

దారీ తెన్నూ లేని ఆలోచనలలో మథన పడుతుంటే డాక్టర్ కేశవ్ వచ్చాడు.

''జ్వరం తొంభై తొమ్మిది ఉంది. రేపటికి తగ్గుతుంది.

''జ్వరం తగ్గకపోతేనే నయం. జ్వరం ఉంటేనే బాగుంది.''

''ఎందుకని !''

''లేకపోతే మీరు కూడా చూడటానికి రారు కదా'' కన్నులలో ఒక మెరుపు పెదవుల మీద నవ్వు— అతడిని ఆకర్షించాలనే భావం నాలో ఎప్పుడు కలిగిందా అనుకుంటూ, ''పాపానికి శిక్షలాగ, మనసులోని ఆవేదనకి ఒక బాధ తోడైతే ఉపశమనం కలిగిస్తుంది.'' అన్నాను.

''మీరు అట్లా అంటున్నారు. నాకు జ్వరం వస్తే మా శ్రీమతి క్లబ్‌లో టెన్నిస్ ఆడుతూ ఉంటుంది.''

''ఆవిడ డాక్టర్‌గారి భార్యకదా ! అయినా ఆవిడ ఆడుకుంటున్నంత మాత్రాన ఆవిడ మనసులో ఆనంద పడుతోందని అనుకోలేము. అదీ ఒక రకంగా, తీరని కోరికల్ని ఇంకొక రకంగా తీర్చుకోవటం వంటిదే.''

''సరే, వస్తాను'' అన్నాడు.

''సాయంత్రం మీకు పని ఉందా !''

''ఏం అట్లా అడుగుతున్నారు !''

''నాకు తోచటం లేదు. పోనీ సినిమాకి వెడదామని. రాజ్యలక్ష్మితో చెప్పండి.''

''ఓ తప్పకుండా.'' అతడు వెళ్ళిపోయాడు.

కేశవ్‌ని సినిమాకి రమ్మనటం ఎందుకు ! సహజంగా లేదు. సరదాకి అడగలేదు. మనసులో అతడి మీద పగతీర్చుకోవాలని. అతడికి బాధ కలిగించి తన్ను గుర్తించేటట్లు చెయ్యాలని. అతడికి అసూయ కలిగించాలని కేశవ్‌ని ఇందులోకి లాగటం దేనికి ! — నేను బాధపడినట్లు రాజ్యలక్ష్మి బాధపడదా ! ఒక పురుషుడిమీద ద్వేషంతో ఇంకొక స్త్రీకి అన్యాయం చెయ్యటమా ! అది ధర్మానికి వ్యతిరేకం. నాకు ఎంత అన్యాయం జరిగినా సరే ధర్మానికి వ్యతిరేకంగా నడవలేను. నేను ఎవరికీ అన్యాయం చెయ్యలేను. ఇంతగా ద్వేషించే అతడికి కూడా అన్యాయం చెయ్యలేను.. నేను చేయగలిగింది నన్ను రక్షించుకోవటం ఒకటే త్వరలోనే అతడు నన్ను మరచిపోతాడు. అది మాత్రం నిజం. అది అతడి స్వభావం.

అతడికి నాలో ఉన్నట్లు ఆవేశం లేదు, ధర్మ తత్పరత లేదు. జీవితం అనే ఆరాటం లేదు. అతడికి కావలసినవి దొరుకుతాయి. నాకు దొరకవు. అతడికి బాధ్యతలు ఉన్నా, అవి నెరవేర్చడంలో స్వతంత్రం ఉంది. నాకు స్వతంత్రం లేదు. తేడా అంతే. అతడు బాధ పడడు కనక నేను ఈ లోకంలో నుంచి తప్పుకున్నా అతడికి అన్యాయం చేసినట్లు కాదు. కోరినవి పొందలేని ఈ జీవితం వ్యర్థం. కోరినది పొందలేక తప్పుదారులు త్రొక్కటం,? ఇతరులకి అన్యాయం చెయ్యడం ఎందుకు ! ఒక గుక్కెడు విషంతో ఈ తీరని వేదన అంతం అవుతుంది. ఒక దుఃఖ చరిత్ర సమాప్తం అవుతుంది. ఇంకొక ఇసుక రేణువును కలుపుకున్న మహా ప్రవాహం నిశ్చింతగా సాగిపోతుంది—

కన్నీళ్ళు ఆగాయి, ఆవేదన అణిగింది. ఒక నిశ్చలత మనసును ఆవరించుకుంది ఇప్పుడు ఆలోచన— నా నిలువునా ఆక్రమించిన ఆలోచనని కార్యరూపంలో పెట్టాలి. ఇది ఒకటే ఆలోచన కేంద్రీకృత మవుతోంది—

కేశవ్, రాజ్యలక్ష్మి వస్తారు వచ్చేలోగా—

ఈ పాప ! ఆ పాప నాకేమీ కాదు. ఆ మమకారం నాకు లేదు. లోకంలో ఎందరు మాతృహీనులు బ్రతకటంలేదు ! అతడే పెంచుకుంటాడు. పిల్లలు మాత్రం— పెరుగుతారు ! రెక్కలు వచ్చి పక్షులు ఎగిరిపోవటం లేదూ. మానవులు మనసు ఉంది కనుక మమకారాలు పెంచుకుంటారు. అవే బంధాలు అవుతాయి. ఇవన్నీ అనవసరం.

ఈ పాప అసలు నా ఆలోచనే కాదు. పాపని రాజ్యలక్ష్మి దగ్గరకు పంపిస్తాను. వాళ్ళు వచ్చేలోగా—

ఆ పాపకి పాలుపట్టి మంచి గౌను తొడిగి, పాప డుకుంటుంటే చూస్తూ శిలా ప్రతిమలా కూర్చున్న నా కళ్ళ నుంచి నీళ్ళు జలజలా రాలాయి.

"అతడు మంచివాడే. లోకంలో పురుషు లంతా తమ భార్యలని ఎట్లా చూస్తున్నారో— అనురాగంగానే చూస్తున్నాడు ! నా కోరికలే గగన కుసుమాలు. నాకు ప్రతిఫలం కోరకుండా ప్రేమిం చటం తెలిస్తే ఎంత బాగుండేది. పెళ్ళినాటికి నా సర్వసం అతడికి అర్పించటానికి సిద్ధపడ్డాను — ఆ మాటకి అతడు నవ్వాడు. నాలో సగం నీవన్నాడు. సుఖ దుఃఖాలు ఇద్దరివీ అన్నాడు.

కానీ సుఖం అతడు— దుఃఖం నేను.

అతడు వెన్నెల— అతని వెన్నెల నీడ నేను.

అతడింకా నా స్వార్థ రాహిత్యాన్ని పరిహాసిం చాడు. ఎవరూ స్వార్థం లేకుండా ఉండరన్నాడు. అది ఆత్మ వంచన అన్నాడు. మీ ఇష్టప్రకారం అంటే కాదు నీ ఇష్టం కూడా చెప్పమని నాలోని స్వార్థాన్ని మేల్కొలిపాడు. నాది ఒకటే ఆశయం. అతడు చంద్రుడు— నేను వెన్నెల. అతడు పాలు— నేను రుచి. నేనులేని అతడు సారహీనుడు. అతడు లేకపోతే నాకు మన్నికేలేదు. చంద్రుడులేని వెన్నెల ఉంటుందా ! పాలు లేకుండా కోవా వస్తుందా ! ఈ మాధుర్యాలు నా బ్రతుకును పులకితం చేశాయి, ఒక ఏడాది. ఒక్క ఏడాది మాత్రమే. కొంచెం అలిగితే చాలు బ్రతిమాలుకునే వాడు. నేను లేకుండా ఎక్కడికీ కదిలేవాడు కాదు. మొదటి సారి అతడు ఒక్కడే సినిమాకి వెళ్ళినందుకు నా కన్నీరుచూసి ఆశ్చర్యపడ్డాడు.

"చూడాలని ఉంటే నువ్వూ వెళ్ళు.." మొదటిసారి అతడు నాకు అర్థం కాలేదు. నా కిష్ట మైతే నేను విడిగా వెళ్ళవచ్చు. ఇదా నా స్వతంత్రం అతడి సహచర్యలో ఉన్న మాధుర్యంలో అతడితో ఉండటానికే కోరుకున్నాను నేను ! నన్ను విడిచి ఉండటం అతడి కేమీ బాధకాదు. అది అసూయ లకి అతీతమైన విశాలమైన ప్రేమా లేక నాపట్ల నేను వాంఛించేటంత అనురాగం లేక పోవటమా. బాధ్యతా రహితంగా ఉండటమా ? ఈ స్వతంత్రం నా కవసరంలేదు.

నేను లేకుండా అతడు సంతోషంగా ఉండ కలడు. నువ్వూ ఉండు అంటాడు. నాకు అందులో సంతోషంలేదు — ఆ స్వేచ్ఛ నాకు ఆనందాయక మెట్లా అవుతుంది ! ఏడాది కతడు మారి పోయాడు.

"విశ్రాంతి తీసుకో, రాజ్యలక్ష్మితో కబుర్లు చెప్పుకో." అంటాడు.

ఇది నేను ఎదురు చూడలేదు, సహించలేను—

నాలో స్వార్థం లేచింది, దాన్ని అణచలేను.

ధర్మానికి స్వార్థానికి సంకుల సమరం ఆరంభ మయింది.

ఈ తప్పుకి మాత్రం బాధ్యత అతడిది. నాలో స్వార్థాన్ని, అభిమానాన్ని రెచ్చగొట్టాడు. "నీ ఇష్టం" అని స్వతంత్రంగా ఉండటంలో గల నా అశక్తతని నాకు తెలియ జేశాడు. అభిమాన త్యాగం చేస్తే కానీ నాకు ముక్తిలేదు. దుఃఖంలో, నా మనసు దానికి అంగీకరించటం లేదు. ఈ విపరీత తాకిడి పరిస్థితిలో కూడా అతడు నన్ను గుర్తించడు. అతడు గుర్తించని నా ప్రేమ — త్యాగం వ్యర్థం. ఆనందం దొరకని బ్రతుకే వ్యర్థం. అతడికి నా నుండి ఏమీ అవసరంలేదు. నేను నాకోసం బ్రతకలేను. పాపకి మాత్రం నేను ఏమౌతాను ! ఆ పాపకి కూడా కొన్ని రోజులు పోతే నేను అవసరం లేదు. ఎవరికోసం బ్రతకాలి ! ఎందుకు బ్రతకాలి!

చలన రహితంగా ఉన్న నాలో మళ్ళీ దుఃఖం స్పందించింది. మంచంమీద ఏడుస్తూ పడుకుంటే కన్నీళ్ళు ఆగాయి. తిరిగి మనసు గట్టి పడింది.

"ఉహూ. చచ్చి లాభం లేదు. సాధించేది ఏమీ లేదు. పాప ఆడపిల్ల. ఏ ధర్మమైతే, ఏ ఆశయమైతే నన్ను ఇట్లా అస్వతంత్రురాలిగా, దుఃఖితగా చేసిందో— ఆ ఆశయాలకీ, మమకారాలకీ విరుద్ధంగా పెంచుతాను. నేను ఎట్లాగూ ఓడిపోయాను. నాలో అంశమైనా ఇది సాధించాలి. ఈ పాపని తీసుకుని ఎక్కడికైనా వెళ్ళి పోవాలి."

రాజ్యలక్ష్మి వచ్చేటప్పటికి పడుకుని ఉన్నాను.

"తల నొప్పి విపరీతంగా ఉంది. మీరు వెళ్ళండి." అన్నాను.

"నువ్వివాళ తమాషాగా ప్రవర్తిస్తున్నావన్నారు డాక్టర్‌గారు." అంది రాజలక్ష్మి నా ప్రక్కలో కూర్చుని నా చేతిలో చేయివేసి. కళ్ళు మూసు కుని కొలకుల్లోంచి నీరు కారుతుంటే.

"అవును ఆయనకి సైకాలజీ తెలుస్తుంది కదూ. నా మనసు బాగుండలేదు."

"పోనీ రెండు రోజులు మా ఇంట్లో ఉండ కూడదూ." అంది రాజ్యలక్ష్మి.

"రేపు వస్తానులే. మీరు సినిమాకు వెళ్ళండి" అన్నాను. వాళ్ళు వెళ్ళిపోయారు.

అవును. వాళ్ళకి మాత్రం అంతకంటె పట్టించు కోవటానికి నేనేమవుతాను !

నేను ఎవరికి ఏమీకాను — ఒంటరి దాన్ని. ఇంత ప్రపంచం చీకటి మయమయి పోతోంది— ఈ అనంతమైన గాఢాంధకారంలో నేను ఒంటరి దాన్ని. ఈ చీకటిలో నాదారి నేను వెతుక్కోవాలి. ఈ పాప నాకు తోడుకాదు. ఒక భారం.

ఎక్కడికో వెళ్ళిపోవాలి. స్కూల్ ఫైనల్ పాసయిన నేను గౌరవంగా నా పొట్ట పోసుకో గలను. ఇవి అమ్మా నాన్నా అభిమానంతో ఇచ్చిన గాజులు— గొలుసు.

స్త్రీని పురుషుడు కామిస్తాడు— లేదా ఆరాధి స్తాడు. ఈ ఏడాదిలో అతడు నా నుండి ఏమి తీసుకున్నాడు ! నేనేగాక ఎవరైనా ఈయగలిగిన సుఖం— అంతే, నేనేమీ అతనికి ఇవ్వలేకపోయాను. ఈ పెళ్ళి నగలు నాకు అవసరం లేదు. ఈ ఒక్క ఉంగరం అతడు కొని స్వయంగా వ్రేలికి పెట్టాడు. అవే నేను ఆనందపడిన క్షణాలు. అది ఒకటీ చాలు."

పాపను ఎత్తుకుని బయటికి వచ్చిన నాలో ఏ ఆలోచనా లేదు. ఆలోచనలు స్తంభించాయి. చేస్తున్న పనికి పూర్వాపరాలు ఆలోచించటంలేదు.

అందరికీ దూరంగా— ఒకటే ఆలోచన— ఎక్కడికో వెళ్ళిపోవాలి. రిక్షా కనుపించింది. స్టేషన్‌కి అని చెప్పాను. రిక్షా కదులుతుంటే— అంతవరకూ స్తబ్దంగా ఉన్న మనసు విపరీతమైన వేడికి తీవ్రంగా కరిగే మంచులాగ త్వరలో చల నాన్ని అందుకుంది. ఒక్కుమ్మడిగా ఏడుపు వచ్చింది.

"ఎక్కడికి ఈ పారిపోవటం ! శాంతి కోసం— ఇంత అశాంతి మనసులో పెరిగిపోతున్న నాకు బయట ప్రపంచంలో శాంతి లభిస్తుందా ! తెలుసు— లభించదని— నా శాంతి నా మనసులో —అతని నీడలో ఉందని.

రిక్షా స్టేషన్ ముందర ఆగింది. దిగి డబ్బులిచ్చి ప్లాట్‌ఫారం మీద నిలబడితే ఎవరైనా చూస్తారనే భయం కలగలేదు. ప్లాట్‌ఫారం మీద ఒక చెట్టు క్రింద నుంచున్నాను.


"నా శాంతి నా మనసులో ఉంది. అతడి లాల నలో ఉంది. ఎట్లాగైనా అతడినే మంచి చేసు కోవాలి. అతడినే లొంగతీసుకోవాలి. అతడు నన్ను లక్ష్యించకపోతే — అతడు నాకు ఈయగలిగిన క్షణాలనే అమరం చేసుకోవాలి. అదీ నా బ్రతుకు" వెక్కివెక్కి ఏడుపు వచ్చింది.

దిక్కులేని దానిలాగ రైల్వే ప్లాట్‌ఫారం మీద నిలబడి ఏడుస్తున్నాను.

ఏడుపు ఎందుకు ! ఏడ్చి సాధించేది ఏమిటి ?

దీనిలో అతడి తప్పులేదు. అతడు పురుషుడూ స్వతంత్రుడు. ప్రకృతి అతడిని అనుగ్రహించింది. అనుభవించమంది. అనుభవించవలసినదే.

అతడు మమకారాలకి అతీతుడు ప్రేమించ గలడు, దానికి అతీతంగానూ ఉండ కలడు. నాకు ప్రేమించటం ఒకటే చేతనవును. దానికి అతీతు రాలిని కాలేను. బాధపడతాను, ద్వేషిస్తాను. ఈ వికారాలకు దూరమై స్వతంత్రంగా ఉండ లేదు నా మనసు. నేను అబలనే. అబలైనందుకే దుఃఖించాలి. అతడెప్పుడూ అన్యాయం చెయ్య లేదు. నా స్వతంత్రానికి అడ్డురాలేదు. నా దుఃఖా నికి నేనే కారణం. పురుషుడే సర్వంగా భావించే టట్లు స్త్రీని సృష్టించటమే కారణం. అన్ని టికీ ఉతీతంగా పురుషుడిని సృష్టించిన భగవం తుడే కారణం. దీపం పురుగు వెళ్ళి జ్యోతిని ముద్దు



'నువ్విచ్చిన తైలంతో; వున్న తెల్ల వెంట్రుకలు కూడా ఊడిపోయాయి! ఈ ఒలితో నలుగురి కంటా పడలేక పోతున్నాను! మరేదన్నా మందు ఉందా ?...'

'ఉన్నాయిగా సార్ ! ఫస్టుక్లాసు తెల్ల ఖద్దరు టోపీ.. ! ఓ డజను యివ్వమంటారా ? మీకైతే రేటు తగ్గించే యిస్తా.. '

పెట్టుకుంటే తప్పు దీపానిదా ! గాలిలో దీపం పెట్టి దీపం ఆరిపోతే తప్పు గాలిదా ?

ఈ అనుభవించాలి అనే ఆరాటం, నా జీవన జ్యోతికి ఒక పెద్ద గాలి వంటిది. అతడి ప్రేమకి ఆశించటం మృగతృష్ణలో దాహం తీర్చుకోవటం వంటిది. అతడూ ప్రేమిస్తాడు. అంతకంటే అతడివ్వలేడు. తీరని కోరికలు కలిగి ఉండటం తప్పు నాది.

"నీ ఇష్టం వచ్చినట్లుండమన్నాడు." నేనే ఉండలేను. నేను ఎంత బలహీనురాలినో నాకే తెలిసి వచ్చింది.

"కానీ, అతడి మీద మనుకారంతో ఇంత బాధ అనుభవిస్తున్నాననే సానుభూతి ఉండ నవసరం లేదా ! జీవిత సహచరిణి అనే స్నేహ భావం ఉండ వద్దా ? ఈ చెలిమి, మమతలు లేక పోయాక జీవితంలో మాధుర్యం ఏమిటి గృహిణికి — పురుషుడికి బయట ప్రపంచం ఉంది. గృహిణిలోని స్త్రీత్వం ద్వారా అతడు పరిపూర్ణు డవుతున్నాడు. ఆ పరిపూర్ణతకి అలమటించే స్త్రీ గతి ఏమవుతోంది ! దుఃఖాక్రాంతి. పరాజయంలోని అసహనం, అశాంతి ! ఈ వెన్నెల నీడని ఎందుకు సృష్టించావు ప్రభూ. నీడ ఎరుగని నిండు పున్నమిని ఎందుకు సృష్టించలేదు నువ్వు......"

"నేను వెళ్ళలేను. దుఃఖమైనా అతడి నీడలోనే శాంతి ఉంది నాకు." స్టేషన్ బయటకు వచ్చాను. కనుపించిన రిక్షా ఎక్కి ఇంటికి పోనీయమన్నాను. ఆ మాటే మనన మవుతోంది—

"ఈ వెన్నెల నీడని ఎందుకు సృష్టించావ్— భగవాన్."

ఇంటికి వచ్చాక నిశ్చయించుకున్నాను. "ఏనాడూ కన్నీళ్ళు పెట్టకూడదు. అతడిని ఒకమాట అనకూడదు. అతడు ఈయగలిగిన దానితో తృప్తి పడాలి. అప్పుడు నేను స్వతంత్రం సాధించినట్లే. అతడి మమతలో నుంచి బయట పడినట్లే."

అతడు ఊరినుంచి వచ్చేటప్పటికి ప్రత్యేక శ్రద్ధతో అలంకరించుకున్నాను.

అతడు దగ్గరగా తీసుకుని "అట్లా ఉండాలి. ఆడవాళ్ళు ఎప్పుడూ నవ్వుతూ ఉండాలి. ఇల్లాలి చిరునవ్వు ఇంటికి అందం" అన్నాడు.

"గుండెలు మండుతున్నా, పెదవులు నవ్వాలి" అందా మనుకున్నాను. అనలేదు.

జ్వరం ఎట్లాగ ఉందని అడగలేదు. తగ్గక ఏం చేస్తుంది అన్నట్లు, ఆ రాత్రి—

"మీరు వెళ్ళాక నాకు తోచలేదు. ఎక్కడికైనా వెళ్ళిపోవాలనిపించింది. ఒంటరిగా ఎక్కడికైనా వెళ్ళిపోదామనుకున్నాను" అన్నాను.

"పిచ్చిదానివి" అన్నాడు. ఆ మాట నన్ను కదలించింది. నాలో కలిగిన ఉద్రేకంలో జరిగినదంతా చెప్పివేయాలనుకున్నాను. నా మాటల వెనక దాగిన అగ్ని పర్వతపు ఉనికిని అతడేమాత్రం సందేహించలేదు. నన్ను ఏమీ మాట్లాడనివ్వలేదు. "కబుర్లు వద్దు" అన్నాడు.

ఆమరునాడు—నాలో బాధగుర్తుకి కూడాలేదు. అతడుదూరమైతేనేబాధ. దగ్గర ఉంటేతృప్తి.

"నిన్న రైలు ఎక్కి వెళ్ళి ఉంటే ఏమయ్యేది ! శాంతి ఎట్లాగూ దొరకదు. ఇల్లు వదలి వెళ్ళిన నా గతి ఏమై ఉండేది ! తిరిగి ఇంటికి రాలేను. ఎక్కడో దిక్కులేని జీవితం గడిపి కాలగర్భంలో కలిసిపోయి ఉండేదాన్ని. ఈ ఆనందం, తృప్తి లేనప్పుడు ఆ బ్రతుకు మీద విరక్తి పుట్టకుండా ఉండదు. తిరిగి రావటం మంచిదే అయింది." ఆ రోజంతా సంతోషంగా గడిచింది. "జీవితమంతా ఇట్లా ఉండకూడదూ."

* * *

పోస్టులో అతడికి రిజిష్టర్ కవరు వచ్చింది.

"ట్రెయినింగ్‌కి ఆరు నెలలు నన్ను ఢిల్లీలో వేశారు" అన్నాడు. అతడు.

గుండెలలో ఒక మూలగా చిన్న పోటు ప్రారంభమయింది నాకు.

"ఆరు నెలలే ! ఢిల్లీలో కాపరం పెట్టడం మాటలు కాదు. ఎంత డబ్బూ చాలదు. నువ్వు మీ అమ్మవాళ్ళ దగ్గరకు వెళ్ళికూడా చాలా రోజులయింది. మీ నాన్న రమ్మని రాస్తున్నారు. నువ్వు ఈ ఆరు నెలలూ అక్కడ ఉంటే సరిపోతుంది. నీకు వంట బాధ కూడా తప్పుతుంది. ఏ మంటావు."

తల వంచుకుని బాబుకి గుడ్డలు మారుస్తున్న నా కళ్ళలో నీరు సుడులు తిరుగుతోంది. అతడు మళ్ళీ ఆర్డర్ చదువుతూ.

"అమ్మంత పెద్దదాని వయింతర్వాత ఏం చేస్తావ్!" పాపని ఎవరో బుజ్జగిస్తూ అడిగారు.

"వంట చేస్తాను!" సమాధానానికి తడుముకోలేదు పాప.

రంగారావ్

"ఏమంటావ్" అంటున్నాడు.

చిన్నగా ప్రారంభించిన పోటు క్రమంగా పెద్దదయింది. గుండె పగిలిపోతే బాగుండును. నాకు ఆలోచన అనేది లేకుండా మెదడు మాయ మయిపోతే బాగుండును. ఈ తలని గోడకేసి కొట్టుకుంటే బాధ నివారణ అవుతుంది.

"ఏమంటావు ! ఏమంటావు !" ఏటిలో దూకి చచ్చిపోతాను— అంటాను. నేను ఉండలేను— ఉండలేను. ఎందుకు పురిటికి కూడా వెళ్ళటం మానుకుని — బాలింతరాలైనా ఇంటి పనులన్నీ చేసుకుని పడి ఉన్నాను. ఇదంతా ఈ శ్రమా ఈ ప్రాకులాట అంతా వ్యర్థం. కాదనకుండా, లేదనకుండా అడిగిన కోరికలన్నీ తీర్చాను. ఎన్నో మాట్లు చెప్పాను ఊళ్ళు చూడటం నాకు ఒకటే కోరిక అని. అందుకైనా తీసుకు వెళ్ళవచ్చే. అతడికి ఆరు నెలలు. నాకు ఆరు దీర్ఘమైన అనంత యుగాలు. క్షణం సంవత్సరాలుగా పెరిగిపోయే తరగని యుగాలు. "వెళ్ళిపొండి— వెళ్ళిపొండి— మళ్ళీ నన్ను చూడకండి. నేను వెళ్ళిపోతాను. పుట్టింటికికాదు. ఎవరికీ తెలియకుండా ఎక్కడికో. వద్దు. ఇతడిని నేను భరించలేను. ఈ నిర్దాక్షిణ్యాన్ని నేను సహించలేను." నా హృదయం ఆక్రోసిస్తోంది—

"ఏమంటావు !" అతడు మళ్ళీ అడిగాడు.

"అట్లాగే అంటాను." అన్నాను కఠినంగా. అతడు వెళ్ళిపోయాడు.

"అతడు తిరిగివచ్చి రమ్మంటాడు. వెళ్ళకూడదు. గ్రాడ్యుయేట్ అవ్వాలి. ఉద్యోగం చేస్తూ ఒంటరిగా ఉండాలి. నా మనసులోని ఆరాటాన్ని గ్రహించలేని వాడితో నేను బ్రతకలేను. అయిపోయింది నా బ్రతుకు. ప్రేమమయ జీవితం— ఆర్ద్రత— అన్నీ నశించాయి."

* * *

రెండు నెలలు గడిచాయి. పుస్తకాలు మూలపడ్డాయి.

"నాన్నా ఢిల్లీ పంపించండి." నా కళ్ళలో తడి, కంఠంతో గద్గదికత చూశారు. ఏమీ అనలేదు. ప్రయాణానికి ఏర్పాటు చేశారు.

కూతురి ఆవేదన ఒక్కమాటలో అర్థం అవుతుంది. జీవితాంతం భార్య మనసు అర్థం కాదు మగవాడికి.

"నువ్వు తొందర పడ్డావు." అన్నాడు అతడు.

"పోనీ, వచ్చేశావు. నాకు సంతోషంగా ఉంది" అని ఒక్కమాట అనలేదు అతడు.

"ఎందుకు వచ్చాను" అనే పశ్చాత్తాపమే కలిగింది. "రాకుండా ఉంటేనే బాగుండేది." అన్నాను ద్వేషం రగిలిన మనసుతో.

"నాకు సుఖంగానే ఉంది. నా స్నేహితుడు, భార్యా చాలా మంచివారు" అన్నాడు.

నాకు దూరంగా ఉండి— సుఖంగా ఉండగలడు అతడు. ఎవరి మధ్యనైనా సుఖంగా ఉండగలడు అతడు. ఇతడు లోకచరిత్రకి అతీతుడని ఎందుకు అనుకోవాలి ! ఆవిడ చదువు నన్ను దహించి వేస్తుంది. అతడి చిరునవ్వులు నన్ను చిత్రవధ చేస్తాయి. స్నేహితుడి భార్య ! ఆ మంచితనానికి చదువుకి సరిహద్దు ఎక్కడ ! ఈ చదువు వెనక ఏ చీకటి చరిత్రా లేదుగదా ! అనుమానించే హీన స్థితికి కూడా వచ్చాను. ఈ బాధని అసూయ అంటారు. ఎంత భయంకరము — అసంతృప్తి సహితమూ అయింది నా జీవితం ! అసలు లోకంలో ధర్మం— నీతి అనేవి ఉన్నాయా ?

* * *

స్త్రీ ఇవ్వటానికే పుట్టింది. తీసుకోవటానికికాదు.

నాలో బలహీనత ఉంది. నేను ఓడిపోయాను. నాలో ఒక అంశమేనా ఈ విప్లవాన్ని సముద్ధరించుకుని ప్రతీకారం తీర్చుకోవాలి. నా 'రాధ' స్వతంత్ర భావాలతో పెరుగుతుంది. ప్రేమ భావాలకి, సంగీత, సాహిత్యాలకి దూరంగా పెంచుతాను. ప్రస్తుతం స్త్రీ— బలాన్ని స్వతంత్రాన్ని తనలో నింపుకుంటోంది. ఏమో ! ఒకనాడు స్త్రీ ప్రకృతిని ప్రతిఘటించి పురుషుడితో సమానం అవుతుందేమో. అదే ఈ విశాల విశ్వానికి ఆధార భూతమైన రహస్యం ఏమో. కాలానికి అంతం అక్కడేనేమో!

"నీకు చాలా ఓర్పు వచ్చింది" అంటాడు అతడు. అతడికేమి తెలుసు ! ఇప్పుడు నాలో కోర్కెలు లేవు— అసలు నాకు బ్రతుకు లేదు. నాలో జీవిస్తున్నది ఒక ప్రతీకారం— ఒక ఆశయ సాధన— అంతవరకూ నేను ఒక యంత్రాన్ని మాత్రమే.

చదవటం పూర్తి అయింది. ఒక నిట్టూర్పు వెలువడింది.

"ఇదా— అమ్మ. తనలో మథన పడుతూ, తన బాధలో పాలు పంచుకునే వారు లేక హృదయంలో ఒంటరి బ్రతుకు బ్రతికింది అమ్మ."

ఈనాటి సమాజంలో— పాత, కొత్తల సంఘర్షణ మధ్య— ఆధునిక భావాల ఆకర్షణకి తట్టుకోలేక, జీర్ణించుకున్న సంప్రదాయాలను వదలలేక

స్త్రీ ఎంత వరకూ స్వతంత్రంగా ఉండకలదు! పురుషుడి ఆధిక్యత కల్పితమా, స్వత సిద్ధమా? అని గుర్తించి ఈర్ష్య పడితే స్త్రీ ఏనాటికైనా తనలో రేగే హాలాహల సదృశమయిన అశాంతిని అణిచి జయించ గలుగుతుందా? తృప్తి, శాంతి లభిస్తాయా ఆమెకి!

ఇందులో నిజానిజాలేవైనా, పురుషుడి సహ చర్యాన్ని స్వీకరించి, స్వార్థం కొంత త్యాగం చేసి అతడిని ప్రేమించగలిగితేనే ఆమెకి తృప్తి ఉంది. స్త్రీ స్వతంత్రం కోరితే ఆ దాహానికి అంతు లేదు. అది, తనని, పిల్లల్ని కూడా నాశనం చేస్తుంది.

అమ్మకి చిన్నతనంలో పెళ్ళికావటం — ఇవి అర్థం చేసుకోగల అవకాశం లభించలేదు. ఆమె హృదయం వికసించకనే రాలిపోతున్న మొగ్గ.

"నా హృదయం అమ్మకోసం జాలిపడుతోంది ఐనా ప్రకాశరావ్‌ని వదులుకోలేను. బలవత్తరంగా ఆకర్షించే అతడి ప్రేమనుంచి తప్పించుకోలేను. ఒక రకంగా అమ్మవల్లనే అతడిని అర్థం చేసుకో గల అవకాశం లభించింది. ఈ ఏడాది అతడు నాకు మరీ దగ్గర అయ్యాడు."

"మగ వాళ్ళకి కామం ఎక్కువ. ప్రేమ ఉండదు." అంటే.

"నిజమే కాని నేను నీతి నియమంలేని వాడిని కాదు. అసలు అనుకూలమైన జంట దొరకాలి గానీ నీతి నియమంలో ఉన్న ఆనందం. విశృంఖల ప్రేమలో లేదు. నిరీక్షణ, విరహం లేనిదే ప్రేమ, కాంక్ష అనేవి పరిపూర్ణతని, సంతృప్తిని ఇవ్వలేవు. అందుకే నియమ రాహిత్యమైన ప్రేమలో తీరని అసంతృప్తి." అన్నాడు.

ప్రకాశరావ్ దగ్గర ఏవిషయమూ దాపరికం లేకుండా మాట్లాడటం అలవాటయింది నీరజకు. కోపం వస్తే "నాకు కోపం వచ్చింది" అని చెప్పే టంత స్నేహం కుదిరింది. ఐనా దాంపత్య జీవితంలో—

భేదాభిప్రాయాలూ — వైమనస్యాలూ వస్తాయా?

అతడు ఇంకొక స్త్రీకి అకృష్టుడవుతాడా?

ఒకసారి చనువు తీసుకుని అతడు ముద్దు పెట్టుకున్నాడు. క్రోధావేశంలో తను ఆ మధు రిమ అనుభవించలేక పోయింది. కోపం నటిస్తూ,

"వివాహపూర్వ ప్రేమ పనికిరాదు." అంటే అతడు నవ్వి,

"అంత ఆకర్షిస్తావని చెప్పడానికి" అన్నాడు.

ఇన్నాళ్ళూ అమ్మ వద్దు అందని, కానీ— నేను ప్రకాశరావ్‌ని వదులుకోలేను" అనుకుంది నీరజ.

* * *

డైరీ ఇచ్చేస్తుంటే.

"ఇప్పుడు నీ అభిప్రాయం మారింది కదూ నీరజా" అంది రమాదేవి.

"లేదమ్మా, ఎప్పటికైనా వివాహం చేసుకో వలసినదే. మగవాళ్ళని అర్థం చేసుకోగల తెలివి తేటలు ఉండాలి. అందరు ఆడవాళ్ళూ ఇట్లా మథన పడుతున్నారంటావా అమ్మా. మథనపడే మొగవాళ్ళూ లేరూ." అంది నీరజ. రమాదేవి మొదట తెల్లబోయింది. తరవాత ఆవిడ కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"ఆడ దాని అందం, తెలివితేటలూ పని చెయ్యవు నీరజా, పయ్యపంజిత చేయుగలిగితే తప్ప" అంది. కొంత సేపయ్యాక తిరిగి కఠినంగా,

"పిల్లేదు.. నువ్వు నేను చెప్పినట్లు వినాలి. ఇంత కష్టపడి పెంచిన తల్లిదండ్రులమీద పిల్లలు కృతజ్ఞత చూపించాలి. నువ్వు ఉద్యోగం చేస్తూ, డబ్బు సంపాదిస్తుంటే ఉన్న ఆధిక్యత, స్వతంత్రం — పెళ్ళి అయి భర్త సంపాదనమీద ఆధారపడినా, పిల్లలు పుట్టినా ఉండవు. నీరజా, చదువు కున్నావు, తెలివైన దానివి. నీ కాళ్ళ మీద నిలబడ గలిగినంత దానిని చేశాము నిన్ను, నా ఆశయం తీర్చు నీరజా.

"పురుషుడి అధికారానికి లోబడకుండా, స్త్రీ స్వతంత్రంగా జీవించగలదని నిరూపించు — పెళ్ళి వద్దను.

"భర్త మంచివాడైనా పిల్లలను బంధంగా ప్రకృతి స్త్రీని బానిసగా చేసింది. పెళ్ళి అయితే నీ హృదయానికే, నీ బాధ్యతలకే నీవు బానిసవయి పోతావు. ఈ మమకారమనే వలలో పడిపోకు. . ."

"లేదమ్మా, నువ్వు సమంగా జీవితాన్ని అర్థం చేసుకోలేదు. దాంపత్యంలో అధికారం బానిసత్వం లేవు. అది స్నేహం లాంటిది. పరస్పరానురాగం స్వార్థ త్యాగాలతో విలసిల్ల వలసినది. పెళ్లి వద్ద నటం ప్రకృతికి వ్యతిరేకం. ప్రవాహ వేగాన్ని ఎదురీదితే మిగిలేది ఏమిటమ్మా?" అంది నీరజ.

నీరజపెదవుల మీద నవ్వు చూసింది రమాదేవి.

అంతేనా! అంది సన్నగా అణగారిపోతున్న గొంతుతో ఆవిడ ఆశయం ఛిన్నాభిన్నమై పోయింది. ఆవిడ కళ్ళ ఎదట ఈ ప్రపంచ గోళం సూక్ష్మాతి సూక్ష్మంగా కనుమరుగై మహా సూన్యం మిగిలి పోయింది. ఆవిడకి మతిలేదు. నీరజ పెళ్ళి నిశ్చయ మైంది.

* * *

"పోనీ, నేను పెళ్ళి చేసుకోమనానా" అందినీరజ.

"నీ మనస్ఫూర్తిగా అంటున్నావా నీరజా" అని తండ్రి అడిగితే, కన్నులు వాల్చుకుంది నీరజ.

"నాకు తెలుసు. వద్దు తల్లీ. నువ్వు ఆత్మవంచన చేసుకోవద్దు. తల్లిదండ్రుల బలహీనతలకు పిల్లలు గురికాకూడదు. ఇది అనుభవించ వలసిన వాడిని నేనే. మీ అమ్మ తత్త్వం మొదటే గుర్తించాను నేను. అందుకని సాధారణంగా ప్రతిది ఆవిడ ఇష్టానికే వదిలేవాడిని. అందరూ నన్ను భార్యా దాసుడన్నారు. అది సహించడం నాకేం కష్టం కాలేదు. కానీ నీ జీవితం నాశనమవటం నేను సహించలేను. ఈ పెళ్ళి జరిగి తీరుతుంది" అన్నా రాయన.

పెళ్ళికూతురు వచ్చి పీటలమీద కూర్చుంది. తెర తీయగానే చిరుహాసంతో, విజయపూర్వకంగా నీరజ ముఖంలోకి చూశాడు ప్రకాశరావ్. ఒక సారి అతడి వైపు చూసి తల వంచుకుంది నీరజ. ఆమె విశాల, నీలి నయనాలు క్రింది చూపులు చూస్తూ —


"అవును, జీవితం సుఖ దుఃఖాలు రెండిటి చేతే బరువయినది. ఈ ద్వంద్వాలే జీవిత సత్యం, జీవితానికి అందం కూడాను. దీనిని సహించటానికి భయపడటమెందుకు? ఓర్పు, వివేకం, శాంతం వీటిని సాధించానంటే జీవితాన్ని చిరునవ్వుతో అనుభవిస్తాం." అనే స్వాంతన వచనాలు పలుకు తున్నాయి. నీరజ మెడలో ప్రకాశరావ్ మంగళ సూత్రం కట్టాడు. మంగళ వాయిద్యాలు గంభీ రంగా, ఆనందంగా నినదించాయి. ★

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
అయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

RATNAM'S N-OIL
(పై పూతకు మాత్రమే)
అంగసరముల. బలహీనత చెంది, చిన్నదైనచో తిరిగి యథాప్రకారం అయిపూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10/-లు వి. పి. 1-50. కావలసినవారు ఎడ్రెస్సు పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటు గుణమునకు రూ. 25-00 లు వి. పి. రూ. 2-00.
డాక్టర్ రత్నం సన్స్, (Estd 1904)
మలకపేట బిల్డింగ్స్, ఆజంపూరా మార్కెట్‌వద్ద
హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)


పెప్స్ గొంతు మరియు
గుండె బిళ్ళలను
మీరు
పీల్చేయిడలు
మీ దగ్గు త్వరితంగా పోవును
పెప్స్‌ను చప్పరించి, వాటిని విడుదలించే ఔషధపు ఆవిరులను అస్వాదించండి, అవి గొంతు నొప్పి, రొమ్ము పడిశెము, దగ్గు లేక జలుబును గలిగించే క్రిములను చంపును. పెప్స్ తక్షణ నివారణను గలిగించి క్రిములను నిర్మూలించును.

ఇందులో హానికర ఓషధుల లేవు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు దగ్గులను త్వరితంగా నివారించును
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నది
ఎ. జె. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
మద్రాసు స్టేటుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్. మోతీ & కం, మద్రాసు-3.



త్వరితంగా భుజించుట లేదా పుష్టికరమైన ఆహారమును అమితంగా భుజించుటవల్ల కడుపు ఉబ్బరం కలుగుతుంది. చాలా కాలంవరకు బాధించకుండా వుండే శీఘ్ర నివారణ కోసం, తక్షణం — సడలించే ఈనో 'ఫ్రూట్ సాల్ట్' సేవించండి! ఈనో యొక్క అసమాన అమ్ల-నిరోధక చర్య మీ కడుపులోని వాయువును త్వరలో సరితూకంగా చక్కబరచి మీ జీర్ణప్రకృతిని కుదురు పరచును. ఈనో మిమ్ములను యధాస్థితిలో. ఆరోగ్యంగా వుంచుతుంది.



E/F/P/1/63 TL. R

నెర్విటాల్

నరముల బలహీనతకునూ, రక్తి పోటుకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.

8 ఔ. సీసా 5-75, పోస్టేజి 1-75.

ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ-2.

డాక్టర్ వృత్తి చేయండి



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్ద్వార హోమియోపతీ చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వార డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి

Indian Homoeopathic College,
(APW), JULLUNDUR CITY

ఇంటికి వచ్చేటప్పుడు
Parry's పారీస్
మిఠాయిలు మరచిపోవద్దు



మీరు రుచి చూచారా?
పారీస్
లాక్టో బాన్ బాన్స్

తయారీ:
పారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు

JWT/PRC-7260

మనిషి - మిథ్య

19 వ పేజీ తరువాయి

చేస్తాం. అడిగేస్తాను. కాఫీలేకపోతే మానేగాని, కానిని మంచినీళ్లైనా తగలెద్దూ" అన్నది సుబ్బలక్ష్మి.

సుశీల స్టౌ వెలిగించింది. కాఫీ కాస్తుండగా సుబ్బలక్ష్మి వంటగది గుమ్మంపైన కూర్చుని తన గురించి చెప్పడం మొదలెట్టింది. అదీ అంతు లేకుండా సాగిపోతుంది ఆమె వాగ్ధోరణి. వింటూ కూర్చుంది సుశీల.

సుబ్బలక్ష్మి యిప్పుడు గృహిణి. వైవాహిక జీవితంలో గల సుఖాన్నీ, ఆనందాన్నీ అనుభవిస్తోంది. హోదా గల భర్త, అతని ఆదరణా, అనురాగమూ ఇవేగదా స్త్రీకి కావలసిన వరాలు. నిజంగా సుబ్బలక్ష్మి అన్నట్టు అనుకూలుడైన భర్త లభించడం ఒక గొప్ప అదృష్టమే మరి.

కాఫీనీళ్లు పొంగడం చూచి హెచ్చరించింది సుబ్బలక్ష్మి. ఆలోచనల నుండి తేరుకుని కాఫీ తయారుచేసింది సుశీల. ఇద్దరూ కలిసి కాఫీ తాగారు.

"నే చేసే కాఫీ ఒక్కరోజు కషాయంలా తయారైనా, ఆ విషయం చెపితే నే నెక్కడ బాధ పడతానో అని 'కాఫీ చేస్తే నువ్వే చెయ్యాలి. అమృతం తాగినట్టుంటుంది' అంటూ రాయన. ఆయనగారి అవస్థ చూస్తుంటే జాలీ, నవ్వు కలుగుతాయి. అంతెందుకూ—ఒక్కోసారి వంట తగలెట్టా ననుకో ఆయనేమంటారో తెలుసా 'ఇవాళ మనిద్దరం కలిసి హోటల్లో భోంచెయ్యాలని సరదాగా ఉందోయ్ !' అని. నాకు తెలుసు ఆయన బాధంతా. ఏం చేస్తాను చెప్పు. చిన్నప్పట్నుంచీ మా అమ్మ నన్ను పొయ్యి దగ్గరకు రానిచ్చేది కాదేమో — మరి వంటలలా అఘోరించకేమవుతాయి. ఇదంతా పడలేక వారానికి రెండు మూడు సార్లు హోటల్లోనే భోంచేస్తాం" అన్నది సుబ్బలక్ష్మి.

మరికొంతసేపు ఆవిడ సంసారం గురించి మాటాడి, ఆతర్వాత సుశీల వాళ్ల కుటుంబ విషయాలు అడిగింది.

"అన్నట్టు మీ శంకరమన్నయ్యకి బెజవాడలో ఉద్యోగం వొచ్చిందటగా. పోనీలే పాపం."

".... ...."

"ఏం ఉద్యోగాలో ఏమో ? ఈ గుమాస్తా ఉద్యోగాలు మరీ దారుణం సుశీ ! నేను చూస్తున్నాగా వాళ్ల అవస్థ. రేయింబవళ్లూ చచ్చినట్టు పని చేయాలి. అప్పటికీ ఆఫీసరు ఫైరవుతూనే ఉంటాడు."

అన్నయ్యలాటి గుమాస్తా జాతిపై సుబ్బలక్ష్మికి గల సానుభూతి సుశీలకి ఒక విధంగా బాధ అనిపించింది. అన్నయ్యకిది అవమానంగా గూడా భావించింది. అందుకే,

"కానీ .... మా అన్నయ్య ఆఫీసు అలాంటిది కాదట. ఉత్తరం రాశాడు. అందరూ బి. ఏ లు చదువుకున్నవాళ్లే నట. అయిదంటే అయిదన్నట్టు సాయంత్రం అయిదు గంటలకి అందరూ బయటకొచ్చేస్తారట. మిగిలినపని మళ్లా రేపు చూసుకోటమే నట." అన్నది.

"అదేంకాదు లెద్దూ. నాకు తెలీదా ఏమిటీ .... మావారి దగ్గరికి చాలామంది గుమాస్తాలు వచ్చి పాపం, వారి దయా దాక్షిణ్యాల కోసం కాచుక్కూర్చుంటారు. ఒక్కరోజు సెలవు కావలసి వచ్చినా మావారి దగ్గరికి రావలసిందే."

"అదేమో నాకు తెలీదు. అన్నట్టు మావాడు ఈమధ్య ఒక బ్రహ్మాండమైన నవల రాశాడు. ఆ నవలని ఒచ్చేవారం నుంచి వేస్తున్నట్టు పత్రిక వాళ్లు రాశారు. వాడికి కథలు రాయడంతో వొచ్చిన ఖ్యాతి చూస్తుంటే నాకే ఆశ్చర్యంగా ఉందనుకో" అన్నది సుశీల.

"మావారు గూడా కథలు చదువుతూ ఉంటారు ఆఫీసు పనితో సతమతమైపోతారా ? రిలీఫ్ కోసం కథలు చదువుతారు. అయినా ఇప్పుడొచ్చే కథలు ఏమంత బాగోడంలేదుట. అమ్మాయిలూ, అబ్బాయిలూ వాళ్ల ప్రేమాను. కథలన్నీ యిలాగే ఉన్నాయిట."

"ప్రేమ కథలైతే మాత్రం—ఎంత చక్కగా ఉంటున్నాయి. చదువుతూన్నంతసేపూ హాయిగా ఉంటంలేదూ !"

"నువ్వేన్నయినా చెప్పు సుశీ ! ఇప్పుడొచ్చే కథలు కేవలం కాలక్షేపం గురించే కాని దాని వల్ల నేర్చుకోవలసినదేమీ లేదుట."

"మీవారికి అలా అనిపిస్తే ఆ తప్పు కథకులిది కాదు. వాళ్లు చాలా మంచి కథలు రాస్తున్నారు. మీవారి కాలక్షేపానికి పనికొచ్చే కథలైనా, రాయడానికి వాళ్లెంత కృషిచేస్తున్నారో తెలుసా ? ఒక మంచి కథ రాసేప్పుడు వాళ్లు మనలో ఉండరసలు. ఏవో ఆలోచనలు. గాలిలో తేలిపోతుంటారు. ఎన్నో విషయాలు సేకరించి గాని కథ రాయరు. ఈ రోజుల్లో కథలెంత ప్రచారంలో ఉన్నాయో, వాటికెంత గౌరవముందో మీవారికి తెలీదేమో గాని పత్రికలు చదివేవారిని అడుగు చెప్తారు. మా అన్నయ్య పేరు చెపితే ఓహో అంటారు" అన్నది సుశీల.

"అబ్బ. ఎంత లెక్చరిచ్చావే ? మీ అన్నయ్యంటే నీకెంత అభిమానమూ ?" అని గలగలా నవ్వేసింది సుబ్బలక్ష్మి.

సుశీల సిగ్గుపడింది.

మరి కాసేపు ఏవో విషయాలు మాటాడి వెళ్లిపోయింది సుబ్బలక్ష్మి.

సుశీలకి వాళ్ల చిన్నన్నయ్యమీద బెంగ పట్టుకుంది. చిన్నన్నయ్య సుబ్బలక్ష్మి భర్తలాగానే చదువుకున్నాడు. ఆయన అదృష్టం బావుండి హోదాలో ఉన్నాడు. వాడి దురదృష్టం కొద్దీ గుమాస్తా అయ్యాడు. కానీ—ఖ్యాతి ఎవరిది ?

పెద్దన్నయ్య దొరబాబు. వాడిలాటి జాతక పురుషుడు మరొహడు ఉండడు. పోతే యీ చిన్నన్నయ్య. అయినా వాడికేం తక్కువని గౌరవం, కీర్తి ముందు ఈ హోదాలేం పని చేస్తాయి అసలు. తన పని తాను సక్రమంగా చేసుకుంటే యివాళ కాకపోయినా రేపైనా వాడు హోదాలోకి రాగలడు.

చిన్నన్నయ్య భవిష్యత్తు గురించి కలలు కంటూన్న సుశీల తండ్రి రాక గమనించలేదు.

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్ తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4" × 2", 4" × 4" సైజులు పత్రికలో పడుతూ ఉంటాయి



శుభ వార్త

కడుపులో నొప్పి లేక పుండు, తలనొప్పులతో దీర్ఘ కాలమునుండి బాధపడువారికి ప్రత్యేక చికిత్స. నెల రోజులలో గుణము నిచ్చును. ఆపరేషన్ అక్కరలేదు. నాడీపరీక్షతో వ్యాధి నిర్ణయింతురు. సంవత్సరాల తరబడి బాధపడుతూ లేక అర్థం కాని మొండి వ్యాధులకు నమ్మకమైన చికిత్సకులు, డాక్టరు N. S. రావుగారు ప్రతి నెల ఈ క్రిందివిధముగా బస చేయుదురు. ఉదయం 7 గంటలనుంచి సా॥ 3 గంటల వరకు సంప్రదింపవచ్చును.

29 వ తేది : ఒంగోలు : కృష్ణా లాడ్జి, సంతపేట.
30 వ తేదీ : నెల్లూరు హోటల్ అజంతా, ట్రంకు రోడ్.
1, 2 తేదులు : మద్రాసు : మైసూర్ కేఫ్, బోర్డింగ్ & లాడ్జింగ్, 182–183. చైనాబజార్ రోడ్, మద్రాసు–1.
4, 5 తేదులు : మైసూరు : ఇంద్ర భవన్, ధన్వంతరి రోడ్, ఫోన్: 590.
6, 7 తేదులు బెంగుళూరు తాజ్ మహల్ హోటల్, గాంధినగర్, ఫోన్: 2422. బెంగుళూరు–9.
8వ తేది : అనంతపురం: శాంతి నివాస్, రిటైరింగు రూమ్స్.
9వ తేది: కడప : మైసూర్ మోడరన్ కేఫ్, మెయిన్ రోడ్.
10వ తేది. గుంటకల్ మహేంద్ర లాడ్జి, క్రౌన్ టాకీసు వద్ద
11వ తేది బళ్లారి గార్డెన్ హోటల్, ఆదవాని బస్సు స్టాండ్ వద్ద.
12వతేదినుండి 15వతేదివరకు గుంటూరు డాక్టరు ఫీసు కన్సల్టింగు ఫీజు రు 5 లు మందుకు వేరే డబ్బు తెమ్మకుంటే, వెంటనే తీసుకోవచ్చును.

రావూస్ ప్రోడక్ట్సు, ఫోన్: 598
పాతూరివారితోట, గుంటూరు-1.

ఆయన తిరస్కరించిన మీదట గాని యీ లోకంలోకి రాలేదు..

"ఏమిటమ్మా అదోలా ఉన్నావ్."

"అబ్బే .... ఏంలేదే ?"

ఆయన ఏమీ మాటాడకుండా తన గదిలోకి వెళ్లిపోయారు. కూతురు ఆయన్ని అనుసరించింది.

మ ని పి మి థ్య

"సుబ్బలక్ష్మి వచ్చి వెళ్లింది నాన్నా !"

"అలాగా" అన్నా రాయన.

సుశీల తండ్రికి మందు కలపడానికి వెళ్లిపోయింది.

జానకిరామయ్యగారు ఆ రాత్రి నిద్రపోయే ముందు సుబ్బలక్ష్మి సుశీలతో దేని గురించి మాటాడి ఉంటుందో ఊహించుకోడం మొదలు పెట్టారు. ఈమధ్య ఆయనకి నిద్రపట్టడం కూడా అంతంతమాత్రంగానే ఉంటుంది.

* * *

"ఇలాంటి మనుషుల్లో కుళ్ళూ కుచ్ఛితం ఓమూల మెదుల్తూనే ఉంటుంది. ఒకడు బాగుపడి పోతున్నాడని తెలిసి గొప్ప బాధపడిపోతారు. ఈ శాస్త్రిగాడూ వాడి వెనకాల ఉన్న జనాభా— వీళ్లందరికీ మనమంటే కడుపుమంట రోజు రోజుకీ పెరిగిపోతుంది. శంకరం నవల వేస్తున్నా రని తెలిసిం దగ్గర్నుంచీ మరీను. మనం "పోటుగా ళ్లంట" అని వాళ్లన్నారు. అది నిరూపించే బాధ్యత మనది. ఇదిగో గురూ ! ఏది ఏమైనా, ఇదివరకున్న ఆఫీసు వాతావరణాన్ని పూర్తిగా మార్చేంతవరకూ మనం నిద్రపోగూడ దంతే" అన్నాడు ఉద్రేకంగా ప్రసాదం.

"ఒక్క ఆడపిల్ల మగాడితో మాటాడింది అంటే చాలు వాళ్ల నెత్తిని యింత 'కథ' రుద్దడం నేర్చుకున్నారు వెధవలు. మొదట్లో శంకరం కుసుమకి కొంత డబ్బిచ్చాట్ట. దాంతో ఢడామడా వాగేస్తున్నారు. ఆ మాటాడేదో ఎదట పడి మాటాడటానికి దమ్ములుండవు మళ్లీ. మగ వాళ్లం కాబట్టి మనకేమీ అనిపించకపోవచ్చు. పాపం, ఆవిడ ఆ ములుకుల్లాంటి మాటల్తో ఎంత బాధ పడిపోతుందో గదా !" అన్నాడు ప్రసాదం దిగులుగా.

గోడవారగా వేరగిలపడి ప్రసాదం చెప్పేది వింటున్నాడు శంకరం. నాసు ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు. హోల్డాలు పైన సిగ రెట్టు కాల్చుకుంటూ కూర్చున్న పతి అడిగాడు.

"అయితే ఇప్పుడేం చేద్దామంటావ్."

"బుద్ధిచెప్పా లంటాను. మళ్లా ఆ కారు కూతలు కూయకుండా నోళ్లు మూద్దా మంటాను" అన్నాడు ప్రసాదం.

"వాళ్లంతా ఫూల్స్. ముళ్లకంప" అన్నాడు పతి.

"అలా అని ఉపేక్షించి కూర్చుంటే నెత్తి కెక్కరూ?" అన్నాడు ప్రసాదం.

"దేనికైనా సహనం కావాలి. అవకాశ మొచ్చి నప్పుడు నొక్కిపారేస్తే తిక్క వదుల్తుంది గాని తొందరపాటు పనికిరాదు." అన్నాడు పతి.

ప్రసాదం జవాబు చెప్పలేదు.

"ఈ విషయాల నింతగా పట్టించుకోడం నా కిష్టంలేదు. వాళ్ల మానాన్న వాళ్లని వాగ నివ్వండి. వాగి వాగి వాళ్ల నోళ్ళే నొప్పెడతాయి" అన్నాడు శంకరం.

"వింటూన్న మనకి చీమ కుట్టినట్టయినా ఉండదంటావ్. ఏం పెద్దమనిషివయ్యా ! పైగా కథలూ రాస్తావ్ మహ" అన్నాడు ప్రసాదం.


శంకరం నవ్వి ఊరుకున్నాడు.

ఆ తర్వాత ఆఫీసు విషయాలు కొన్ని మాటాడి వస్తానంటూ లేచి నిలబడ్డాడు ప్రసాదం.

"తొందరగా వచ్చేయ్. ఏదైనా సినిమాకి వెడదాం" అన్నాడు పతి.

ప్రసాదం వెళ్లిపోయాడు (సశేషం.)

మీకు నిజంగా మంచి టీ కావలెనంటే-కొనండి



ముడీస్ రాణి సుపీరియర్ డస్ట్ టీ

కమ్మని రుచిగలిగినది మరియు, ప్రతి
ప్యాకెట్ లోనుంచి ఎక్కువ కప్పులు టీ తయారగును
ముడిస్ టీ త్రాగండి - సొమ్మును ఆదాచేసుకోండి

కే. టి. కృష్ణమూర్తి ఆచారిగారి

"మేల్ మాయిల్ మందు



నల్లరంగు, ఎఱ్ఱరంగు పొడలు, దద్దులు, గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించి నంగుంచే విర్పడు విసుగు పుట్టించు రణములు మొదలగు

దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి

వివరములకు

సిద్ధ డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు
5/22, మేల్ మాయిల్, (P. O.) N. A. Dt.


పొకు చాలా ఉపయోగం

తేలు కుడితే కిళ్ళీలో కుంకుడుగింజపప్పు నమిలితే బాధ వెంటనే పోతుంది. నిత్యజీవితాని కుపయోగించే ఇలాంటి 200 అద్భుత రహస్యాలు 'చేతిపనులు' పుస్తకంలో ఉన్నాయి. అతి చౌకగా మంచిబలానికి, పిప్పిపంటి పోటుకి, మొటిమలకు, మూలశంఖకు, శరీరనొప్పులకు, నరాల బలహీనతకు, గుండె బలానికి, వాతాన్ని పోగొట్టేవి, ఇలాంటివెన్నో సులువుగా, స్వంతంగా చేసుకొనే పద్ధతులందున్నాయి. ఇంకా అత్తర్లు, తలనూనెలు, సబ్బు, స్నో, టూత్ పేస్టు, పౌడర్లు మొదలయినవన్నీ చేసే పద్ధతులున్నాయి. 'చేతిపనులు' అనే ఈ పుస్తకం చాల ఉపయోగమైనదిగా ఉన్నదని 3-8-52 ఆంధ్రప్రభ వ్రాసింది. వెల రు. 3-50 న॥ పై. పోస్టు ఖర్చులు ఉచితం. ఇవి క్రిందిచోట మాత్రమే దొరుకును. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, వ్రాస్తే వి. పి. పోస్టులో వెంటనే మీకుకూడా ఒక పుస్తకం పంపబడును.

SWASTIK

సగం ధరంతంకె తక్కువ

రు. 15 కు హోంసినిమా పొందండి.



ప్రపంచంలో మిక్కిలి వింతైన గృహ వినోద సాధనం. సరికొత్త పరిశోధన. మీ అభిమాన తారల గుర్పాటు గలిగించు నటన, ప్రేమ, నాట్యం, హాస్యం, సాహసకృత్యాలను మీ మిత్రులు, కుటుంబంతో కలిసి మీ ఇంట్లోనే చూసి ఆనందించండి. తెరమీద చూస్తున్నట్లు వాస్తవికంగాను, రంగులలోను చూసి, ఆశ్చర్యం పొందగలరు. ఉపయోగమునకు సిద్ధముగా హోం సినిమా ఉచిత ఫిలింరీలుతోబాటు వెల రు. 15/- వివిధ సబ్జక్టులలోను ఒక్కొక్క అదనపు రీలు రు. 5/- ఇండియాలో మా వద్ద మాత్రమేలభించును. కొద్దిస్టాకు గలదు. పోస్టేజిరు 2-50 గొప్పడిమాండు. ఇప్పుడే డబ్బు పంపకండి. డెలివరీ అందిన వెంటనే పోస్టుమేన్‌వద్ద చెల్లించండి. త్వరపడండి. నేడే మీ ఆర్డరును పంపండి.

AMERICAN SUPPLIES STORE
(A.P.) Chitli Kubar, Delhi—6.

CBSAM—6 TEL



నాగేశ్వరరావు అమెరికాయాత్ర

గత మూడు దశాబ్దాలుగా చిత్ర పరిశ్రమకే జీవితాన్ని అంకితంచేసి, కళామతల్లి సేవలో నిమగ్నులయిన శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారిని అమెరికా ప్రభుత్వం ఆహ్వానించిన విషయం అందరకూ తెలిసిందే.

ఇటీవలనే శ్రీ నాగేశ్వరరావు తమ కార్యక్రమాన్ని రూపొందించుకొన్నారు. వారు 1964 మార్చి నెలలో అక్కడికి వెడతారు. అక్కడ రెండు నెలలపాటుండి, అక్కడి చిత్రసీమలోని మెళకువలను పరిశీలించి వస్తారు.

అమెరికా పర్యటనకు తమ అమూల్య కాలంలో నుంచి రెండు నెలలను కేటాయించటమే ఒక పెద్ద విశేషం. ఇటీవలనే అన్నపూర్ణావారి కొత్త చిత్రాన్ని ప్రారంభించటంతో శ్రీ నాగేశ్వరరావుగారికి బొత్తిగా విరామం దొరకటంలేదు.

* * *

ఆంధ్ర రాజధానిలో చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత ఈమధ్య ఆంధ్ర మంత్రులు బాగా చర్చిస్తున్నారు. ఎలా చేయాలా అన్న అంశంపై కొందరు ప్రముఖులైన కళాకారులు వెలిబుచ్చిన అభిప్రాయాలు ఈనాడు ప్రభుత్వంవారి 'టేబిలు'పై సిద్ధంగా ఉన్నాయి. వేరొక వైపున అందుకు సంబంధించిన వ్యక్తులతో చర్చలు సాగుతున్నాయి.

హైదరాబాద్ సినిమా వార్తలు

ఇక్కడ సినిమా పరిశ్రమను బాగా అభివృద్ధి చేయాలంటే కనీసం మరో స్టూడియోను నిర్మించాలని కొందరు కళాకారులు ఎన్నడో సూచించారు. అప్పుడే నిర్మాతలు, ముందుకువచ్చి తమ చిత్రాల నిర్మాణానికి ఈ నగరాన్నే అనువైన స్థానంగా ఎంచుకొంటారు.

ఇది, ఇలా ఉండగా, ఆంధ్ర మంత్రులలో ఒకరు, రాజధానిలో మరో స్టూడియోను నిర్మించమని తన అనుయాయులను బాగా ప్రోత్సహిస్తున్నారట. అందుకు తన సర్వ శక్తులాలూ ధారపోస్తానని వాగ్దానం కూడా చేస్తున్నట్లు సినిమా లాబీల వార్త.

* * *

రాజధానిలో ఒక వైపున అన్నపూర్ణావారి చిత్రం ఔట్—డోర్ షూటింగ్ శరవేగంతో సాగిపోతూంటే, వేరొకవైపు సారథి స్టూడియోస్‌లో పద్మశ్రీవారి మూడవ చిత్రం అనుభవజ్ఞులైన శ్రీ పి. పుల్లయ్యగారి సమర్థవంతమైన దర్శకత్వంక్రింద కొనసాగుతున్నది.

కొద్ది రోజుల విరామం అనంతరం ఈనెల ఎనిమిదవ తేదీన మళ్ళీ షూటింగ్ ప్రారంభం చేశారు. ఆరోజు సాయంత్రం స్టూడియో అంతా కళకళ లాడుతూ ఉంది. చిత్రసీమలో నవనవ లాడుతున్న 'హరనాథ్', పాతబడిన కొత్త నటి శారద ఆ రోజున షూటింగులో పాల్గొన్నారు.

రెండవ ఫ్లోరులో షూటింగు జరుగుతున్నది. పుల్లయ్యగారు గంభీర వదనంతో (మధ్య మధ్య హాస్యాన్ని చిలికిస్తూ) సెట్టుమీద నిలబడి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇది ఇలా ఉండగా, వెలుపల పచ్చగడ్డిలో కూర్చొని ఎవరో ఒకాయన తనలోనే తాను మాట్లాడుకొంటున్నాడు......

ఇంతా, ఎవరా అని చూస్తే......నా కళ్ళకు హాస్యనటులు అల్లు రామలింగయ్యగారు కనుపించారు.

''అబ్బ! ఈ పోర్షను ఎంతసేపటికీ రావటం లేదండీ'' అన్నారాయన నవ్వుతూ.

* * *

పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొన్న అగ్రశ్రేణి తారలంతా మూతి ముడుచుకొని, షూటింగు జరిగే ఆ వేళకు సెట్టుమీదకు వచ్చి, తమ పని కాగానే నిష్క్రమించటం అలవాటుగా పరిణమిస్తున్న ఈ రోజుల్లో—

కొత్తగా వస్తున్న కుమారి శారద లాంటి తారలు, తమ పాత్రలను బాగా అర్థం చేసుకొంటూ ఉత్తమంగా నటించాలని, భవిష్యత్తును పూలబాటగా చేసుకొనేందుకు, సోపానాలను అమర్చుకోవాలని భావించుకోవటం చాలా సహజం

కుమారి శారద సెట్టుమీద ఎంత చలాకీగా, హుషారుగా నటిస్తుందో, విడిగా కబుర్లు చెప్పుకునే సమయంలో కూడా తోటి నటీనటులతో అంతే ఆనందంగాను, సంతోషంగాను ఉంటుందనటంలో ఆశ్చర్యంలేదు. పద్మశ్రీ పిక్చర్సు షూటింగు నిమిత్తము హైదరాబాదు, సారథీ స్టూడియోస్‌లో పని చేస్తున్న శారద, ఎక్కడ ఉంటే అక్కడ 'కళ' కళ లాడుతుంది

'ఇద్దరు మిత్రులు' లాంటి చిత్రాలలో ప్రదర్శించిన అత్యుత్తమ నటనను చూచి ప్రేక్షకులే కాదు, నిర్మాతలు, దర్శకులు కూడా ఆశ్చర్య పోయారు. ఆ రోజునే చాలామంది జ్యోతిష్యం చెప్పారు—'ఈ అమ్మాయికి మంచి కెరీరు ఉంటుందని.'

శారద కులాసాగా తిరుగుతున్నంతసేపూ స్టూడియో అంతటా వెన్నెల జల్లులు కురిసే నట్లు ఉంటుంది. ముత్యాల్లాంటి ఆ పలువరుసలోనుంచే ఆ వెన్నెల జల్లులు కురుస్తుంటాయి.



"ప్యార్ కియా తో డర్నా క్యా" లో ఒక దృశ్యం.



తప్పక చూడండి
శ్రీపద్మాలయా సమర్పించు
మూఢనమ్మకాలు
దర్శకత్వం
శ్రీనివాస్.వి
నిర్మాత, సంగీతం
యమ్.యస్. శ్రీరామ్.
మాటలు, పాటలు... రాజశ్రీ
B.R.P




"మూఢనమ్మకాలు" చిత్రంలో ఎం. సరోజ, తంగవేలు.

హైదరాబాద్ సినిమా

వీటన్నింటికంటె మించి, శారద వ్యక్తిత్వంలో కనుపించేవి, వినయమూ, విధేయతా— కళాభిరుచీ. పెద్దవారు కనుపించగానే, రెండు చేతులూ జోడించి నమస్కరించటంలో కుమారి శారద "సంస్కారం" వెల్లడవుతుంది. ఊరకనే అన్నారా మనవాళ్ళు — ఈ అమ్మాయికి మంచి కెరీరు ఉంటుందని.

వాశిరాజు ప్రకాశం. ★



"గురువును మించిన శిష్యుడు"లో కాంతారావు, రాజనాల.

మద్రాస్ సినిమా వార్తలు

సెట్టుమీద సుజాతచిత్ర

సుజాత చిత్ర వారు తమ జానపద చిత్రాన్ని వాహినీ స్టూడియోలో తీస్తున్నారు.

"అదేఅదే వద్దంటా— పదేపదే చెప్తుంటా" అనే పాటను రేలంగి— రాజసులోచనలతో చిత్రీకరించారు.—

బందిపోటు అయిన భీముడు (రాజనాల) రాజకుమార్తెను (రాజసులోచన) చిన్నప్పటి నుండి తన కుమార్తెగా కంటికి రెప్పలా పెంచి – పెద్ద దానిగా చేశాడు.

"అమ్మా ! ఈ రత్నాల హారం చూడు."

"అద్భుతంగా ఉంది. ఎక్కడ నుంచి తెచ్చావ్ నాన్నా !"

"నీకోసం ఒక పెళ్ళివారినటకాయించి, పెళ్లికూతురు మెడలోంచి పీక్కువచ్చానమ్మా !"

"నాన్నా ! నా కోసమని అత్తవారింటికి వెళ్తున్న కొత్త పెళ్ళికూతురి మెడ కోశావా నాన్నా ! ఆ పిల్ల నాలాంటిది కాదా ! జీవితంమీద ఎన్ని ఆశలు.... వూహలు.... అనురాగాలు పెంచుకుంటూ ఆ పిల్ల అత్తవారింటికి వెళ్తుందో, ఏమిటీ భయంకర హింసాకాండ నాన్నా !"

"ఇది మన వృత్తి తల్లీ,— తాత ముత్తాతల నుండి తరతరాలుగా సాగివస్తున్న వృత్తి."

"నీచమైన వృత్తి, ఒకరి కడుపు నింపుకోవడంకోసం ఇంకొకరి కడుపు కొట్టడమా ! కన్న కూతురు కంఠాన అలంకరించడానికి మరో కొత్త పెళ్లికూతురి కంఠంలో హారాన్ని కత్తిరించుకు రావడమా ? ఏం— వృత్తి నాన్నా ఇది— జానెడు పొట్టను పోషించుకోవడానికి ఇంత దారుణమైన నరహత్యలు చేయాలా ! రక్తపాతానికి ఒడిగట్టాలా !"

"అమ్మా !"

"ఒక్కమాటడగనా !"

"అడుగమ్మా!"

"రేపు - అత్తవారింటికి ఆనందంతో వెళ్తున్న నీ కూతురికక్కడ ఇలా జరిగితే !"


"అమ్మా ! అలా ఎప్పుడూ జరగదమ్మా !"

"ఎందుకు జరక్కూడదు నాన్నా ! నీకంటె బలవంతు డెవరయినా— నీ కూతురి గొంతుకోస్తే"

"అమ్మా ! అలాగనకమ్మా— నా తల్లి కలా ఎప్పుడూ జరుగదు. అవును జరుగదు. ఇక ఎప్పుడూ ఈ పని చేయనమ్మా ! ఈ వృత్తి మానేస్తాను. ఇదే చివరిసారి మాట నమ్మమ్మా ! ఈ రోజున నా కళ్ళను కమ్మిన పొరల్ని కత్తిరించావ్— నన్ను చీకట్లోంచి వెలుగులోకి తీసుకొచ్చావమ్మా ! మలినమైపోయిన నా మనస్సును మార్చుకొనేటట్టు చెయ్యగలిగావే తల్లీ,— ఇక నీ మాట . కాదననమ్మా— కాదనను."

ఈ సన్నివేశం సుజాతా చిత్రవారి ప్రొడక్షన్ నెం. 1లోనిది. ఈ చిత్రానికి దర్శకుడు— పొన్నూరి కృష్ణమూర్తి. రచన : నిర్మాత : కవిత

దేశ రక్షణకై ఆయుధాలు
ఎంత అవసరమో ఉత్పత్తి కూడా అంత అవసరమే!



మీవంటి ఉత్సాహవంతులైన యువకులకు

ఫిలిప్స్

సైకిల్ అవసరము

అందంగా ముద్దులొలికే ఫిలిప్స్ సైకిల్ మీవంటి నేటి ఉత్సాహవంతులైన యువకుల ఆవశ్యకతలకు అనుగుణ్యంగా నిర్మించబడినది. ఎంత చెడతొక్కినా తట్టుకొనేటట్టు అచ్చమైన టెంపర్ ఉక్కుతో తయారైంది. ప్రపంచమంతటా 70 యేళ్ల బట్టీ ప్రశస్తమైన ఫిలిప్స్ సైకిళ్లు టి. ఐ. సైకిల్స్ వారి అధునాతన ఫ్యాక్టరీలో నిర్మింపబడుతున్నాయి.

PHILLIPS

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు - మద్రాసు

IWT-TIC-PH-2055a



ఉత్సాహానికి
హుషారుకు
కారణం!
రాగోటైన్



ఈ పుష్టికరమైన ఆహార పానీయమును
మీరుకూడా పుచ్చుకొని యెల్లప్పుడు
ఉత్సాహంగా వుండండి !!

ఫైన్ కెమికల్ వర్క్సు,
పి. బి. 71, మైసూరు-4

తలనొప్పి
పోగొట్టుకోండి ఇదుగో
అమృతాంజనము

అమృతాంజన్‌లో 10 రకాల శమనం కల్గించే ఔషధాలు చేరడంచేత ఇది శీఘ్రంగా అమోఘంగా నివారణను కలిగిస్తుంది. ప్రతీ సారి పిసరంత చాలు కాబట్టి ఒకే సీసా వెంటి తరబడి వస్తుంది. 70 ఏళ్ళ ప్రశస్తిసిగన్న ఇంటి మందు. అమృతాంజన్ కండల నొప్పి. బెణుకు, గుండె జలుబు ఇంకా ఇతర నొప్పులు, జలుబులు మరియు ఇతర బాధలకు అమోఘమైనది.

వాతావరణం మార్పు సంసారంలో తీవ్రత యాలు, నొప్పులు, జలుబులు మరియు బాధలు కలిగిస్తాయి. ఎప్పుడూ అవసరానికి అందు బాటుగా అమృతాంజన్ ఉంచుకోండి.


అమృతాంజన్ 10 రకాల
ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ క్రొత్తగా అట్ట పెట్టెలో వస్తుంది. సీసా 'అలా' క్యాప్‌తో సీలు వేయబడింది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు . బొంబాయి . కలకత్తా . ఢిల్లీ

WT/AM-2329A



సినిమా వార్తలు

మేడల వెంకటేశ్వరరావు, సంగీతం, బి. గోపాలం స్టూడియో : వాహినీ.

ఈ చిత్రంలో రేలంగి, రాజనాల, బాలయ్య, మిక్కిలినేని, రాజారెడ్డి, రాజసులోచన, హేమ లత మొదలగువారు నటిస్తున్నారు.

కుమారి నళిని భరతనాట్య అరంగేట్రం

శ్రీ సరస్వతి గానసభ విద్యార్థిని శ్రీమతి కె. లలిత శిక్షణలో భరత నాట్య మభ్యసించి నవంబర్ 1 వ తేదీని మద్రాసు చిల్డ్రెన్సు థియేటర్‌లో కుమారి నళిని (శ్రీ యస్. సంజీవరావుగారి పుత్రిక) అరంగేట్రం జరుపుకుంది. సభకు మద్రాసు ప్రభుత్వ స మా చా ర శా ఖ మం త్రి శ్రీ భూవరాహన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతి థులుగా శ్రీ వేదాంతం రాఘవయ్య హాజరయ్యారు. భరత నాట్యానికి శ్రీ సాంబమూర్తిగారు కూడా



జగపతిపిక్చర్స్‌వారి నెం.3 లో సరోజాదేవి.

హాజరయ్యారు. పై ముగ్గురు మాట్లాడుతూ, కుమారి నళినికి నటరాజస్వామి మంచి భవిష్యత్ కల్పించాలని, ఇటువంటి చక్కటి శిక్షణ ఇచ్చి నందుకు శ్రీమతి లలితను, 12 సం. ల వయస్సులో చక్కటి హావ, భావములతో కూడిన చక్కటి ప్రదర్శన ఇచ్చినందుకు కుమారి నళినిని ఆశీర్వ దిస్తూ, ఇటువంటి భరతనాట్యం నేర్పించాలని, నిర్ణయించుకొని సహనంతో నేర్పించినందుకు కుమారి నళిని తల్లి దండ్రులను అభినందించారు. కుమారి నళిని కూడా వచ్చిన అతిధులకు కృత జ్ఞతాభివందనములు తెలియజేసింది. అరంగేట్రం సర్టిఫికేటు శ్రీ మంత్రిగారిద్వారా కుమారి నళినికి అందజేయబడింది. శిక్షణ ఇచ్చిన శ్రీమతి లలిత గార్కి కుమారి నళిని ఫల, పుష్ప, చందన తాంబూ లమిచ్చి ఆశీర్వచనం పొందింది.

జగపతి పిక్చర్సు

జగపతి పిక్చర్సువారి "అగ్ని సంస్కార్" అనే బెంగాలీ కథ ఆధారంగా తాజా తెలుగు చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికి వస్తుండు ఫిక్చరుక్కైగా

మీరు చేసేపని వ్యవసాయ
క్షేత్రములోనైనా, కర్మాగారములోనైనా,
కార్యాలయములోనైనా—ఇదివరలో
ఎన్నడూ పనిచేయనంతటి పట్టుదలతో
పనిచేసి ఇదివరలోకంటె రెట్టింపు
అంతకంటె ఎక్కువ ఉత్పత్తిని
సాధించండి. మీరు కష్టించి పని
చేసినట్లైతే దేశరక్షణ శక్తికి మరింత
పటిష్ఠత చేకూరుతుందనే విషయాన్ని
మరచిపోకండి.



ఇతోధికమైన ఉత్పత్తికీ, పటిష్ఠమైన దేశరక్షణ శక్తికీ



స్థిర నిశ్చయముతో పనిచేయండి

DA 63/F 15

మ ర ణ ము



శ్రీ॥ శే॥ శ్రీమతి బండారు వెంకటరత్నమ్మ

(శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి) ఆక్టింగు రిజిష్ట్రారుగారైన శ్రీ బి. సుబ్బా రావుగారి భార్య; న్యూఢిల్లీ, పబ్లిక్ హెల్తు ఇంజనీరింగ్, డిప్యూటీ అసిస్టెంటు డైరెక్టర్-జనరల్‌గారైన శ్రీ బి. బి. రావుగారి తల్లిగారు) 2–11–63 తేదీన దివంగతులైరి. వారి ఆత్మకు శాంతి, శాశ్వత స్వర్లోకప్రాప్తి కలుగుగాక!

నెలకు రు. 400 సంపాదించండి

350. జపాన్ దేశ పరిశ్రమల గైడ్

దీని సహాయంతో, మీరు పెన్సిళ్ళు, సోపు, బొమ్మలు వగైరాలు కొద్దిపెట్టుబడితో తయారుచేయగలరు. రు. 12-50. బొమ్మలతో ట్రాన్సిస్టర్ రేడియో గైడ్: రు. 4/– టైలరింగ్ & కటింగ్ గైడ్ రు. 4/- ఫోటోగ్రఫీ రు. 3/- సంసారజీవితం 100 బొమ్మలతోసహా రు.5/-ఎలెక్ట్రిక్& రేడియో గైడ్ రు. 8-50. పోస్టేజి రు. 1–25 అదనం.

VANDANA BOOK DEPOT,(AM)
Rafatganj, ALIGARH (U.P.)

పాకెట్ ప్రెస్



పేర్లు, చిరునామాలు ఉత్తరాలు, లేబెల్సు వగైరాలను దీని సహాయంతో ఇంట్లోనే చక్కగా ముద్రించుకొనవచ్చును. నెం 1 రు. 2–50. నెం. 2 రు. 3–50 స్పెషల్ రు. 5–50 అత్యుత్తమమైనది రు. 7–50 పోస్టేజి రు. 1–75.

AMERICAN STORE (PA.4)
265/12/1/C,
Gopal Lal Thakur Road, Calcutta-36.



సినిమా వార్తలు

చిత్రం పూర్తి అయింది. 6 పాటలను రికార్డు చేశారు. వీటిలో 5 పాటలను చిత్రీకరించారు. ఒక పాటను చిత్రీకరించాలి. హైదరాబాద్‌లోని సారథీ స్టూడియోస్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రంలోని కొన్ని దృశ్యాలు ఔట్‌డోర్ "ఊటీలో" కూడా చిత్రీకరించారు.

ఈ చిత్రంలో నాగేశ్వరరావు, జగ్గయ్య, రేలంగి రమణారెడ్డి, చదలవాడ, వై. వి. రాజు, బి. సరోజాదేవి, గిరిజ, కన్నాంబ, సూర్యకాంతం మొదలగువారు నటిస్తున్నారు.

రచన: ఆత్రేయ, సంగీతం: కె. వి. మహదేవన్, ఛాయ: సి. నాగేశ్వరరావు, కళ: సుబ్బారావు, నృత్యం:



'పూజా ఫలం'లో విజయలక్ష్మి

హీరాలాల్ అండ్ చిన్ని, సంపత్, కూర్పు సంజీవి, దర్శకత్వం: వి. మధుసూధనరావు, నిర్మాత వి రాజేంద్రప్రసాద్.

శ్రీ సింహాచలక్షేత్ర మహిమ
రికార్డింగ్

"క్షీరాబ్ధిపై నీవు శయనించినావా !
సిరికేళిలో నీవు మైమరచినావా !
నా గాధను—నా బాధను
వినలేక ఈరీతి శిలవైతివా !
ఓ దేవా ! వరాహ ముఖా ! నృశింహ శిఖా !
దయామయా, నన్నిక కావుమయా ..."

పై పాటను రాజశ్రీ వ్రాశారు. చిత్రంలో క్లయిమాక్సు పాట యిది. జానకి పాడగా గోల్డెన్ స్టూడియోలో రికార్డ్ చేయబడింది. కృష్ణకుమారితో చిత్రీకరిస్తారు. కాంతారావు — రాజనాల కత్తి యుద్ధంలో యీ పాట చిత్రీకరణ జరుగుతుంది.

"జయహే ! మోహనరూప
గానకలాప—ఆది స్వరూప
ఆశ్రిత మణి దీపా ! ......"

ఈ పాట కూడా రాజశ్రీ వ్రాసిందే. పి. బి. శ్రీనివాస్ పాడగా రికార్డ్ చేయబడింది. చలం (నారదుడు) తో చిత్రీకరిస్తారు.

ఈ చిత్రానికి మాటలు : పాటలు : రాజశ్రీ, సంగీతం : టి. వి. రాజు, ఛాయ : ఆర్. మధు, కళ : బి. ఎన్. కృష్ణ, నృత్యం: చిన్ని సంపత్ కూర్పు : మార్తాండ్, స్టిల్సు : చిట్టిబాబు; కథ, దర్శకుడు : బి. వి. ప్రసాద్.

"అందాల రాణివే—నీవెంత జాణవే...
కవ్వించి సిగ్గు చెంద నీకు న్యాయమా!...
వీరాధి వీరులే— రణ రంగ ధీరులే....
ఇదేల వింత యేల ఇంత తొందర..."

పై పాటను శ్రీశ్రీ వ్రాయగా ఘంటసాల, సుశీల పాడగా రికార్డు చేయబడింది. సీతారాం, జమునలతో చిత్రీకరిస్తారు.

"ఊయల లూగినదోయి — నా మనసే. .
తీయని ఊహల తీవెలపైన. . . . ."

పై పాటను సి. నారాయణరెడ్డి వ్రాశారు. పి. భానుమతి పాడగా రికార్డు చేశారు. ఆమె తోనే చిత్రీకరిస్తారు. ఈ చిత్రానికి ఛాయ : కమల్‌ఘోష్, సంగీతం : యస్. రాజేశ్వరరావు, నిర్మాత : దర్శకుడు : పి. సీతారాం.

సి. ధర్మారావు. ★

రాజధాని కబుర్లు


11 వ పేజీ తరువాయి

కరణో తన విషయంలో కూడా జరిగిందన్నారు. తనను తాను పొగడుకుంటే యేదో అంటారు. చీరెలు తీసుకుంటే తీసుకున్నారు గాని ఈ ఆత్మ స్తుతేమిటని కొంత మందికి గుర్రుగానే ఉంది.

* * *

అంతరిక్ష యానంలో ఘన విజయం సాధించిన శ్రీమతి వాలెంటీనా తెరిష్కోవా, తన భర్త ఆండ్రియన్ నికోలయేవ్‌తో (ఇతనూ భూప్రదక్షిణం చేసి వచ్చినవాడే) సహా, మన దేశ పర్యటనలో హైదరాబాదు కూడా వచ్చారు. శ్రీ బైకోవిస్కీ (ఈయన కూడా అలాంటి ఘనుడే) తన భార్యను వెంట పెట్టుకుని వచ్చాడు. వీళ్లకు ఘనసన్మానం జరిగింది.

—బి. ఎల్. ఎన్ ★



కల్జానా-డి

విటమిన్‌తో బలవర్ధకమైన కాల్షియం
కాబోయే తల్లులకు, పిల్లల్నిపెంచే తల్లులకు, పెరిగే శిశువులకు

శైశవదశలో పిల్లలు వేగంగా పెరుగుతారు. ఆ సమయంలో, బలమైన పళ్లు, ఎముకలకోసం, జీవితానికి కావలసిన బలంకోసం పిల్లలకు కల్జానా-డి కావాలి. అందుచేతనే మీరు మీ పిల్లలకు పెరిగే సమయంలో కల్జానా-డి ఇవ్వాలి. పసందైన రుచిగల కల్జానా-డి, విటమినులతో బలపడిన పరిశుద్ధమైన కాల్సియం...అంటువ్యాధులను ఎదుర్కొనడంలో, కాల్సియంను మరింత బాగా వంటికి పట్టించడంలో, అద్భుతమైన జవసత్వాలు యివ్వడంలో సాయపడుతుంది. మీ బిడ్డలకు కల్జానా-డి యివ్వండి. కొత్త శక్తి, ఉత్సాహంతో వారు ఆడుకొనడం చూడండి.

GR.KD.60.TEL.



Edited, Printed and Published by S. Radhakrishna at the AndhraPatrika Press; 6 &7 Thambuchetty Street
Madras-1. Chief Editor S. Sambhu Prasad.



కొత్తనటి-ఘణిమాల

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.



వి జ య

అందమైన ముఖ వర్చస్సునకు
ఎక్కువకాలం నిలిచే పరిమళమునకు

రెమి

టాల్కమ్ పౌడర్